RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com



# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 348 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

గురువారం
11, మే 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## బీరయ్య కామరాతి కళ్యాణం ఉత్సవానికి కల్వకుంట్ల కవిత హాజరు



జగిత్యాల, మే 10, (ప్రజా మంటలు): జగిత్యాల లో గత మూడు రోజులుగా జరుగుతున్న బీరయ్య కామరాతి కల్యాణోత్సవం బోనాల పండుగ జాతర సందర్భంగా మంగళవారం నాడు ఎమ్మెల్సీ కవిత జగిత్యాల లోని బీరయ్యకుడిని సందర్శించి జాతర ఉత్సాహానికి ప్రత్యేకంగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ వచ్చినాక మన సంప్రదాయ పండుగలను ఎంతో ఉత్సాహంతో జరుపుకుంటున్నామని కురుమ సామాజిక వర్గాన్ని అభినందించారు జగిత్యాల లోని వీరయ్య గుడి కురుమ సంఘం అభివృద్ధికి తన వంతు సహాయం చేస్తానని ఆమె ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల



# ముగిసిన పోలింగ్

## 66 నుంచి 70శాతం వరకు ఓటింగ్

**పలుచోట్ల వివి ప్యాట్లు, ఇవిఎంల ధ్వంసం**

**క్యూ లైన్లలో ఉన్న వారికి ఓటేసే అవకాశం**

**ఉదయం నుంచి మందకొడిగా సాగిన పోలింగ్**

**ఉదయమే ఓటేసిన రాజకీయ,సినీ ప్రముఖులు**

**ఓటు హక్కు వినియోగించుకున్న సుధా,నారాయణమూర్తిలు**

బెంగళూరు,మే10(ప్రజా మంటలు): కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ పక్రియ ముగిసింది. సాయంత్రం ఐదు గంటలకే 66 శాతం పోలింగ్ జరిగింది. ఆరు గంటల వరకు 70 శాతానికి నమోదయినట్లుగా తెలుస్తోంది. సాయంత్రం ఆరు గంటల వరకూ క్యూలో ఉన్న వారికి ఓటు హక్కు కల్పిస్తున్నారు. ఓటింగ్ శాతం మరితం పెరిగే అవకాశం ఉంది. మొత్తంగా ఎంత శాతం ఓటు హక్కు నమోదయిందన్నది గురువారం ఉదయానికి క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.రాజకీయ, సినీ ప్రముఖులు ఉదయాన్నే ఓటు హక్కు వినిగించుకున్నారు. ఉదయం 7.00గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం వరకు మందకొడిగా కొసాగింది. మధ్యాహ్నం నుంచి యువత పోలింగ్ కేంద్రాల వద్దకు వచ్చి ఓటు వేశారు. దీంతో తర్వాత పోలింగ్ బూత్ ల వద్ద బారులు కనిపించాయి. బిజెపి నేతలు యెడ్యూరప్ప, సిఎం బసవరాజ్ బొమ్మై తదితర నేతలతో పాటు కాంగ్రెస్ నేతలు షెట్టార్, డికె శివకుమార్, సిద్దరమాయ్యలు ఓటేశారు. ఇన్ఫోసిస్ నారాయణమూర్తి,ఆయన సతీమణి సుధా నారాయణమూర్తిలు కూడా ఉదయమే ఓటేశారు. అయితే, కర్నాటక గ్రామీణ ప్రాంతాల్లో భారీగా పోలింగ్ నమోదయ్యింది. మాండ్యా,

మిగతా... 2లో

# టెన్త్ ఫలితాలు విడుదల

- మళ్లీ సత్తా చాటిన అమ్మాయిలు
- 86.60శాతం విద్యార్థులు ఉత్తీర్ణత
- 99 శాతంతో ప్రథమస్థానంలో నిర్మల్
- 59.46 శాతంతో చివరన వికారాబాద్
- బాలురు 84.68 శాతం ఉత్తీర్ణత
- బాలికలు 88.53శాతం ఉత్తీర్ణత
- గురుకులాల్లో 98.25శాతం ఉత్తీర్ణత
- జూన్ 14 నుండి జూన్ 22 వరకు టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలు
- ఫలితాలు విడుదల చేసిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి



హైదరాబాద్,మే10, (ప్రజా మంటలు): రాష్ట్రంలో పదో తరగతి పరీక్షల ఫలితాలు వెలువడ్డాయి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఫలితాలను వెల్లడించారు. ఈ ఏడాది 86.60శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్‌లో లాగే పదో తరగతి ఫలితాల్లో కూడా బాలికలే పైచేయి సాధించారు. మొత్తం ఈ ఏడాది 4 లక్షల 84 వేల మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో బాలురు 84.68 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇక బాలికలు 88.53శాతం సాధించారు. 99 శాతంతో అత్యధిక ఉత్తీర్ణత సాధించిన జిల్లాగా నిర్మల్ జిల్లా నిలిచింది. 59.46 శాతంతో వికారాబాద్ జిల్లా చివరలో ఉంది. 2,793 స్కూళ్లలో వందశాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 25స్కూళ్లలో ఒక్కరు కూడా పాస్ కాలేదు. జూన్ 14 నుంచి 22 వరకు సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతా యని మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. బుధవారం పదోతరగతి పరీక్ష ఫలితాలను మధ్యాహ్నం 12 గంటలకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విడుదల చేశారు. బషీర్‌బాగ్‌లోని ఎస్సీఈఆర్టీలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి పది

మిగతా... 2లో



## కర్నాటకలో మళ్లీ హంగ్

- అన్ని ఎగ్జిట్ పోల్స్‌లోనూ కాంగ్రెస్‌కే ఆధిక్యం
- రెండోస్థానంలో బిజెపి

బెంగళూరు,మే10(ప్రజా మంటలు): కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీకే మెజారిటీ స్థానాలు దక్కే అవకాశం ఉందని ఎగ్జిట్ పోల్స్ అన్ని సర్వేల్లో వెల్లడైంది. పీపుల్స్ పల్స్, టీవీ 9 భారత్ వర్ష్, జీ న్యూస్ మాట్రైజ్ ఏజెన్సీ, రిపబ్లిక్ టీవీ- పీ మార్క్, జీ మార్క్ ఎగ్జిట్ పోల్స్ సర్వేలన్నీ కాంగ్రెస్‌కే అత్యధిక స్థానాలు దక్కుతా యని పేర్కొన్నాయి. అయితే కాంగ్రెస్‌కు మ్యాజిక్ ఫిగర్ వస్తుందని మాత్రం ఏ ఒక్క సర్వే కూడా కచ్చితంగా చెప్పలేదు. దీంతో కర్నాటకలో హంగ్ తప్పేలా లేదు. మొత్తం 224 స్థానాలకుగాను కాంగ్రెస్ పార్టీకి 107 నుంచి 119 స్థానాలు దక్కే అవకాశం ఉందని

మిగతా... 2లో



## అమర్యాదగా మాట్లాడితే... ఊరుకునేది లేదు

- మంత్రిగా.. బాధ్యతో మాట్లాడాలి
- పేడ పిసకడం అలవాటును మరవలేదేమో
- మంత్రి తలసానిపై మండిపడ్డ రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మే10(ప్రజా మంటలు): సెక్రటేరియట్ ఎంట్రీ విషయంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వ్యాఖ్యలకు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. పేడ పిసికే అలవాటున్న తలసానికి పిసుకుడు గురించే మాట్లాడుతారన్నారు. ఆయనకు అంతగా కోరిక ఉంటే.. ఏం పిసకాలనుకుంటున్నారో, ఎక్కడకు రావాలో

మిగతా... 2లో

## హైదరాబాద్‌లో ఉగ్రవాదుల అడ్డా

**మరో వ్యక్తిని పట్టుకున్న పోలీసులు**

**మొత్తం ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు వెల్లడి**

హైదరాబాద్,మే10(ప్రజా మంటలు): హైదరాబాద్‌లో పోలీసులు గుర్తించిన అనుమానిత ఉగ్రవాదుల్లో మరో వ్యక్తి అరెస్టు అయ్యారు. ఇప్పటికి నగరంలో ఆరుగురిని గుర్తించగా, ఐదురుగురిని మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం పరారీలో ఉన్న వ్యక్తిని కూడా పట్టుకున్నారు. జవహర్ నగర్ పరిధి బాలాజీ నగర్‌కు చెందిన మహమ్మద్ సల్మాన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మధ్యప్రదేశ్‌కు చెందిన యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ (ఏటీఎస్) పోలీసులు మంగళవారం హైదరాబాద్‌లో అయిదుగురిని అరెస్టు చేసిన విషయం



తెలిసిందే. తాజా అరెస్టుతో ఈ కేసుకు సంబంధించి హైదరాబాద్‌లో మొత్తం ఆరుగురిని అరెస్టు చేశారు. కరడుగట్టిన ఉగ్రవాద సంస్థ హిజ్బ్ - ఉత్ - తహరీర్(హెచ్‌యూటీ)తో సంబంధాలు ఉన్నాయన్న ఆరోపణలతో అరెస్టు అయిన వీరిని కోర్టులో హాజరుపరిచి భోపాల్‌కు తరలించారు. ఇంటెలిజెన్స్ బ్యూరో సమాచారంతో తొలుత భోపాల్‌లో 11 మందిని యాంటీ టెర్రరిస్టు స్క్వాడ్ పోలీసులు అరెస్టు చేశారు. వారు చెప్పిన వివరాల ప్రకారం..

మిగతా... 2లో





## దేశంలోనే బెస్ట్ తెలంగాణ పోలీస్

- శాంతిభద్రతల పరిరక్షణలో మనమే ఫస్ట్
- శాంతిభద్రతలు మెరుగ్గా ఉంటేనే అభివృద్ధి
- పోలీస్ పతకాలను అందిచేసిన మంత్రి మహమూద్ అలీ

హైదరాబాద్,మే10(ప్రజా మంటలు): దేశంలోనే బెస్ట్ తెలంగాణ పోలీస్ అని హోంశాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. తెలంగాణలో శాంతిభద్రతలు భేషుగ్గా ఉన్నాయని అన్నారు. శాంతిభద్రత పరిస్థితి మెరుగ్గా ఉంటేనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు సక్రమంగా జరిగి రాష్ట్రం పురోభివృద్ధిలో పయనిస్తుం దని అన్నారు. విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ 281 మంది పోలీసు అధికారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించిన పలు సేవా పతకాలను రవీంద్ర భారతిలో ఆయన ప్రదానం చేశారు. కార్యక్రమంలో హోంమంత్రి తో పాటు డీజీపీ అంజనీకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహమూద్ అలీ మాట్లాడుతూ.. రాష్ట్ర పోలీస్‌శాఖ ఆధునీకరణ, పెద్ద ఎత్తున నియామకాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి అత్యంత

మిగతా... 2లో

### ప్రజానాడి




## పంచాయితీ కార్యదర్శులకు భరోసా ఇవ్వాలి

- వెంటనే వారి ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలి
- అసెంబ్లీలో సిఎం ప్రకటనకు అనుగుణంగా చర్యలు
- కెసిఆర్‌కు ఎంపి ఉత్తమ్ కుమార్ బహిరంగ లేఖ

హైదరాబాద్,మే10(ప్రజా మంటలు): రాష్ట్రంలో పంచాయతీ కార్యదర్శుల సమ్మెపై ముఖ్యమంత్రి కేసీఆర్ మౌనంగా ఉండడం, అఇకారులు తాఖీదులు పంపడం సరికాదని నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గత 13 రోజుల నుంచి పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేస్తున్నారని.. వీరి సమ్మె వలన గ్రామాల్లో అభివృద్ధి అడుగంటిపోయిందని తెలిపారు. వారి మూడేళ్ల ప్రొబేషనరీ పీరియడ్ 2022, ఏప్రిల్ 11న పూర్తయ్యిందన్నారు. రెగ్యులర్ చేయకపోగా, ప్రొబేషనరీ పీరియడ్‌ను మరో ఏడాది పెంచుతున్నట్లు అసెంబ్లీలో ప్రకటన చేసి, ఆ వెంటనే జూలై 17న జీవో నెంబర్ 26ను విడుదల



చేశారన్నారు. అయితే ఇప్పటివరకు ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడంతో దిక్కులేని

మిగతా... 2లో

## నేడు భద్రాచలంకు గవర్నర్

హైదరాబాద్,మే10(ప్రజా మంటలు): రాష్ట్ర గవర్నర్ తమిళ సై సౌందర్ రాజన్ గురువారం భద్రాచలంకు వెళ్లనున్నారు. ఉదయం 7 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్ట్ నుంచి భద్రాచలం బయలుదేరతారు. ఉదయం 8:30 గంటలకు గవర్నర్ భద్రాచలం చేరుకోను న్నారు. తొలుత భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామిని దర్శించుకోనున్నారు. అనంతరం భద్రాచలంలోని శ్రీ కృష్ణ మండపంలో హెల్త్ అవేర్ నెస్ కార్యక్రమంలో గవర్నర్ పాల్గొననున్నారు.



అనంతరం భద్రాచలంలోని గిరిజన అభ్యుదయ భవన్‌కు గవర్నర్ తమిళ సై సౌందర్ రాజన్ వెళ్ల నున్నారు. అక్కడ గిరిజనులతో ముఖాముఖిగా మాట్లాడనున్నారు.



## నగరంలో పలుచోట్ల భారీ వర్షం

**రోడ్లపై వరదలా పారిన వాననీరు**

హైదరాబాద్,మే10(ప్రజా మంటలు): నగరంలో పలు చోట్ల భారీ వర్షం పడింది. ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్, నాగోల్, సరూర్‌నగర్, వనస్థలిపురం ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. సైదాబాద్, సంతోష్‌నగర్, చార్మినార్, చంద్రాయణగుట్ట, అంబర్‌పేట్, ఉప్పల్, ఘట్‌కేసర్, ఫిర్జాదిగూడ పరిధిలో భారీ

మిగతా... 2లో

# టెన్త్ ఫలితాలు విడుదల

**మొదటిపేజీ తరువాయి..**
ఫలితాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ శ్రీదేవసేన, ఎస్సెస్సీ బోర్డు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.పదో తరగతి పరీక్ష ఫలితాల కోసం విద్యార్థులు అనే వెబ్‌సైట్‌లలో చూడవచ్చు. ఫలితాలను విశ్లేషిస్తే..గురుకులాల్లో 98.25శాతం ఉత్తీర్ణత రాగా,ప్రభుత్వ పాఠశాలల్లో 72.39శాతం ఉత్తీర్ణత సాధించారు. 6163 మంది విద్యార్థులకు 10 పాయింట్స్ లభించాయి. జూన్ 14 నుండి జూన్ 22 వరకు టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తారు. మే 26 నుంచి సప్లిమెంటరీ ఫీజు చెల్లింపునకు అవకాశం ఇచ్చారు. ఈనెల ఏప్రిల్ 3 నుంచి 13వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు జరిగాయి. మొత్తం 4,84,620 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. ఈ ఏడాది 6 పేపర్లే కావడంతో వాల్యుయేషన్ ప్రక్రియను అధికారులు త్వరగా పూర్తి చేశారు. గతంలో లాగా ఫలితాల్లో తప్పులు దొర్లకుండా అధికారులు ట్రయల్ రన్ నిర్వహించినట్లు సమాచారం. రెండు, మూడుసార్లు వెరిఫికేషన్ చేసి మరీ.. టెక్నికల్ ట్రయల్స్‌ను పూర్తి చేసినట్లు తెలుస్తోంది. ఇవన్నీ ఫైనల్ దశకు చేరుకోవడంతో బుధవారం నాడు ఫలితాలను విద్యాశాఖ అధికారులు విడుదల చేశారు. ఏడాది పదో తరగతి ఫలితాల్లో రెగ్యులర్ విద్యార్థులు 86.60శాతం ఉత్తీర్ణత నమోదు చేశారు. బాలికలు 88.53శాతం ఉత్తీర్ణత శాతం నమోదు సాధించగా, బాలురు 84.68 శాతం ఉత్తీర్ణత సాధించారు. కాగా బాలికలు బాలుర కంటే 3.85 శాతం అధికంగా ఉత్తీర్ణత నమోదు చేశారు.ప్రయివేటు విద్యార్థులు 44.51 శాతం ఉత్తీర్ణత నమోదు చేయగా, బాలురు 43.06 శాతం, బాలికలు 47.73 శాతం ఉత్తీర్ణత సాధించారు. పరీక్షలకు 4.4 లక్షల మంది రెగ్యులర్ విద్యార్థులు హాజరైన విషయం తెలిసిందే. పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థుల కోసం జూన్ 14వ తేదీ నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నట్లు మంత్రి సబిత పేర్కొన్నారు. ఈ పరీక్షలు జూన్ 22 వరకు కొనసాగుతాయని తెలిపారు. ఉదయం 9:30నుంచి మధ్యాహ్నం 12:30గంటల వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. ఫెయిలైన విద్యార్థులు మే 26వ తేదీ లోపు సంబంధిత స్కూల్లో పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. పది విద్యార్థులకు రీ కౌంటింగ్‌కు అవకాశం కల్పించినట్లు మంత్రి వెల్లడించారు. రీ కౌంటింగ్‌కు రూ. 500ల చొప్పున చెల్లించి మార్కులు మళ్లీ లెక్కించుకోవచ్చు. దీని కోసం ఫలితాలు విడుదలైన పదిహేను రోజుల్లో ఎస్‌బీఐ బ్యాంకులో చలాన్లు చెల్లించి, దాన్ని బోర్డులో సమర్పిస్తే రీ కౌంటింగ్‌కు అవకాశం ఇస్తారు. డీడీలు చెల్లవని మంత్రి స్పష్టం చేశారు.

## బీరయ్య కామరాతి కళ్యాణం ఉత్సవానికి కల్వకుంట్ల కవిత హాజరు

(మొదటి పేజీ తరువాయి)



ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఉత్సవాల ఏర్పాటుకు జగిత్యాల మున్సిపాలిటీ ద్వారా సహకరించామని అలాగే కురుమ సంఘం అభివృద్ధికి 10 లక్షల మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీమతి కవిత రాధితులు బీరయ్య గుడిలో జరిగిన ప్రత్యేక పూజలకు హాజరయ్యారు. స్థానిక గురుమ సంఘం నాయకులు వీరయ్య ఉత్సవాల కమిటీ నాయకులు అతిథులకు స్వాగతం పలికారు. జస్టిస్ కులకర్ణి తోపాటుగా హైకోర్టు న్యాయమూర్తులు పుల్ల కార్తీక్, అనుపమ చక్రవర్తి, కే. లక్ష్మణ్, ఎం. లక్ష్మణ్, మాధవి, శరత్, శ్రీనివాస్, వేణుగోపాల్, నంద, రాజేశ్వరరావు, శ్రవణ్ కుమార్, సంతోష్ రెడ్డి, తుకారం, శ్రీ సుధా బీరప్ప స్వామిని దర్శించుకున్నారు

# ముగిసిన పోలింగ్

**మొదటిపేజీ తరువాయి..**
రామనగర, మైసూర్ జిల్లాల్లో గతంలో కంటే ఎక్కువ పోలింగ్ నమోదయ్యింది. సాయంత్రం 5 గంటలకే రామనగరలో 78 శాతం, బెంగళూర్‌లో రూరల్‌లో 76 శాతం పోలింగ్ నమోదయ్యింది. చిక్‌బళ్లాపూర్‌లో కూడా 76 శాతం పోలింగ్ నమోదయ్యింది. బెంగళూర్ అర్బన్‌లో మందకొడిగా పోలింగ్ జరిగింది. బెంగళూర్ రూరల్



ప్రాంతాల్లో మాత్రం భారీగా పోలింగ్ నమోదయ్యింది. కర్నాటకలో బీజేపీ విజయం ఖాయమని సీఎం బస్వరాజ్ బొమ్మై విశ్వాసం వ్యక్తం చేశారు. మరోవైపు ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్‌దే విజయమని మాజీ సీఎం సిద్దరామయ్య ధీమాతో ఉన్నారు . అంతేకాదు.. కాంగ్రెస్‌కు 135 సీట్లు ఖాయమని లెక్కలతో సహా చెబుతున్నారు. ఎవరి విశ్వాసాలు వారికున్నా.. ఎగ్జిట్ పోల్స్ ఏం చెబుతాయి అనేదానిపై ప్రధాన పార్టీలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నాయి. మొత్తం 224 స్థానాలకు ఎన్నికల సంఘం ఒకే దఫాలో కర్ణాటక అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహించింది. మొత్తం 5 కోట్ల మంది ఎవరికి ఓటు వేశారు అనేది కర్ణాటక రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా 58, 545 పోలింగ్ బూత్ లు ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 2,615 మంది అభ్యర్థులు తమ భవిష్యత్‌ను పరీక్షించుకున్నారు. కర్ణాటక మొత్తం ఒకే ఫేజ్‌లో ఎన్నికలు జరిగాయి. ఎక్కడా హింసాత్మక ఘటనలు చోటు చేసుకోలేదు. చెదురుమదురు ఘటనలు మినహా అంతా ప్రశాంతంగా జరిగాయి. విజయపుర జిల్లాలోని మసబినళలో స్థానికులు ఎన్నికల అధికారులపై దాడికి పాల్పడ్డారు. పోలింగ్ కేంద్రంలో ఈవీఎంలను ధ్వంసం చేశారు. ఎన్నికల అధికారులపై దాడులు చేశారు. వారి వాహనాలను ధ్వంసం చేశారు. దీంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. అడ్డుకున్న పోలీసులపై కూడా దాడులకు దిగారు స్థానికులు. బిసాన, దోనూరు గ్రామం నుంచి రిజర్వు చేసిన ఓటింగ్ యంత్రాలను తిరిగి విజయపురానికి తీసుకువస్తుండగా స్థానికులు అడ్డుకుని ఈ దాడులకు పాల్పడ్డారు.
దీంతో పోలింగ్ అర్థాంతరంగా ఆగిపోయింది. ఈవీఎం,వీవీ ప్యాడ్ యంత్రాలను వెనక్కి పంపించటంపై స్థానికులు ఎన్నికల అధికారులను ప్రశ్నించారు. దానికి అధికారులు సరిగా స్పందించకపోవటంతో ఆగ్రహం వ్యక్తంచేస్తు దాడులకు దిగినట్లుగా తెలిపారు. ఈ కేసులో 23 మందిని అరెస్టు చేసినట్లు ఎన్నికల సంఘం తెలిపింది. అసెంబ్లీ



ఎన్నికల కోసం రిజర్వ్ చేయబడిన ఈవీఎంలను తీసుకెళ్తున్న సెక్షన్ ఆఫీసర్ వాహనాన్ని గ్రామస్థులు ఆపి రెండు కంట్రోల్, బ్యాలెట్ యూనిట్లు, మూడు వీవీప్యాట్‌లు ధ్వంసం చేశారని ఎన్నికల సంఘం ఒక ప్రకటనలో తెలిపింది. 'సెక్టార్ ఆఫీసర్‌పై దాడి జరిగింది. 23 మందిని అరెస్టు చేశారు అని ఎన్నికల సంఘం పేర్కొంది. అధికారులు ఈవీఎంలు, వీవీప్యాట్‌లను మారుస్తున్నారనే పుకార్లు రావడంతో గ్రామస్థుల ఈ చర్యకు దిగారు. ఇవి పోలింగ్ ఈవీఎంలన్న ప్రచారం జరగడంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. కర్ణాటకలో అసెంబ్లీ పోలింగ్ లో కొన్ని చోట్ల హింసాత్మక సంఘటనలు జరిగాయి. మధ్యాహ్నం వరకు మూడు చోట్ల హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నట్టు పోలీసు వర్గాలు తెలిపాయి. విజయపుర జిల్లా బసవన బాగేవాడి తాలూకాలోని మసబినాల్ గ్రామంలో అధికారులు ఈవీఎంలను మారుస్తున్నారనే పుకార్లు రావడంతో ఆగ్రహించిన గ్రామస్తులు.. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు, వీవీప్యాట్ యంత్రాలను ధ్వంసం చేశారు. అంతటితో ఆగకుండా పోలింగ్ అధికారుల వాహనాలను కూడా ధ్వంసం చేశారు. బెంగళూరులోని పద్మనాభనగర్ నియోజకవర్గంలోని పాపయ్య గా÷–డ్గ÷న్‌లోని పోలింగ్ బూత్‌లో కొందరు యువకులు కర్రలతో తమ రాజకీయ ప్రత్యర్థులపై దాడి చేశారు. ఈ ఘటనలో ఓటు వేయడానికి క్యూలో నిలబడిన కొంతమంది మహిళలకు గాయాలైనట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రెండు ఘటనలతో పాటు బళ్లారి జిల్లా సంజీవరాయలకోట్ వద్ద సైతం ఉద్రిక్తత చోటుచేసుకుంది. కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం పోలీసులు జోక్యంతో వివాదం సద్దుమణిగినట్టు సమాచారం.

# అమర్యాదగా మాట్లాడితే ఊరుకునేది లేదు

**మొదటిపేజీ తరువాయి..**
తారీఖు చెబితే వస్తా.. ఎవరేం పిసుకుతారో చూద్దాం. కేసీఆర్ కాళ్లు పిసకడం అనుకుంటున్నాడా.. రేవంత్ రెడ్డిని పిసకడం అంటే..? మంత్రిగా మాట్లాడేటప్పుడు బాధ్యతగా ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని ఘాటు హెచ్చరిక చేశారు. పిసుకుడు సంగతి దేవుడెరుగు.. అతను నమిలే పాన్ పరాగ్ మానేస్తే బాగుంటుందని రేవంత్ సూచించారు. అరటి పండ్ల బండి దగ్గర మేక నమిలినట్లు పాన్ పరాగ్‌లు నమిలే వారు కూడా తన గురించి మాట్లాడితే అంత గౌరవంగా ఉండదన్నారు. ఇంకా రేవంత్ మాట్లాడుతూ.. నేను పీసీసీ అధ్యక్షుడిని. తలసాని జీవితాంతం కేసీఆర్ కాళ్లు పిసికినా నా స్థాయికి రాలేరని పేర్కొన్నారు.
తలసాని మాట్లాడుతూ.. కాంగ్రెస్ సభలో ప్రియాంకగాంధీ యూత్ డిక్లరేషన్ ఎందుకు ప్రకటించారో వారికే తెలియాలన్నారు. 75 ఏళ్ల స్వాతంత్య భారతంలో దేశాన్ని 45-50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీకి.. పేదలకు రూ.2 వేల పింఛన్, 24 గంటల కరెంట్, ఇంటింటికి తాగునీరు ఇవ్వాలనే ఆలోచన ఎందుకు రాలేదని ప్రశ్నించారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిన పాపం కాంగ్రె?సదేనని ఆరోపించారు. దేవుళ్ల పేరు చెప్పి రాజకీయ చేయడం తప్పు.. అభివృద్ధి చేశామని ఓట్లడిగే దమ్ము బీజేపీకి లేదని విమర్శించారు. యజ్ఞాలు, యాగాలు చేయడమే కాకుండా.. యాదాద్రి వంటి గొప్ప దేవాలయాన్ని నిర్మించిన కేసీఆర్ కంటే గొప్ప హిందువు దేశంలో ఎవరూ లేరని అన్నారు. 'ఓ పొట్టోడు ఎమ్మెల్యేలను, మంత్రులను అందరినీ వాడు, వీడు అని మాట్లాడుతుండు. పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతుండు.. పిసికితే పాణం పోతది" అని పరోక్షంగా రేవంత్‌రెడ్డినుద్దేశించి తలసాని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. బుధవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మీటింగ్ హాజరైన ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. తలసాని ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి.. బాధ్యతాయుతమైన మంత్రి పదవిలో ఉండి ఇష్టానుసారంగా మాట్లాడితే సరికాదు.. తన గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని రేవంత్ రెడ్డి హెచ్చరించారు. పశు కాపరిగా ఉన్నాడు కాబట్టి తలసానికి పేడ పిసకడం అలవాటు అయినట్లుంది.. అందుకే తనను పిసుకుతాను అంటున్నాడని రేవంత్ ఎద్దేవ చేశారు. చిన్ననాటి నుండి ఆయనకు పేడ పిసకడం అలవాటుగా ఉన్నట్లుందని వ్యాఖ్యనించారు. పాన్ పరాగ్ లు నమిలే వ్యక్తి తనపై మాట్లాడడం సరికాదని..మంత్రి పదవిలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు.. రాజకీయాలలో ఉన్నప్పుడు ఆదర్శంగా ఉండడం నేర్చుకోవాలని హితవు పలికారు. కంటోన్మెంట్ బోర్డు మీటింగ్ లో దీర్ఘకాలంగా ఉన్న అంశాలపై బోర్డ్ లో చర్చించామని రేవంత్ రెడ్డి అన్నారు. కంటోన్మెంట్ ప్రాంతంలో మూసివేసిన రహదారులను తెరవాలని, నాలా సమస్యలను పరిష్కరించాలని చర్చ జరిగిందని వెల్లడించారు. సివరెజ్ వ్యవస్థ సరిగా లేదు.. కంటోన్మెంట్ లో సివరేజ్ ఎ÷–లాంట్ ప్రణాళిక ఏర్పాటు చేయాలని..కలుషిత నీటి వల్ల నగర ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి కంటోన్మెంట్‌కు రావాల్సిన నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేసిన రేవంత్ రెడ్డి.. కోర్టుకు వెళ్లి అయిన దీనిపై పోరాడాలన్నారు. కంటోన్మెంట్ ఆదాయాన్నిరాష్ట్ర ప్రభుత్వం దొంగిలిస్తుందని విమర్శించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కేంద్రంతో మాట్లాడి రక్షణ శాఖ మంత్రితో సమన్వయం చేసుకుంటు కంటోన్మెంట్ సమస్యలను తీర్చాలని రేవంత్ రెడ్డి కోరారు.

# కర్నాటకలో మళ్లీ హంగ్

**మొదటిపేజీ తరువాయి..**
పీపుల్స్ పల్స్ తెలిపింది. అధికార బీజేపీకి కేవలం 78 నుంచి 90 సీట్లు మాత్రమే వస్తాయని స్పష్టం చేసింది. ఇక జేడీఎస్‌కు 23 నుంచి 29 స్థానాలు దక్కవచ్చునని పేర్కొంది. ఇతరులు 1 నుంచి 3 స్థానాలు గెలుచుకునే ఛాన్స్ ఉందని ప్రకటించింది. ఇక టీవీ9 భారత్ వర్ష్ ఎగ్జిట్ పోల్స్ సర్వేలో కూడా కాంగ్రెస్ పార్టీకే మెజారిటీ స్థానాలు వస్తాయని తేలింది. కాంగ్రెస్ పార్టీకి 99 నుంచి 109 స్థానాలు వచ్చే అవకాశం ఉందని టీవీ9 భారత్ వర్ష్ పేర్కొంది. అధికార బీజేపీ 88 నుంచి 98 స్థానాలకు పరిమితమవుతుందని తెలిపింది. జేడీఎస్‌కు 21 నుంచి 26 స్థానాలు, ఇతరులకు 0 నుంచి 4 స్థానాలు దక్కనున్నట్లు వెల్లడించింది. అదేవిధంగా జీన్యూస్ మాట్రైజ్ ఏజెన్సీ సర్వేలో కూడా కాంగ్రెస్‌కే మెజారిటీ వస్తుందని తేలింది. ఆ పార్టీ 103 నుంచి 118 స్థానాల్లో విజయం సాధిస్తుందని జీన్యూస్ మాట్రైజ్ ప్రకటించింది. బీజేపీకి 79 నుంచి 94 సీట్లు, జేడీఎస్‌కు 25-33 సీట్లు, ఇతరులకు 2 నుంచి 5 స్థానాలు దక్కనున్నట్లు తెలిపింది. రిపబ్లిక్ టీవీ-పీమార్క్ ఎగ్జిట్ పోల్స్ సర్వేలో కూడా కాంగ్రెస్ మెజారిటీ వస్తుందని వెల్లడైంది. కాంగ్రెస్ పార్టీకి 94 నుంచి 108 సీట్లు వచ్చే ఛాన్స్ ఉండగా.. బీజేపీకి 85 నుంచి 100 సీట్లు వచ్చే అవకాశం ఉందని పేర్కొంది. జేడీఎస్‌కు 24 నుంచి 32 స్థానాలు దక్కవచ్చని అంచనా వేసింది. ఇతరులు 2 నుంచి 6 స్థానాలు గెలుస్తారని తెలిపింది.
ఇక జీ మార్క్ సర్వేలో కాంగ్రెస్‌దే మెజారిటీ అని తేలింది. కాంగ్రెస్ పార్టీ 103 నుంచి 118 స్థానాల్లో, బీజేపీ 79 నుంచి 94 స్థానాల్లో, జేడీఎస్ 25 నుంచి 33 సీట్లలో విజయం సాధిస్తుందని జీ మార్క్ అంచనా వేసింది. కేవలం సువర్ణ న్యూస్-జన్ కీ బాత్, న్యూస్ నేషన్ ? సీజీఎస్ ఎగ్జిట్ పోల్స్ సర్వేలు మాత్రమే బీజేపీకి మెజారిటీ స్థానాలు వస్తాయని వెల్లడించాయి. సువర్ణ న్యూస్-జన్ కీ బాత్ అంచనాల ప్రకారం అధికార బీజేపీ 94 నుంచి 117 స్థానాలు గెలువనుంది. కాంగ్రెస్ పార్టీ 91 నుంచి 106, జేడీఎస్ 14 నుంచి 24, ఇతరులు 0 నుంచి 2 స్థానాల్లో విజయం సాధించనున్నారు. న్యూస్ నేషన్ సీజీఎస్ ప్రకారం.. బీజేపీ 114 స్థానాలతో మ్యాజిక్ ఫిగర్‌ను దాటి తిరిగి అధికారం నిలబెట్టుకోనుంది. కాంగ్రెస్ 86 స్థానాల్లో, జేడీఎస్ 21 స్థానాల్లో, ఇతరులు 3 స్థానాల్లో గెలువనున్నారు.

# హైదరాబాద్‌లో ఉగ్రవాదుల అడ్డా

**మొదటిపేజీ తరువాయి..**
మూడు రోజులపాటు హైదరాబాద్‌లో మధ్యప్రదేశ్ పోలీసులు ఆపరేషన్ నిర్వహించారు. రాష్ట్ర కౌంటర్ ఇంటెలిజెన్స్ అధికారులతో కలిసి ఈ ఆపరేషన్ చేపట్టారు. తాజాగా పట్టుబడ్డ వారిని ప్రశ్నించడం ద్వారా మరికొంత సమాచారం రాబట్టేందుకు అవకాశం ఉందని ఇంటలిజెన్స్ అధికారులు భావిస్తున్నారు. మధ్యప్రదేశ్ లోని భోపాల్‌కు చెందిన మరో 11 మంది ఉగ్రవాదులతో కలిసి హైదరాబాద్ కు చెందిన ఈ ఆరుగురు కాంటాక్ట్ లో ఉన్నట్లుగా యాంటీ టెర్రరిస్టు స్క్వాడ్ పోలీసులు గుర్తించారు. నిందితుల్లో ముగ్గురు మతమార్పిడి చేసుకున్నట్టు కూడా బయటికి వచ్చింది. నిందితుడు మహ్మద్ సలీం పాత పేరు సౌరభ్‌రాజ్ వైద్య, అబ్దుల్ రహమాన్ పాత పేరు దేవీ ప్రసాద్, మహ్మద్ అబ్బాస్ పాత పేరు వేణు కుమార్ అని పోలీసులు గుర్తించారు. అయితే, నిందితులు పేర్లు మార్చుకున్నారా? మతం మార్చుకున్నారా? అనేది తేల్చే పనిలో పోలీసులు ఉన్నారు. హైదరాబాద్‌లో అరెస్టయిన వారిలో ఓ మెడికల్ కాలేజీ హెచ్‌ఓడీ మహ్మద్ సలీమ్, ఓ పేరుపొందిన ఎంఎన్సీ కంపెనీలో క్లౌడ్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న అబ్దుల్ రెహ్మాన్, పాతబస్తీలో డెంటిస్ట్‌గా పని చేస్తున్న షేక్ జునైద్ ఉన్నారు. రోజు వారీ కూలీలు మహ్మద్ అబ్బాస్, హమీద్ అనేవారు కూడా ఉన్నారు. మరో రోజువారి కూలీ మహ్మద్ సల్మాన్ నేడు దొరికాడు. పట్టుబడిన వారికి హిజ్బ్ ఉత్ తహ్రీర్ సంస్థతో సంబంధాలు ఉన్నాయని నిఘా సంస్థలు గుర్తించాయి. అరెస్టైన వారి వద్ద నుంచి మొబైల్ ఫోన్లు, ల్యాప్ టాప్ లు, కత్తులు, అలాగే ఇస్లామిక్ జిహాదీ సాహిత్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. గత ఏడాది ఏప్రిల్‌లో ఐసిస్ ఉగ్రవాద సంస్థ సానుభూతిపరుడిని అరెస్ట్ చేశారు. పాతబస్తీకి చెందిన సులేమాన్ అనే ఐసిస్ సానుభూతిపరుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఐసిస్ కు మద్దతుగా, ఐసిస్ భావజాలాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నాడు. సులేమాన్ పేరుతో 20 సోషల్ మీడియా ఖాతాలను పోలీసులు గుర్తించారు.
ఐపీ అడ్రస్ ఆధారంగా పోలీసులు సులేమాన్‌ను అరెస్ట్ చేశారు. దేశంలో ఐసిస్ కదలికల్ని నాలుగు రోజుల క్రితం గుర్తించాయి భద్రతా బలగాలు. ఈనేపథ్యంలో హైదరాబాద్ లో సానుభూతిపరుడిని అరెస్ట్ చేయడం సంచలనం కలిగించింది.
టెలిగ్రామ్, ఇన్ స్టాగ్రామ్ ద్వారా ఐసిస్ కు మద్దతుగా ప్రచారం చేస్తున్నారు. అమెరికాకు వ్యతిరేఖంగా ఐసిస్ తరుపున యుద్ధం చేయాలంటూ.. కామెంట్స్ పెడుతున్నాడు. అతన్ని అరెస్ట్ చేసిన తర్వాత ఇంకా దేశంలో ఐసిస్ మాడ్యూల్స్ ఉన్నాయన్న అనుమానంతో ప్రత్యేకంగా నిఘా పెట్టారు.

## నగరంలో పలుచోట్ల భారీ వర్షం

**మొదటిపేజీ తరువాయి..**
వర్షం కురిసింది. రంగారెడ్డి శంషాబాద్ సహా ఎయిర్ పోర్టు పరిసర ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వాన పడింది. ఈదురు గాలులతో కుండపోతగా కురుస్తున్న వర్షంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. హైదరాబాద్ నగరంలో మరోసారి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ సూచనలు చేయడంతో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని మంగళవారం సూచించింది.
మండే కాలంలో వర్షాలు. నాలుగైదు రోజుల నుంచి విడవ కుండా కురుస్తున్నాయి. అకాల వర్షాలతో రైతులకు అపార నష్టం వాటిల్లింది. కల్లాల్లోని పంట దిగుబడులను రక్షించుకునే అవకాశం కూడా లేకుండా వర్షాలు పడుతున్నాయి. ధాన్యం, మొక్కజొన్న తదితర పంటలు మొలకెత్తాయి. ఈ పరిస్థితుల్లో వాతావరణశాఖ తుఫాన్ హెచ్చరికలతో రైతుల్లో మరింత ఆందోళన నెలకొంది. తుఫాను హెచ్చరికతో రైతుల కంటిపై కునుకు ఉండటంలేదు. ధాన్యం, అకాల వర్షాలు మొక్కజొన్న, మిరప రైతులను కోలుకోలేని విధంగా దెబ్బ తీశాయి. చేతికి అందాల్సిన పంట వర్షార్పణం కావడంతో రైతులు కన్నీటి పర్యం తమవుతున్నారు.

## పంచాయితీ కార్యదర్శులకు భరోసా ఇవ్వాలి

**మొదటిపేజీ తరువాయి..**
పరిస్థితుల్లో పంచాయతీ కార్యదర్శులు సమ్మెకు దిగాన్నారు. తక్షణమే వారికిచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలనిఉత్తమ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సిఎం కెసిఆర్‌కుబహిరంగ లేఖ రాశారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకే దిక్కులేకపోతే రాష్ట్రంలో పాలన ఉన్నట్టా లేనట్టా! అని ప్రశ్నించారు. ఇప్పటికైనా పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తూ తక్షణమే ఉత్తర్వులు జారీ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. లేనిపక్షంలో వారి పోరాటానికి కాంగ్రెస్ పార్టీ మద్దతుగా నిలవడమే కాక... వారి తరపున ప్రత్యక్ష కార్యచరణకు కూడా సిద్ధమవుతామని ఉత్తమ్ లేఖలో డిమాండ్ చేశారు. 2019 ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు వారుచేసిన పనికాలాన్ని సర్వీసుగా పరిగణించాలన్నారు. చనిపోయిన పంచాయితీ కార్యదర్శుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించేలా కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. ఓపీఎస్ వారిని కూడా రెగ్యులర్ చేయాలని, మహిళా పంచాయితీ కార్యదర్శులకు 6 నెలల ప్రసూతి సెలవులు, 90 రోజుల చైల్డ్ కేర్ సెలవులు ఇవ్వాలని ఉత్తమ్ కోరారు.

# దేశంలోనే బెస్ట్ తెలంగాణ పోలీస్

**మొదటిపేజీ తరువాయి..**
ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ఇటీవల ప్రారంభించిన రామగుండం పోలీస్ కమిషనరేట్ తరహా భవనం మరెక్కడా లేదని పేర్కొన్నారు. కొత్త పోలీస్ జోన్ల ఏర్పాటు, డివిజన్లు, స్టేషన్లు కొత్తగా ఏర్పాటుతోపాటు నార్కోటిక్స్ కంట్రోల్ విభాగం, ఐ4సీలను సైతం ఏర్పాటు చేశామని గుర్తు చేశారు.




అత్యంత ఆధునిక పరిజ్ఞానంతో కూడిన కమాండ్ కంట్రోల్ టవర్‌ను సైతం ప్రారంభించుకున్నామన్నారు. రాష్ట్రంలో మెరుగైన శాంతియుత పరిస్థితులు ఉన్నందునే, అనేక బహుళ జాతి సంస్థలు తమ కార్యకలాపాలను హైదరాబాద్‌లో ప్రారంభించా యన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్, మహిళా భద్రతా విభాగం, షీ టీమ్స్, భరోసా కేంద్రాలు, సీసీ టీవీల ఏర్పాటు, మట్కా-గ్యాంబ్లిగ్ కేంద్రాల మూసివేత, మాదక ద్రవ్యాల నివారణ తదితర చర్యలతో తెలంగాణ పోలీస్ దేశంలోనే అత్యున్నత పోలీస్‌శాఖగా నిలిచిందని హోంమంత్రి తెలిపారు. డీజీపీ అంజనీ కుమార్ మాట్లాడుతూ పతకాలు కేవలం వ్యక్తిగతం కావని, తమ పరిధిలో పనిచేవారందరితోపాటు, కుటుంబ సభ్యులకు వచ్చినట్టుగా భావించాలన్నారు. పోలీస్‌శాఖ ఆర్థికాభివృద్ధిలో కీలకమైన ఓ ప్రధాన భాగమని అన్నారు. పోలీస్ ఉద్యోగం కత్తిమీద సాములాంటిదని, నిరంతరం ప్రజాసేవలో విధులు నిర్వర్తించే పోలీసులు తాము అందించే ఉత్తమ సేవలకు గుర్తింపుగా సేవా పతకాలను అంద చేయడం జరుగుతుం దన్నారు. ఈ పతకాల స్ఫూర్తితో మరింత అంకితభావంతో పనిచేయాలని పోలీసు అధికారులకు పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్‌శాఖకు ముఖ్యమంత్రి అత్యంత ప్రాధాన్యతం ఇస్తుందన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీజీ అభిలాష బిస్త్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్, ఏసీబీ డీజీ రవిగుప్తా, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ రాజీవ్ రతన్, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్,




అడిషనల్ డీజీలు విజయ కుమార్, షిఖా గోయల్, స్వాతి లక్రా, సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర, ఐజీలు కమలహాసన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, షా నవాజ్ ఖాసిం, రమేశ్‌తో పాటు పలువురు సీనియర్ పోలీసు అధికారులు హాజరయ్యారు. 2022 సంవత్సరానికి గాను అతి ఉత్కృష్ట సేవా పతకం స్వీకరించిన వారిలో డీజీపీ అంజనీకుమార్, తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ రాజీవ్ రతన్, హైదరాబాద్ సీపీ వీవీ ఆనంద్, ఐజీ వీబీ కమలాసన్‌రెడ్డి 26 మంది పోలీస్ అధికారులు ఉన్నారు. ఉత్కృష్ట సేవా పతకం అందుకున్న వారిలో ఐజీ తరుణ్ జోషి, సైబరాబాద్ జాయింట్ కమిషనర్, డీఐజీ అవినాశ్ మొహంతిలతో పాటు 28 మంది పోలీస్ అధికారులున్నారు. 2020-21కి గాను అసాధారణ ఆసూచన కుశలత పతకం స్వీకరించిన వారిలో హైదరాబాద్ ఐజీ వీ శివశంకర్ తదితరులు ఉన్నారు.
వీ. శివ శంకర్ తదితరులున్నారు. 30 మంది పోలీస్ అధికారులు అతి ఉత్కృష్ట సేవా పథకాలు, 28 మందికి ఉత్కృష్ట సేవా పతకాలు, ఏడుగురికి అసాధారణ ఆసూచన కుశలత పతకాలు ఏడుగురికి, ఇన్వెస్టిగేషన్‌లో ఉత్తమ ప్రతిభ చూపిన వారికి కేంద్ర హోంమంత్రి మెడల్స్ 8 మందికి, ట్రైనింగ్‌లో ఉత్తమ ప్రతిభ చూపిన వారికి కేంద్ర హోం మంత్రి మెడల్స్ 11 మందికి, శౌర్య పతకాలు 11 మందికి, మహోన్నత సేవ పతకం ఏడుగురికి అందజేశారు.

# శ్రీవారిని దర్శించుకున్న తమిళిసై

**తిరుమల,మే10 (ప్రజా మంటలు):** తిరుమల శ్రీవారిని తెలంగాణ గవర్నర్ తమిళిసై దర్శించుకున్నారు. మే 10వ తేదీ బుధవారం ఉదయం స్వామి వారి వీఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా ఆలయ మహాద్వారం వద్దకు చేరుకున్న ఆమెకు టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనంతరం వీరికి ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ వెలుపలకు గవర్నర్ తమిళిసై మీడియాతో మాట్లాడారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలంతా బాగుండాలని శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని కోరుకున్నట్లు చెప్పారామె. బ్రేక్ సమయంలో మార్పు తీసుకురావడం చాలా మంచి నిర్ణయంమన్నారు. సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇచ్చి దేవుని ముందు అందరూ సమానమే అంటూ టీటీడీ తీసుకున్న నిర్ణయం ఆనందదాయకమని కొనియాడారు. రెండు ముఖ్యమైన కార్యక్రమాల్లో పాల్గొనక పోవడానికి కారణం ఆహ్వానించకపోవడమేనని గవర్నర్ తెలిపారు.



## దేశ పౌరులందరికీ భారత రాజ్యాంగం పుస్తకాన్ని ఉచితంగా పంపిణీ చేయాలి

### ధర్మ సమాజ్ పార్టీ బుగ్గారం మండల కమిటీ

**బుగ్గారం జగిత్యాల మే 10 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో డిఎస్పీ రాష్ట్ర కమిటీ ఆదేశాలకు మేరకు బుగ్గారం మండలం లోని పౌరులందరికీ భారత రాజ్యాంగం



పుస్తకాన్ని ఉచితంగా పంపిణీ చేయాలని, అదేవిధంగా ప్రతి పౌరునికి భారత రాజ్యాంగం విలువలను అవగాహన చేయించాలని,90 శాతం ఉన్నటువంటి బీసీ,ఎస్సి, ఎస్టీ ప్రజలు అవగాహన లేక వారికి చెందాల్సిన హక్కులను కోల్పోతున్నారు. ఇంటింటికీ భారత రాజ్యాంగ విలువలను శిక్షణ తరగతుల ద్వారా అందించాలని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేస్తూ బుగ్గారం తహశీల్దార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాజేష్ మహారాజ్, గంగ మహారాణి, చంద్ర మౌళి మహారాజ్, దిలీప్ మహారాజ్, పూర్ణ చందర్ మహారాజ్, విష్ణు మహారాజ్, వెంకట్ మహారాజ్, లింగయ్య మహారాజ్, తదితర మహారాజులు పాల్గొన్నారు.

## ఘనంగా సాగిన హనుమాన్ శోభయాత్ర

### పాల్గొన్న బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి

**ఎల్కతుర్తి మే 10 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో జరుగుతున్న హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న రాష్ట్ర మాజీ హౌజ్ ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి




వారితో పాటు అసెంబ్లీ కో కన్వీనర్ జనగామ వేణుగోపాల్ రావు, మండల గోలి రాజేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి కోరే కార్తీక,నాయకులు శ్రీపతి మధుకర్, పెరుగు మధు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు గొడిశాల వినయ్ గౌడ్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి అంచనగిరి వెంకట్, బీజేవైఎం నాయకులు కోమిడి శ్రావణ రెడ్డి, హనుమాన్ భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో 10% రాయితీతో అద్దెకు బస్‌లు

### ప్రోత్సాహకంగా శ్రీ భద్రాచలం సీతారాముల కళ్యాణ ముత్యాల తలంబ్రాలు

**కోరుట్ల మే 10 (ప్రజామంటలు):** కోరుట్ల ఆర్టీసీ లో వివాహాది శుభ కార్యాలకు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు 10% రాయితీతో అద్దె బస్సులు ఇవ్వడం జరుగుతుందని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ




సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రయానీకులు సురక్షిత మరియు భద్రత తో కూడిన ప్రయానానికి ఆర్టీసీ వాహనాలు సురక్షితమని కావున ఎవరైనా బస్సులు కావాలి అనుకుంటే కోరుట్ల డిపోలో సంప్రదించాలని కోరారు. ఈ రోజు శుభాకార్యాలకు కోరుట్ల నుండి జగిత్యాల వరకు రెండు పల్లె వెలుగు బస్సులు అంబారిపేట నుండి జగదేవుపేట వరకు ఎక్స్ ప్రెస్ బస్సు బుక్ చేసుకోవడం జరిగిందని. వీరికి 10% శాతం రాయితీతో ఇచ్చామని తెలిపారు అదే విధంగా బస్ అద్దెకు తీసుకొన్న వారికి భద్రాచల సీతారాముల ముత్యాల తలంబ్రాలు, బహుమతిగా ఒక ఫోటో ఫ్రేమ్ కూడా అందజేయడం జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపరిండెట్ వెంకటేశం, టి 12 రమేష్, కిషన్ రావు పాల్గొన్నారు.

## 10వ తరగతి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రభంజనం

### మండల విద్యాధికారి జి. నరేషం

**కోరుట్ల టౌన్ మే 10 (ప్రజామంటలు):** కోరుట్ల మండలంలోని గ్రామాలలోని 12 ప్రభుత్వ పాఠశాలలు, పట్టణాలలోని 6 ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మంచి ఫలితాలను సాధించారని కోరుట్ల ఎంఈఓ గంగుల నరేషం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏప్రిల్ 2023 మాసంలో నిర్వహించిన పదవ తరగతి ఫలితాలు. మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో 677 మంది విద్యార్థులు పరీక్ష రాయగ 516 మంది ఉత్తీర్ణులయ్యారని మోడల్ స్కూల్ కల్లూరు నందు 10 జిపిఏ శ్రీగద్దె తేజస్విని, గుమ్లాపూర్ మార్కులు సాధించారని 9.8 జిపిఎ సాధించిన విద్యార్థి ఐ. సతీష్ మైనార్టీ స్కూల్ కోరుట్ల, 9.7 జిపిఏ సాధించిన ఏ. అవినాష్ సోషల్ వెల్ఫేర్ బాలుర కల్లూరు నందు మార్కులు వచ్చా యని పేర్కొన్నారు. ఈ విజయాన్ని సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ఇందుకు సహకరించిన తల్లి, దండ్రులకు ఉపాధ్యాయులకు ధన్యవాదములు తెలిపారు.





శ్రీ ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి వారిని సతీ సమేతంగా వచ్చి దర్శించుకున్న శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మల్లేష్ సంకసాల

# ఏంది ప్రజాస్వామ్యం గిట్లైంది?

**జనగామ మే 10 (ప్రజామంటలు):** ఇప్పుడు దేశంలో ప్రజాస్వామ్యం ఎవరికీ మునిపటిలా అర్థం కావడం లేదు. కుట్రలు కుతంత్రాలులు చేసుడు తప్ప కూర్చొని మాట్లాడుకొనుట లేదు. తిట్టుకొనుడు తప్ప ప్రజల కోసం ఐక్యతగా చర్చించడం లేదు. భారతదేశంపై విదేశీయులు దండయాత్రలు చేసినారు అని చిన్నప్పుడు విన్నాము. బడిలో సాంఘిక శాస్త్రం పాఠాలలో చదువుకున్నాము. కానీ ఇప్పుడు స్వదేశీ ప్రభుత్వాలే రాష్ట్ర ప్రభుత్వాలపై దాడులుచేస్తున్నాయి. దినదిన గండంగా రాష్ట్రాల పాలన సాగుచున్నట్లుగా ఉంది. విపక్ష ప్రభుత్వాలపై దుమ్మెత్తి పోస్తున్నాయి.తమ పార్టీ ప్రభుత్వాలు ఉన్న చోట ఎన్ని తప్పులు చేసినా మిన్నకుంటున్నాయి .మనవాడు కాకపోతే మట్టిలో కలిపేయండి అనే ధోరణి పెరిగింది . ఎన్ని సాకులు చెప్పినా డెబ్బై ఐదేండ్ల భారతంలో ఇప్పుడు జరుగుచున్న సంఘటనలు వాటి వెనుక ఉన్న దురుద్దేశాలను తెలుసుకోలేనంత అమాయకులు ఎవరూ లేరు. అధికారం కోసం ప్రజలను అడ్డగోలుగా విడగొడుచున్నారు.ప్రజాభిమానం పక్కన పెట్టి ప్రలోభాలకు గురిచేసి లోపాయకారి ప్రక్రియలతో ప్రభుత్వాలను పడగొట్టడం ద్వారా దేశం మొత్తాన్ని తమ ఆదీనంలోకి తెచ్చుకొనుటకు దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నట్లు ప్రజలలో చర్చ జరుగుచున్నది. భావప్రకటన స్వేచ్ఛను హరించి మతం ఆధిక్యత గల పాలనగా ఉండాలని అంతర్గత సందేశాలను తమ పార్టీ విభాగాలతో చెప్పిస్తున్నట్లు అనుమానం కలుగక మానదు. ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా సామాజిక మాధ్యమాలు పెరిగి కొంత మంచి చెడులు క్షణాలలో ప్రజలకు చేరుచున్నాయి.ప్రతిపక్షాలకు నిలువ నీడలేని చోట కొన్ని పత్రికలు అయినా ప్రజల పక్షాన ఉన్నందువల్ల కొంత సమాచారం బయటికి వస్తుంది.ఎన్ని తప్పులు చేసినా తమ పార్టీలో చేరితే అన్ని మాఫీ చేస్తాము అన్నట్లుగా పాలక ప్రభుత్వాల చేష్టలు దేశమంతా గమనిస్తుంది.దీనికి మీడియానే సాక్ష్యంగా ఉంది. డబ్బులు ఇస్తే తప్ప ఓట్లు వేయమనే స్థితికి ప్రజలు రావడం ఆందోళన కలిగిస్తుంది. ఇది రాజకీయ పార్టీల తప్పిదమే. ఇంత పెద్ద ప్రజాస్వామ్య దేశంలో క్యాష్ లెస్ పాలిటిక్స్ జరుపుటకు అన్ని రాజకీయ పార్టీలు ఉమ్మడి నిర్ణయాలు చేయకపోవడం విచారకరం .ఎన్నికలను నిర్వహించుటకు అతిపెద్ద నెట్వర్క్ కలిగిన భారత ఎన్నికల సంఘానికి నగదురహిత పాలిటిక్స్ తేవడం పెద్ద కష్టమేమీ కాదు. కావాల్సింది సంకల్పం మాత్రమే. టిఎన్ శేషన్ ప్రయత్నం కొంత ఫలించినా మరిన్ని అంశాలపై దృష్టి పెట్టాలి. దేశంలో ఎన్ని రాజకీయ పార్టీలైనా ఉండనివ్వండి కానీ ఉమ్మడి విషయాలపై మాత్రం దేశస్థాయిలో ఒకే నిర్ణయం కలిగి ఉండాలి. మతం పౌరసత్వం మొదలైన విషయాలపై ఒకే స్టాండ్ కలిగి ఉండాలి. పార్టీలతో చర్చ ద్వారా ఏకా భిప్రాయాన్ని రాబట్టాలి. ప్రజాస్వామ్యంలో ఆ మాత్రం చొరవ చేయకపోతే నియంతలకు మనకు తేడా ఉండదు. ఇగ ఫిరాయింపుల తీరు చూస్తే ప్రపంచం ఛీ కొట్టేస్థాయిలో ఉన్నాయి. జుగుప్సాకరంగా ఉన్నాయి. దీనిపై దేశస్థాయిలో నిర్ణయం జరగాలి. ఒక పార్టీ తరపున ఎన్నికైన వ్యక్తిని పదవీకాలం చేయనివ్వాలి. ప్రలోభాలతో ఫిరాయింపులకు గురి చేయవద్దు.. పార్టీల గౌరవాన్ని అభిప్రాయాలను గౌరవించాలి. ఉప ఎన్నికల ప్రక్రియలు తీసుకురావద్దు. ప్రజాధనం వృధా చేయవద్దు. ప్రజాప్రతినిధుల కొనుగోలు వ్యవహారాలు భారత ప్రజాస్వామ్యాన్ని బలహీన పరుస్తున్నాయి. రేపటి తరానికి కొన్నైనా ఆదర్శాలు అందించాలి. ప్రజాప్రతినిధుల స్థాయిని గౌరవాన్ని పెంచేలా చర్యలు ఉండాలి. సభలలో పార్టీల తరపున ఒక్కరు ఉన్నా వారి స్వాభిమానం దెబ్బతినకుండా ప్రాధాన్యత కల్పించాలి. లాగేసుడు కొనేసుడు చేయకూడదు. ఎన్నికల అనంతరం దామాషా ప్రకారం ప్రభుత్వంలో భాగస్వాములు కావడానికి అన్ని పార్టీలకు ఉన్న అవకాశాలను పరిశీలించాలి. ఎన్నికల వరకే రాజకీయాలు ఎన్నికల తర్వాత కలిసి పని చేయాలనే మాటలు వాస్తవ రూపం దాల్చాలి. అందరూ గొప్ప గొప్ప మాటలు చెబుతున్నారు కానీ ఆచరణలో మాత్రం అర్థం పర్థం లేని విధానాలు అవలంబిస్తున్నారు. ఉన్నతమైన రాజకీయాలతో ప్రజలను ఆధునిక భారతం వైపు మళ్ళించాలి. ప్రస్తుతం దేశంలో రాజకీయాలు అధ్వానంగా ఉన్నాయి .ప్రజలు ఐక్యంగానే ఉన్నారు .రాజకీయాలే భరించలేని స్థాయిలో చెడిపోయాయి. పావలా లేనోడు ఫాంహౌస్ కట్టుడు ఏకాణ లేనోడు వందల ఎకరాలు ఆక్రమించుడు చేస్తున్నారు. కోడిని తిన్నంత సులభంగా కోట్లు మింగడం బువ్వ తిన్నంత సులభంగా భూములు గుంజుడు చేస్తున్నారు. ఇలాంటి పనులు రాజకీయ విలువలను తగ్గిస్తున్నాయి. నేటి యువతరం వీటిని ఏవగించుకుంటున్నాయి. రాజకీయ వ్యవస్థ ఇంత బరితెగించిన విధంగా ప్రవర్తిస్తే రేపటి తరం ఎలా ముందుకు పోతుంది. ఏ ఆదర్శాలను స్వీకరిస్తుంది అనేది దేశ నాయకులు ఆలోచించాలి. అధికార ప్రతిపక్షం అన్నీ కలిస్తేనే ప్రజాస్వామ్యం. వ్యవస్థ ఇంకా కుళ్ళిపోక ముందే జాతీయ నాయకత్వాలు గుణాత్మకమైన మార్పుల వైపు అడుగులు వేయాలి. ప్రస్తుతం దేశంలో ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా ప్రజాస్వామ్య సోయితో పని చేయడం లేదు .చెడగొట్టడానికి అన్నిటికీ భాగస్వామ్యం ఉన్నట్లే బాగు చేయడానికి కూడా అన్నిటికి పాత్ర ఉంటది .పోటీలు పడి విగ్రహాలు పెట్టుడు ఎత్తు పెంచుకుండు చేస్తున్నారు. దేశంలో రెండు పూటలా తిండి లేని ప్రజలు ఎందరో ఉన్నారు. కనీస స్థాయిలో మెరుగైన వైద్యం అందని నిరుపేదలకు సౌకర్యాలు కల్పించుటకు పాలకులకు చేతులు రావడం లేదు.మంచి పొలిటిషన్ అనే ముద్ర పడాలంటే ప్రజలకు మంచి చేయాలి. స్వాతంత్రోద్యమ కాలపు దేశ నాయకులను అందరి వాళ్ళు అనుకోవాలి. ఎవరికి వాళ్ళు కొందరిని సొంతం చేసుకుని మిగతావారు మా వాళ్లు కాదన్నట్లు ప్రవర్తించడం మంచిది కాదు . దేశ ప్రజలకు వారి పట్ల వివక్షలేదు. కానీ నాయకులే స్వార్థంతో వ్యవహరిస్తున్నారు. సంక్షేమంపై పొదుపు ఆర్థిక విషయాలపై అదుపు లేకుండా రాజకీయాలు చేస్తున్నారు. వంద లక్షల కోట్ల అప్పు కేంద్రస్థాయిలో ఉంటే కొన్ని లక్షల కోట్ల అప్పులు రాష్ట్రాలు కలిగి ఉన్నాయి అని అప్పుడప్పుడు మీడియాలో కథనాలు వస్తున్నాయి. పార్టీలు పరస్పరం నిందించుకుంటూ ఒకరిపై ఒకరు అరుస్తున్నారు. అప్పు అనేది అందమైనదేమీ కాదు. అది చూపెట్టే అభివృద్ధి కంటే పతనం అయ్యేలా చేసేదే ఎక్కువ .దీనిపై ఆధారపడితే కుటుంబాలు నాశనమైనట్లే రాష్ట్రాలు దేశాలు కూడా అదే పరిస్థితిని ఎదుర్కొంటాయి. ప్రజలను సాదడానికే ఇవన్నీ చేస్తున్నట్లు నటిస్తున్నారు. జీతాలకు కూడా అప్పులు చేయాల్సిన పరిస్థితి కల్పిస్తున్నారు. భూములు అమ్ముతున్నారు. అంటేనే పతనము అంచుకు చేరుకున్నట్లు అనుకోవాలి. ఆదాయ వ్యయాల మాటలు గొప్పలు చెప్పడానికే సరిపోతుంది. ఇప్పటికైనా అందరూ మారాలి. రాజ్యాంగం బాగానే ఉంది అందులో ఉన్న లోటుపాట్ల కంటే రాజకీయ నాయకులు చేస్తున్న తప్పులు ఎక్కువగా ఉన్నవి. దేశం బాగుపడుతుంది దేశం దూసుకుపోతుంది అని ఒక వైపు గొప్పలు చెబుతున్నారు. కానీ రాజకీయాలను మాత్రం అదే తీరుగా బాగున్నాయని అనే చెప్పేసే పరిస్థితి లేకపోవడం బాధాకరం. సరిహద్దులను సాకుగా చూపి దేశాన్ని కట్టడి చేయవచ్చు కానీ ఐక్యతగా ఉంచలేరు. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగితేనే నాయకులను గౌరవిస్తారు. పగలు పంతాలతో చేసే రాజకీయాలు అంతమైతేనే వ్యవస్థలో మంచి మార్పు కనిపిస్తుంది. దేశ జాతిపితను కూడా గౌరవించలేని స్థితికి కొన్ని పార్టీలు చేరాయి. గాడ్సే ఆదర్శం అన్న వాళ్ళను పార్టీలలో కొనసాగిస్తూ ఇతరులకు మాత్రం నీతులు చెబుతున్నారు. లిక్కర్స్ స్కాం పెద్దదైనట్లు ఆదాని దోపిడీ చిన్నది అయినట్లు దేశ నాయకులు చూపెడుచున్నారు. సరైన సమాధానాలు ఇవ్వలేని పాలకుల నైజాన్ని ప్రజలు జాగ్రత్తగా గమనించాలి. డెబ్బై ఏండ్లు పాలించిన పార్టీ డెబ్బై మంచి పనులు చేస్తే మిగతా ముప్పై మంచి పనులు చేసే అవకాశం నేటి పాలకులకు వచ్చిందని గుర్తు పెట్టుకుంటే మంచిది. ఏ ఒక్కటి మంచి చేయలేదనే విషప్రచారం చేస్తే అది తాత్కాలిక ఆనందాన్ని మాత్రమే ఇస్తుంది. దీర్ఘ కాలంలో చేటు చేస్తుంది.బ్యాంకుల జాతీయం, అత్యున్నత విద్యాసంస్థలు నెలకొల్పడం, ప్రభుత్వరంగ సంస్థల ఏర్పాటు, ప్రాజెక్టులు, నీటి వసతులు, ఇండ్ల నిర్మాణం, ఉపాధి హామీ పనులు మొదలైనవి గత పాలకులు దీర్ఘ దృష్టి తో చేసినవే. ఇప్పుడు అమ్మకంలో పెడుతూ తమ అనుయాయులకు అంటగట్టడంలో ముందు ఉన్నదెవరో ప్రజలు ఇప్పటికే తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ప్రజలు సెక్యులరిజం భావజాలంతో భద్రంగా ఉన్నామని అనుకునేవారు. ఇప్పుడు అది ప్రమాదంలో పడినట్లు అనుకుంటున్నారు.కళ్ళ ముందు అనేక ఉదంతాలు కనిపించకుండా పోవు. విచ్చల విడి స్వేచ్ఛను ఎవరూ హర్షించరు కానీ ఉద్దేశ్య పూర్వక దాడులను సమర్థించే మనస్తత్వం పెరిగితే అది పెను ప్రమాదాన్ని ముందుకు తెస్తది.



వ్యాసకర్త:
జోగు అంజయ్య, జనగామ

## వివిధ వార్డుల్లో అభివృద్ధి పనులకు భూమిపూజ

### ● ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల మే 10 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ 29వ వార్డులో టియుఎఫ్ఐడిసి నిధులు 22 లక్షలతో,పట్టణ ప్రగతి నిదులు రూ. 11 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమిపూజ చేసి, ముదిరాజ్ యువజన సంక్షేమ సంఘం రూ. 5 లక్షలతో, మహిళ సంఘానికి రూ. 3 లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసి,అనంతరం పట్టణ 6,7 వార్డు లలో నూతనంగా చేపట్టిన పలు అభివృద్ధి పనులను స్థానిక నాయకులు అధికారులతో కలిసి పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 29 వార్డులో ఇప్పటి వరకు 1





కోటి పైగా నిదులు తో అభివృద్ధి పనులు చేయటం జరిగింది. గతంలో కంటే డబల్ నిదులతో పట్టణంలో అభివృద్ధి పనులు. జగిత్యాల పట్టణంలో దుబ్బ రాజేశ్వర ఆలయం నుండి నియోజకవర్గం లో ప్రతి ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం. హిందూ ధర్మ పరిరక్షణ కోసం కేసిఆర్ కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గోలి శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్,జిల్లా కౌన్సిలర్ ఫోరం అధ్యక్షులు పంబాల రామ్ కుమార్, బోడ్ల జగదీష్, చాంద్ పాషా, ముదిరాజ్ సంగ అధ్యక్షులు జంగిలి రాజేష్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, ఉప అధ్యక్షులు దుమల రాజ్ కుమార్, నాయకులు బాలే శంకర్, సమిండ్ల శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షులు కత్రోజ్ గిరి, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీకాంత్, యూత్ అధ్యక్షులు జంగిలి బాబు, నాయకులు రామకృష్ణ, పెద్దక్క, శ్రీహరి, రాజేష్, జలంధర్, ధర్మెందర్, శ్రీనివాస్, భీమయ్య, హనుమంతు, హరీష్, సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ నిర్వాహకులను సత్కరించిన నంబి వేణుగోపాల ఆచార్య

**జగిత్యాల మే 10 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలోని రాధా, రుక్మిణి, సత్యభామ సహిత శ్రీ మదన వేణుగోపాల స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు, ప్రముఖ జ్యోతిష ,వాస్తు, పౌరాణిక వేద పండితులు , నంబి వేణుగోపాలచార్య కౌశిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా విజయవంతంగా పూర్తయిన సందర్భం



పురస్కరించుకొని, మంగళవారం సాయంత్రం పట్టణంలోని వివిధ దేవాలయాల ముఖ్య నిర్వాహకులు, సత్సంగ నిర్వాహకులు, దేవాలయాల ప్రతినిధులతో, సమావేశం ఏర్పాటు చేసి దాదాపు 200 మంది సభ్యులను శాలువాతో సన్మానించి, ఆశీర్వచనాలు అందించి, ప్రసాదాలు, అల్పాహారం, ఏర్పాటు చేసి ఆశీస్సులతో పంపించారు. ఈనాటి కార్యక్రమంలో నంబి వాసుదేవాచార్యులు, నంబి పరివారం, సృజనాచార్యులు, పాంపాటి రవీందర్, టివి సూర్యం, రేపల్లె హరికృష్ణ, సామాజిక కార్యకర్త, తవుటు రామచంద్రం, బట్టు సుధాకర్, నలమాసు గంగాధర్, కస్తూరి శ్రీనివాస్, గౌరి శ్రీనివాస్, వికాస తరంగిణి జమున, పాంపట్టి సులోచన, చెల్లం స్వరూప, వికాస తరంగిణి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### జెడ్పీటిసి వంగ రవి, ఎంపీపీ జక్కుల అనితా యాదవ్

**భీమదేవరపల్లి మే 10 (ప్రజామంటలు):** మండలంలో చేపడుతున్న కంటి వెలుగు పరీక్షల కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వంగ రవి, ఎంపీపీ అనిత రమేష్ యాదవ్, ఎంపీడీవో





లంకపల్లి భాస్కర్ తెలిపారు. మండలంలోని రసూల్ పల్లిలో కంటి పరీక్ష కేంద్రాలను వారు సందర్శించి మాట్లాడారు. డ్రైనేజీ పనులు ప్రారంభించిన జెడ్పీటిసి, ఎంపీపీ. మండలంలోని రసూల్ పల్లి గ్రామంలో పారిశుద్ధ్య పనుల్లో భాగంగా బుధవారం జెడ్పీటిసి వంగ రవితో కలిసి ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్ రోడ్ల పక్కన డ్రైనేజ్ పనులను ప్రారంభించారు. గ్రామీణ క్రీడలపై రివ్యూ మీటింగ్ మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు, నీటిపారుదల అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులతో జెడ్పీటిసి వంగ రవీందర్, ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల స్థాయిలో నిర్వహించే చీఫ్ మినిస్టర్ కప్ క్రీడలను ప్రోత్సహించాలని, తాగునీటికి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల వారు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరికృష్ణ, ఎంపీడీవో లంకపల్లి భాస్కర్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తటాక అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన

### పాల్గొన్న డా. బొల్లెపల్లి కృష్ణ

**ధర్మసాగర్ మే 10 (ప్రజామంటలు):** ధర్మసాగర్ మండలంలోని ముప్పారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న తటాక అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్



నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే గ్రామంలోని పురాతన ఆలయం శ్రీ ముఖ్యనాథ ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్యామల వాసుదేవరెడ్డి, అమరేందర్ రెడ్డి, మండల బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బెతి జైపాల్ రెడ్డి, జఫర్గడ్ మండల మాజీ జెడ్పీటిసి సదయ్య గౌడ్, బత్తిని ఎల్లా గౌడ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు కొరివి సతీష్, పున్నబోయిన వీరన్న, పొన్నబోయిన శ్రీధర్, కాశిరెడ్డి తిరుపతిరెడ్డి, చిట్యాల జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరీక్షణ

(కవిత)




దశాబ్దాల నిరీక్షణ
దశ దిశల కలయిక
ఉప్పొంగిన ఆనంద ఉత్సవాలు
జ్ఞాపక మదిలో మెరిసిన
బాల్యపు స్మృతులు
గుర్తుకొస్తున్నాయి చిన్నప్పటి
చిలిపి తీపి గుర్తులు
గడచిన కాలపు మధుర జ్ఞాపకాలు
ఆత్మీయత పలకరింపులతో
పులకరించిపోయెను మనసంతా
రెక్కలు వచ్చిన పక్షుల్లా ఎగిరిపోయినా ఒకే గూటి బిడ్డలమే కదా!
భిన్న ప్రాంతాలు విభిన్న సంస్కృతులు సబ్బండ వృత్తులు మేలు కలయిక
ఈ ఆత్మీయ సమ్మేళనం.
కాలం గడుస్తున్న ప్రకృతి వెక్కిరిస్తున్న గుండె నిబ్బరంతో నిత్య నూతనంగా దేదీప్యమానంగా వెలుగు వెలగాలని నిత్యం పలకరింపులతో పులకించి పోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.......

రచన:
చాపల మహేందర్, మాణిక్యపురం,జనగామ జిల్లా

## కోరుట్ల శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

**కోరుట్ల టౌన్ మే 10 (ప్రజామంటలు):** బుధవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో కోరుట్ల లోని శ్రీ చైతన్య హై స్కూల్





ప్రభంజనం సృష్టించింది. పదవ తరగతి పరీక్షలో 10/10ఉత్తమ ర్యాంకులు సాధించిన మేద, అక్ష ప్రియా, మోక్షిత పూజిత విద్యార్థుల ను డా. కల్వకుంట్ల సంజయ్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్, చైతన్య పాఠశాలల చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య, లక్ష్మణ్ రావు, రాజు, శివ కోటేశ్వర్, ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మోడీకి సవాల్ కానున్న ప్రియాంక

రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేశాక ఆయన సోదరి, ఇందిర మనవరాలు, మాజీప్రధాని రాజీవ్ గాంధీ తనయ ప్రియాంక చురుకుగా రాజకీయ ప్రచారం చేస్తున్నారు. ఆమెకు తన నానమ్మ పోలికలు ఉన్నాయి. ఇదే విషయాన్ని ఇటీవల గుర్తించిన తెలంగాణ పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి ఇందిరమ్మగా అభివర్ణించారు. దీనికితోడు ఆమె కూడా పరిణతి చెందిన రాజకీయ నేతగా మాట్లాడుతున్నారు. హైదరాబాద్ సభ ద్వారా కెసిఆర్ ప్రభుత్వాన్ని నిలదీసారు. నిరుద్యోగుల్లో భరోసా నింపారు. కాంగ్రెస్‌కు అధికారం ఇవ్వండి..అన్నీ చేసిచూపుతాం..చేయలేకపోతే తిరిగి లాగేసుకోండి అన్న మాటలు ప్రజలకు ముఖ్యంగా యువతకు సూటిగా తాకాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ ముక్త భారత్ అంటున్న మోడీకి రానున్న రోజుల్లో ప్రియాంకతో ముప్పు ఉండవచ్చు. ప్రజల్లో మళ్లీ ఇందిర నాటి పాలన అంటూ ముందుకు సాగితే కాంగ్రెస్ పునరుజ్జీవనం సాధ్యం అన్న ఆలోచనలో కాంగ్రెస్ శ్రేణులు ఉన్నాయి. రాహుల్‌కన్నా ఆమెకే ఛరిష్మా కూడా ఉందనడంలో సందేహం లేదు. తాజాగా జరుగుతున్న కర్నాటక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తే ప్రియాంక వైపు నాయకత్వం మళ్లే ఛాన్స్ ఉంది. అందుకే మరోమారు అధికారం దక్కించుకునే క్రమంలో ప్రధాని మోడీ వేస్తున్న ఎత్తులకు కాంగ్రెస్ పై ఎత్తులు వేస్తోంది. రాహుల్ నాయకత్వంపై దేశవ్యాప్తంగా కూడా నమ్మిక ఏర్పడుతున్న క్రమంలో ఆయన పార్లమెంట్‌కు అనర్హుడిగా మారారు. ఇంతకాలం రాహుల్‌ను కాంగ్రెస్ శ్రేణులు భావి ప్రధానిగా భావించారు. సూరత్ కోర్టు తీర్పు తరవాత ఇప్పుడు అంతా ప్రియాంకను తెరపైకి తెచ్చారు. తెలంగాణలో కూడా ఇటీవల నిరుద్యోగ సంఘర్షణ సదస్సులో ప్రియాంక ఆకట్టుకునేలా ప్రసంగం చేశారు. ఇకపోతే బిజెపిలో కూడా మోడీ తీరుపై అంతర్గతంగా తీవ్ర వ్యతిరేకత ఉంది. మోడీ,అమిత్‌షాలు పార్టీని తమగుప్పిట్లో పెట్టుకుని ఆడిందే ఆటగా సాగిస్తున్నారన్న ఆందోళన నెలకొంది. నోట్ల రద్దు, జిఎస్టీ దేశ ప్రజలపై తీవ్ర ప్రభావం చూపినా వీటిపై ప్రధాని మోడీ నేరుగా సమాధానం ఇవ్వడం లేదు. అలాగే ముక్త కాంగ్రెస్ దాడిని మోడీ పెంచారు. అందుకే ఆగగేఘూల మీద రాహుల్‌ను పార్లమెంటుకు అనర్హుడిని చేశారు. అయినా రాహుల్ హుందాగా తన ఇల్లును కూడా ఖాళీ చేసి చెంపమీద కొట్టారు. ఈ దశలో ఇక కాంగ్రెస్ మరో ట్రంప్ కార్డు కోసం పాచిక వేసింది. ఇంతకాలం కేవలం ప్రచారానికి మాత్రమే పరిమితం అయిన ప్రియాంకను ఇక నేరుగా ప్రతక్ష్యక్ష రాజకీయా ల్లోకి దింపడం ద్వారా మోడీని ఢీకొనాలని కాంగ్రెస్ ఎత్తుగడ వేశారు. ప్రియాంకగాంధీ ఎప్పటికైనా రాజకీయాల్లో సత్తా చాటుతారని కాంగ్రెస్ శ్రేణులు భావిస్తు న్నాయి. కొడుకు కోసం సోనియా అడ్డుపడుతు న్నదన్న ప్రశ్నలు ఇంతకాలం వేధిస్తూ వచ్చాయి. అచ్చం ఇందిరమ్మలాగా ఉండే



ప్రియాంక వస్తేనే కాంగ్రెస్ బతికిబట్టకట్టడం సాధ్యమని భావిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు అధికంగా ఉన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో మోదీని ఓడించడం సాధ్యం కాధన్న భావనలో వీరు ఉన్నారు. రాష్ట్రాల్లో కూడా బిజెపి ఎదగడం ద్వారా ఎందుకనో మోడీని ఓడించడం సాధ్యం కాదన్న భయం వారిని వెన్నాడుతూనే ఉంది. ఈ దశలో కర్నాటక ఎన్నికల్లో రాహుల్‌తో పోటీగా ప్రియాంక ప్రచారంలో దూసుకుని వెళ్లారు. కర్నాటకలో పరిస్థితులు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నాయన్న సంకేతాలు వస్తున్నాయి. ఇక ప్రియాంక మాత్రమే కాంగ్రెస్‌ను బతికిస్తుందని అని ఇంతకాలం నమ్ముకున్న కాంగ్రెస్ అభిమానులకు ప్రియాంక రాజకీయరంగ ప్రవేశం రెట్టించిన ఉత్సాహాన్ని నింపింది. ఇంతకాలం కుటుంబపరంగా అమ్మ, అన్నల విజయం కోసం అమెథీ లోనూ, రాయ్‌బెరిల్లీలోనూ ప్రచారం చేస్తూ వచ్చిన ప్రియాంక, పార్టీ కోసం పనిచేయలేదు. ప్రియాంక ఇప్పుడు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ హోదాలో రాష్ట్రాలు పర్యటిస్తూ ఉత్సాహాన్ని నింపుతున్నారు. ఇది మోదీపై సర్జికల్ దాడి అనీ, రాజకీయ బ్రహ్మాస్త్రమనీ చాలామంది భావిస్తున్నారు. ప్రియాంకను తెరమీదకు తేవడంతో బీజేపీ వణికిపోతు న్నదని రేవంత్ లాంటి నేతలు కూడా అంటున్నారు. అందుకే ప్రధాని మోదీ కాంగ్రెస్ వంశపారంపర్య పాలనపై తరచూ విరుచుకుపడుతున్నారు. మొత్తంగా రాజకీయ ఎత్తుగడలు సాగుతున్నాయనే చెప్పాలి. ప్రియాంక ప్రభావం కర్నాటకు మాత్రమే పరిమితం కాబోదనీ, దేశమంతటా కాంగ్రెస్ పునరుజ్జీవనానికి ఉపకరిస్తుందని కాంగ్రెస్ నాయకులు సంతోషిస్తున్నారు. తెలంగాణలో ఆమె ప్రభావం ఉంటుందని ఇక్కడి నేతలు కూడా భావిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో హస్తినలో పాగా వేయాలం టే 80స్థానాలున్న యూపీ అత్యంత కీలకం. పార్టీ యావత్తూ నిస్తేజంగా, నిరాసక్తంగా ఉన్న ఈ స్థితిలో ప్రియాంక ప్రచారం ఇప్పుడు కర్నాటకలో పార్టీ శ్రేణులకు కొత్త ఉత్సాహన్ని ఇచ్చింది.ప్రియాంక రాక కాంగ్రెస్‌ను విజయ తీరాలకు చేరుస్తుందని ఆశిస్తున్నారు. కర్నాటకలో అధికారం దక్కించుకోవడం ద్వారా బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశాలను దెబ్బతీయడం కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం. ఇప్పుడు బీజేపీ ఓటు బ్యాంకుగా మారిన అగ్రకులాలవారిని తిరిగి మెప్పించి రప్పించే బాధ్యత ప్రియాంక తీసుకోవాల్సి ఉంటుంది. మోడీని దెబ్బకొట్టాలంటే ప్రియాంకను బ్రహ్మాస్త్రంగా ప్రయోగించడం తప్ప కాంగ్రెస్‌కు మరోదారి లేకపోయింది. అయితే ఆమె ఏ మేరకు కాంగ్రెస్‌కు తురుపుముక్కగా పనికి వస్తారన్నది ఎన్నికల ప్రచారం, సరళి, ఫలితాలను బట్టి తేటతెల్లం కానుంది. కర్నాటకలో కాంగ్రెస్‌కు ఇప్పుడు ప్రియాంక రాకతో ఆ కొరత మాత్ర తీరుతుంది. ఆమె ప్రచార సరళి ఎలా ఉన్నా అక్కడ అధికారం వస్తే ప్రియాంకకు ప్రాధాన్యం పెరుగుతుంది. అలాగే రాహుల్ కన్నా ఆమె నేరుగా ప్రజల్లోకి వెళ్లే అవకాశం ఉంది.తెలంగాణలో రానున్న ఎన్నికల్లో ప్రియాంకకు ప్రాధాన్యం పెరగనుంది.

**నోట్: సాంకేతిక కారణాల వల్ల ఈ రోజు నేటి కథ ప్రచురించడం లేదు...**

# సమగ్ర వికాసానికి పాఠ్యాంశాలే పునాది

సమర్థ మానవ వనరుల నిర్మాణానికి విద్య అత్యంత కీలకమైనది. విద్యార్జనకు కేంద్ర బిందువు పాఠశాల. ఇక్కడ అభ్యసించే పాఠ్య, సహ పాఠ్యాంశాలు విద్యార్థి మానసిక, శారీరక అభివృద్ధికి ఎంతగానో తోడ్పడతాయి. పాఠశాల విద్య గుణాత్మక మెరుగుదలకు దోహదారి కావాలన్నదే ఎన్‌సిఇ ఆర్‌టి ఏర్పాటు వెనుక ప్రధాన లక్ష్యం. ఇది దేశ వ్యాప్తంగా పాఠ్యపుస్తకాల ప్రచురణ, వినూత్న విద్యా పద్ధతుల అభివృద్ధి, ఉపాధ్యాయుల శిక్షణ తదితర బాధ్యతలను నిర్వహిస్తుంటుంది. రాష్ట్ర



స్థాయిలో ఎస్‌సిఇఆర్‌టి ఈ బాధ్యతలు నిర్వహిస్తుంది. ఇటీవల నూతన జాతీయ విద్యా విధానం (ఎన్‌ఇపి) ప్రకారం నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్‌అండ్ ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌టి) చేపడుతున్న పాఠ్యాంశాల సవరణ తీవ్ర వివాదాస్పదమవుతున్నది. కేంద్ర ప్రభుత్వం చరిత్రను, వాస్తవాలను మార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నదనే విమర్శలు కూడా వస్తున్నాయి. పుస్తకాల్లో గత ఏడాది ఎన్‌సిఇఆర్‌టి ప్రకటించిన 'పాఠ్యాంశాల హేతుబద్ధీకరణ' పేరిట పలు తరగతులకు చెందిన ముఖ్యమైన అంశాలను తొలగించడమే దీనికి నిదర్శనం.

దీంతో ప్రభుత్వాల సంకుచిత విధానాలు పాఠ్యాంశంలోకి చొరబడుతున్నాయానే అనుమా నం కలుగుతున్నది. దేశంలో మత పరిస్థితులపై గాంధీజీ మృతి ప్రభావం, హిందూ- ముస్లిం ఐక్యతకు గాంధీ చేసిన కృషి, అది హిందూ అతివాదులకు నచ్చకపోవడం, గాంధీజీ హత్యకు గురైన సందర్భంలో ఆర్‌ఎస్‌ఎస్‌పై కొంత కాలం పాటు విధించిన నిషేధం వంటి అంశాలను 12వ తరగతి పొలిటికల్ సైన్స్ పుస్తకాల నుంచి మాయం అయ్యాయని నిపుణులు పేర్కొంటున్నారు. వాస్తవంగా గాంధీజీ మన మధ్య ప్రస్తుతం లేకున్నా ఆయన ఆచరించిన, ప్రబోధించిన సత్యం, అహింస, సహనం వంటి సూత్రాలు కొంత వరకు విద్యార్థి మూర్తిమత్వాన్ని ప్రభావితం చేస్తున్నాయి. అదే విధంగా మొఘల్ సామ్రాజ్యం అధ్యాయాలను ఎన్‌సిఇఆర్‌టి తొలగించింది. 12వ తరగతి చరిత్ర పుస్తకంలో థీమ్స్ ఆఫ్ ఇండియన్ హిస్టరీ పార్ట్- 2లో 'కింగ్ అండ్ క్రానికల్స్ : ది మొఘల్ కోర్ట్ చాప్టర్లను ఉపసంహరించారు.

11వ తరగతి సోషియాలజీ పుస్తకంలో 'అండర్‌స్టాండింగ్ సొసైటీ'లో మతం, వర్గం, జాతులు ప్రజలను ఏ విధంగా విడదీస్తాయి? అనే దానికి గుజరాత్ అల్లర్లను ఉదాహరణగా చూపిన పెరాగ్రాఫ్‌ను తొలగించారు. ఎమర్జెన్సీ, ప్రచ్ఛన్న యుద్ధం, నక్సలైట్ ఉద్యమం తొలగించారు. 2002 మత హింసకు సంబంధించిన అంశాలను కూడా తీసేశారు. ఇలాంటి చర్యల వలన భావిబాలల్లో దేశ సమైక్యత, లౌకిక స్ఫూర్తి కొరవడి సంకుచిత భావజాలం అభివృద్ధి చెందనుంది.


ఇప్పటికే నూతన విద్యా విధానం- 2020పై పలు విమర్శలు ఉన్నాయి. ఇందులో భాగంగా ఇటీవల చరిత్ర, రాజనీతి, సామాజిక శాస్త్రాల పాఠ్యపుస్తకాల్లో తలపెడుతున్న మార్పులు చేర్పులు విద్యావేత్తలను నిర్ఘాంతపరుస్తున్నాయి. మరో వైపు చిన్నారుల్లో తార్కిక ఆలోచనలకు కేంద్ర బిందువైన డార్విన్ సిద్ధాంతం తొలగించడం విజ్ఞాన శాస్త్రాన్ని అపహాస్యం చేయడమేనని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఎన్‌సిఇఆర్‌టి పదవ తరగతి సిలబస్ నుంచి డార్విన్ జీవ పరిణామాల క్రమం, పునరుత్పత్తి పాఠ్యాంశాల తొలగించడం మరో వివాదంగా మారింది.

ఇందుకు అభ్యంతరం తెలుపుతూ పలువురు శాస్త్రవేత్తలు, సైన్స్ అధ్యాపకులు, మేధావులు ప్రభుత్వానికి బహిరంగ లేఖ రాశారు. శాస్త్రీయ దృక్పథం అలవరచుకోవడానికి డార్విన్ సిద్ధాంతం ఎంతో ఉపకరిస్తుందని, అందువల్ల దీన్ని సెకండరీ స్థాయి పుస్తకాల్లో ఉంచాలని శాస్త్రవేత్తలు కోరారు. డార్విన్ పరిణామక్రమాన్ని తొలగిస్తే భావి మస్తిష్కాలకు జీవుల పుట్టుక, ఆవిర్భావం గురించి ఏమి చెప్పాలనేది ఇప్పుడు ప్రధానమైన ప్రశ్న. దీనికి సైతం దైవత్వం, ఆధ్యాత్మికతతో ముడి పెడతారేమోనని అనుమానం పలువురిలో రేకెత్తుతున్నది. శాస్త్రీయ పరిష్కారాన్ని చూపిన ఈ సిద్ధాంతం జీవశాస్త్రంలో నూతన దృక్కోణాన్ని చూపింది. తొలగింపుపై ప్రభుత్వం పున రాలోచించాల్సిన అవసరం ఉందంటున్నారు. చరిత్ర ద్వారా భవిష్యత్తును నిర్మించుకుంటారు. మానవాళి బంగారు భవిష్యత్తుకు దారి చూపేది విజ్ఞానశాస్త్రం. ఈ నేపథ్యంలో ఎన్‌సిఇఆర్‌టి పాఠ్యాంశాల హేతుబద్ధీకరణ పేరుతో పాఠ్యపుస్తకాల్లో ఇష్టారీతన మార్పులు భావితరాన్ని అంధకారం వైపు నెట్టుతుంది. పునాదులు లేని నవతరం తయారవుతుందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. మన దేశంలో విద్య ఉమ్మడి జాబితాలో ఉంది. విద్యా వ్యవస్థలో జాతీయ స్థాయిలో చోటు చేసుకున్న మార్పులు రాష్ట్రాలలో కూడా ప్రభా వితం చేయనున్నాయి. ఇప్పటికే జాతీయ విద్య విధానం అమలుకు పలు రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. ఈ తరుణంలో ఇలాంటి సహేతుకం కానీ మార్పులు విద్యార్థుల, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులలో గందరగోళాన్ని సృష్టిస్తున్నా యి. సిబిఎస్ఇ అనుబంధ పాఠశాలలో దేశ వ్యాప్తంగా కోట్లాదిమంది విద్యార్థులు ఎన్‌సిఇఆర్‌టి పాఠ్యపుస్తకాలు అభ్యసిస్తున్నారు. వీరంతా సంకుచిత భావజాలాల్లో కూరుకుపోయే ప్రమాదం ఉంది.కావున లౌకిక ప్రజాస్వామ్య దేశంలో పాఠ్యాంశాల మార్పులు, చేర్పులో పక్షపాత ధోరణి వీడాలి. విద్యార్థి సంఘాలు, పౌర సమాజం భాగస్వామ్యంతో చర్చించి సమాజ అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాల ప్రక్షాళన చేయడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి. జాతీయ విద్యా విధానం- 1986 భారత స్వాతంత్ర పోరాట చరిత్రను విద్యార్థులకు తెలియజేయాలని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కొనసాగించాలని, భారతీయ సంస్కృతి వారసత్వాన్ని విద్యార్థులు గ్రహించాలని, సాంఘిక దురాచారాలను నిర్మూలించి, శాస్త్రీయ దృక్పథాన్ని విద్యార్థులలో పెంపొందించాలని పేర్కొన్నది. తద్వారా జాతీయ సమైక్యతకు బాల్య దశలోని పునాది పడుతుంది.

# బహుముఖ ప్రజ్ఞులు సర్దేశాయి తిరుమల రావు

## మే 11... సర్దేశాయి వర్ధంతి

ఒకవైపు నిరంతర పరిశోధనలు, మరోవైపు సాహిత్య రంగంలో విశేష కృషి, పరిశోధనల ద్వారా పేటెంటు హక్కులు పొందడం, నిరంతర రచనా వ్యాసంగం, అనితర సాధ్యమైన ప్రతిభ ఒక్కరికే సొంతం. అవి సాధించిన వాడు తెలుగు వాడు కావడం గర్వకారణం. ఆయనే అచ్చ తెలుగు వారైన సర్దేశాయి తిరుమల రావు. ఆయన జీవితం పలు ప్రత్యేకతల సమాహారం. 1954లో తైల సాంకేతిక పరిశోధనా సంస్థలో కెమిస్టుగా కెరీర్ ను ప్రారంభించి, 1983 జూలై 31న డైరెక్టర్ గా పదవీ విరమణ చేసేంత వరకూ సర్దేశాయి తిరుమలరావు ఒక్కరోజు కూడా సెలవు తీసుకోక పోవడం గమనార్హం. ఆయన పేరిట తైలసాంకేతిక రంగంలో పదకొండు పేటెంట్లు ఉండడం విశేషం. సంస్థ కేంద్ర ప్రభుత్వం యేటా ఉత్తమ పరిశోధనా సంస్థలకు ఇచ్చే బహుమతులలో ఐదు సార్లు బంగారు పతకాన్ని, పది సార్లు రజత కాంస్య పతకాలను



గెలుచు కోవడం సామాన్య మైన విషయమేమీ కాదు. జాతీయ, విదేశీయ పత్రికలలో తైల సాంకేతికత మీద ఐదు వందలకు పైగా పరిశోధనా, సిద్ధాంత వ్యాసాలు వ్రాయడం ఆయనకే సుసాధ్యమైంది.

సర్దేశాయి తిరుమల రావు ( నవంబర్ 28, 1928 – మే 11, 1994) వృత్తిరీత్యా తైల పరిశోధనా శాస్త్రవేత్త. ప్రవృత్తిరీత్యా సాహితీ విమర్శకుడు. ఆజన్మ బ్రహ్మచారి.

కర్నూలు జిల్లా జోహారా పురంలో పేద మధ్య బ్రాహ్మణ కుటుంబంలో కృష్ణవేణమ్మ, నరసింగరావు దంపతులకు 1928, నవంబర్ 28న జన్మించారు. అయన పూర్వీకుడు వెంకన్న పంతులు ఆదోని నవాబు దగ్గర మంత్రిగా పనిచేసి మంత్రాలయంలో రాఘవేంద్ర మఠం స్థాపనకు తోడ్పడిన వారు. ఆదోని, అనంతపురం లలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో, అనంతపురం దత్త మండల కళాశాల, తరువాతి కాలంలో గవర్నమెంట్ ఆర్ట్స్ కళాశాలలో చదివారు. 1954లో రాజస్థాన్ రాష్ట్రం పిలానికి చెందిన బిర్లా ఇన్స్టిట్యూట్‌నుండి ఎం.ఎస్.సి. కెమిస్ట్రీ ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడయ్యారు. 1954లో తైల సాంకేతిక పరిశోధనా సంస్థలో కెమిస్టుగా కెరీర్ ను ప్రారంభించి, 1983 జూలై 31న డైరెక్టర్ గా పదవీ విరమణ గావించారు.

ఇదిలా ఉంటే ఆయన చేసిన సాహిత్య సేవ ఎనలేనిది. ప్రతి రచననూ విమర్శనాత్మక దృష్టితో చూసే వాడు. కన్యాశుల్క నాటక కళ, సాహిత్య తత్త్వము – శివభారత దర్శనము అనే పుస్తకాలను రాశారు. మాలపల్లి మీద రచన పూర్తి చేయకుండానే ఆయన 11, 1994లో కన్నుమూశారు. ఆయన విమర్శకు గుర్తింపుగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం 1989లో తిక్కవరపు రామిరెడ్డి స్మారక పురస్కారాన్ని ఇచ్చింది. అయన సాహిత్య కృషిని గుర్తించి శ్రీకృష్ణ దేవరాయ విశ్వ విద్యాలయం 1989లో గౌరవ డాక్టరేట్ (డి.లిట్) ప్రదానం చేసింది. విమర్శలు మాత్రమే కాకుండా సృజనాత్మక రచనలు కొన్ని చేశారు. వాటిలో 'పద్మావతీ చరణచారణ చక్రవర్తి', 'పగచిచ్చు' అనే నాటికలు, 'భూసూక్తము' అనే కథా ఉన్నాయి. అయన విషయ పరిజ్ఞానానికి, విమర్శనాదృష్టికి, అభిరుచికి అద్దం పట్టే కొన్ని చర్చలు ఇలా ఉన్నాయి.

అంతేగాక భారతి, ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ, ది హిందు, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, బ్లిట్జ్,సైన్స్‌టుడే మొదలైన పత్రికలలో సాహిత్య, సాహిత్యేతర అంశాలపై ఎన్నో వ్యాసాలు, ఉత్తరాలు వ్రాశారు. చర్చలు చేశారు. అసలు పేరుతో పాటుగా 'తి', 'నిశ్శంకతిమ్మణ్ణ', 'పైథోగొరస్' మొదలైన తొమ్మిది కలంపేర్లతో రచనలు చేశారు.

భారత,రామాయణ,భాగవతముల ఆద్యంతముల ఆంతర్యముబీ తిక్కన స్త్రీపర్వములోని ఛందో వైవిధ్యములోని ఆంతర్యముబీ వేద వ్యాసుడు బ్రాహ్మణేతరుడా?

కన్యాశుల్కంలో అసభ్యత ఉన్నదా?బీ హిమలేహ్యం – శేషేంద్ర జాలంబీ మినీకవిత – మాక్సీ వ్యాఖ్యబీ తెలుగు మీద కన్నడ ప్రభావ మెంత? మాలపల్లి పై ఈస్టలిన్ ప్రభావం కలదా? లాంటి వ్యాసాలను వివిధ పత్రికలలో ప్రచురించారు.

తెలుగు విశ్వ విద్యాలయం రాచపాళెం చంద్రశేఖరరెడ్డి సంపాదకత్వంలో సర్దేశాయి తిరుమలరావు విమర్శ వ్యాసాలను విమర్శ – ప్రతివిమర్శ పేరుతో ప్రకటించింది. 1965 ప్రాంతం నుండి 1994లో కన్నుమూసేంత వరకూ భారతి, ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ, ది హిందు, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికలలో రాసిన వ్యాసాలను, లేఖలను, సాహితీ విమర్శలను సేకరించి జ్ఞానసింధు సర్దేశాయి తిరుమలరావు అనే పుస్తకంగా తీసుకొచ్చారు.



–ఆర్కె సంగనభట్ల
9440595494

# చరిత్ర పుస్తకాల్లో మార్పులు!


ఆరవ తరగతి నుంచి పన్నెండవ తరగతి వరకు ఎన్‌సిఇఆర్‌టి ప్రచురించిన భారత చరిత్ర పాఠ్యాంశాల్లో కొన్ని భాగాల తొలగింపు అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. చరిత్ర పాఠ్య పుస్తకాల్లో ముఖ్యమైన కొన్ని చారిత్రక సంఘటనలను, భాగాలను తొలగించడం పైన జరిగిన చర్చలో ధర్మాగ్రహం వ్యక్తమైంది. ప్రస్తుత విద్యా విధానంలో ఒక వైరి భావాన్ని ఎదుర్కోవలసి వస్తోంది. ఈ వివాదంలోని మూడు కోణాల గురించి వ్యాఖ్యానించ దలుచుకున్నాను. విద్యకు పాఠ్య పుస్తకాలు ఎందుకు కీలకంబీ భారత చరిత్ర పాఠ్యపుస్తకాల్లో తొలుత ఉన్న ధోరణిని ఏకపక్షంగా ఎందుకు తొలగించారుబీ ఇలా చేయడం వల్ల ఏం ప్రయోజనం.

పాఠ్య పుస్తకాలు కనీసం మూడు పనులు చేస్తాయి. ఒక అంశానికి సంబంధించిన మౌలిక సమాచారాన్ని ఒకే దగ్గరకు తీసుకొస్తాయి. అక్కడి నుంచి వాటి ప్రాధాన్యత ప్రకారం స్థాయి లేర్పడతాయి. కింది తరగతుల్లో తేలికగా ఉండి, పై తరగతులకు వెళ్ళిన కొద్దీ వాటి స్థాయి పెరుగుతుంది.

దీన్ని పునరావృతంగా భావించనవసరం లేదు. చరిత్రను ఈ రెండు దశల్లో ఉన్న తేడాను ఎలా చూస్తారో పరిశీలిద్దాం. ఆయా అంశాల్లో విద్యార్థులు తమ జ్ఞానాన్ని పెంచుకోవడానికి వారు ప్రశ్నించేలా మంచి పాఠ్య పుస్త కాలు ప్రోత్సహిస్తాయి. జ్ఞానాన్ని పెంచుకోవడానికి ప్రశ్నలు వేయడం, ఏ అంశంలోనైనాసరే ఏ ప్రశ్నలున్నాయో అన్వేషించడం అవసరం. విద్య అనేది ఆదర్శంగా ప్రోత్సహించ డానికే ఉన్నది. ఉపాధ్యాయుడు ఒక అంశాన్ని బోధించడానికి, మన సమాజంలో, సంస్కృతిలో ఆ అంశం ప్రాముఖ్యత ఏమిటో వివరించడానికి పాఠ్య పుస్తకం తోడ్పడుతుంది. జెస్యూట్ (రోమన్ క్యాథలిక్ ప్రచార కులు), ఆర్ఎస్ఎస్ వంటి సంస్థల సభ్యులుగా తయారయ్యే పౌరులకు ఏం చెప్పాలి, ఎలా చెప్పాలనేది చాలా ముఖ్యం. పాఠ్య పుస్తకాలు చాలా ముఖ్యమైనవిగా పరిగణించాలి. ఎన్‌సిఇఆర్‌టి ఒకటి, రెండు సెట్ల పుస్తకాలు రాసినప్పుడు అలాంటి దృష్టిని కల్పిస్తుంది. పాఠ్యపుస్తకాల్లో కోత విధించి, తొలగించేస్తే ఆ పుస్తకాల ప్రాథమిక లక్ష్యం విద్య కాదని అర్థమైపోతుంది. కోత విధించగా మిగిలిన పాఠ్యాంశాలను బోధించేటప్పుడు ఏ రకంగానూ ప్రశ్నించడానికి వీలు లేకుండా పౌరులను తయారు చేస్తాయి. విద్యను కేవలం అకారాధిక క్రమంలో నేర్చుకోవడం, ప్రాథమికంగా చదువుకోవడం కాదు. ఉన్నదానికి అతీతంగా ఆలోచించేలా ప్రోత్సహించాలి. ఇప్పుడు చేస్తున్న ఆర్థిక కేటాయింపులకు మరికొంత పెంచాలి. మనం నివసించే ప్రపంచాన్ని అర్థం చేసుకునేలా ప్రశ్నించడానికి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలి. ఈ క్రమంలో చరిత్ర కీలక పాత్రను నిర్వహి స్తుంది. కొనసాగుతున్న సంఘటనలపై చరిత్ర ఆధారపడి ఉంటుంది. దానిలో చాలా భాగాన్ని తొలగించడం వల్ల ఉపాధ్యాయుల్లో, విద్యార్థుల్లో గందరగోళం నెలకొంటుంది. మధ్య యుగాలలో ఉన్న "ముస్లింల చరిత్ర"ను మిన హాయించి, ప్రాచీన కాలం నుంచి క్రీస్తు తరువాత రెండవ సహస్రాబ్దిలోకి ఎగిరి గంతేస్తే అంతులేని గందరగోళం ఏర్పడుతుంది. సంఘటనల ప్రభావాన్ని చర్చించేటప్పుడు మధ్యలో ఉన్న ఖాళీలు అడ్డుపడతాయి.

వివిధ చర్యల మధ్య ఉన్న సంబంధాలను చర్చించడానికి చేసిన తొలగింపులు కీలకమైన చర్చను రద్దు చేస్తుంది. హంతకుడి ప్రస్తావన లేకుండా గాంధీజీ హత్య గురించి, హంతకుడి ఉద్దేశం ఏమిటి, ఈ సంఘటన జరిగిన తరువాత రాజకీయ పరిణామాలేమిటన్న విషయం నిజంగా ఎవరైనా చర్చించగలరా? తారీకులను పేర్కొంటూ సంఘటనలను గుదిగుచ్చడం చరిత్రకాదు. ఒక సంఘ టనను చారిత్రకంగా అర్థం చేసుకోవడానికి దాని సంద ర్భాన్ని చర్చించడం చాలా కీలకం. ఒక ప్రత్యేకమైన సందర్భంలో ఒక ప్రత్యేకమైన మతస్థులే ధ్యేయంగా ఇంత పెద్ద సంఖ్యలో ఎందుకు హత్యలు చేశారన్న దానిపై చర్చించేటప్పుడు ఇది అన్వయమవుతుంది. గుజరాత్‌లో 2002లో జరిగిన మారణ కాండను ఎన్‌సిఇఆర్‌టి మినహాయించినట్టు పాఠ్య పుస్తకాల్లో కొన్ని భాగాలను తొలగించడం ద్వారా అలాంటి చర్యలను ఖాళీగా వదలలేము. ఇలాంటి సంఘటనలు సామాజిక జ్ఞాపకాల్లో, ప్రజల్లోను, నిశ్శబ్దంగానైనా సజీవంగా ఉంటాయి. అవి ఇతర పుస్తకాల్లో చర్చనీయాంశమై మర్చిపోలేనివవుతాయి. అది రాజకీయ ఖైదీల జైలు (రష్యాలో) గులగ్‌లా తయారవుతుంది.

అఖిల భారత స్థాయిలో పాఠ్య పుస్తకాల్లో ఎన్‌సిఇఆర్‌టి తీసుకొచ్చిన మార్పుల ప్రకటనలో గందరగోళం చోటు చేసుకుంది. ఇందులో రెండు విషయాలు ఇమిడి ఉన్నాయి. అయోమయంలో ఉండిపోయిన వారి ప్రయోజనం ఏమిటో



స్పష్టంగా లేదు. వాళ్ళు చెప్పే 'హేతుబద్ధీకరణ' అర్థం ఏమి టనేది మొదటిది. పాఠశాల పాఠ్య పుస్తకాల్లో ముఖ్యంగా పదకొండు, పన్నెండవ తరగతి పాఠ్య పుస్తకాల్లో వాక్యాలు, భాగాలు, చాప్టర్లు తొలగించడాన్ని ఎలా సమర్థించుకుం టారన్నది రెండవది. గాంధీజీని ఒక బ్రాహ్మణుడు హత్య చేశాడన్న విషయం తొలగించడం అనేది కరోనా కాలంలో చదువుల భారాన్ని తొలగించడానికి ఎలా ఉపయోగపడు తుంది? తెలివి గల 12వ తరగతి విద్యార్థులకైనా చరిత్ర పాఠాలు చెక్కు చెదరకుండా అట్టిపెట్టి ఉండవలసింది. తార్కికంగా, హేతుబద్ధంగా ఈ పనిచేయలేదని స్పష్ట మవుతోంది.

పాఠ్యాంశాల్లో మార్పులు చేయడానికి కరోనా కారణం కాదని స్పష్టమవుతోంది. ఆ సిద్ధాంతంతోనే చరిత్ర పాఠాలు చెప్పాలనే పట్టుదలతో, వాటిని అదుపులో పెట్టుకోవాలనే తమ సిద్ధాంతానికి తగినట్టుగా మార్పులు చేశారు. ఆ పేరాలు, వాక్యాలు ఎందుకు తొలగించవలసి వచ్చిందో హేతుబద్ధంగా వివరించడం ద్వారా తొలగింపులకు న్యాయం చేకూర్చవచ్చు. తొలగించినవి గమనిస్తే ఉద్దేశపూర్వకంగా చేసినట్టు స్పష్టమవుతోంది. చాలా మంది లేవనెత్తిన ప్రశ్నలకు ఎన్‌సిఇఆర్‌టి నుంచి తగిన సమాధానం లేదు. అనుమానం లేదు, వాళ్ళ పథకం సుస్పష్టం. వారి బృంద నిపుణులే రాసి ఎన్‌సిఇఆర్‌టి మూడవ సెట్‌ను అచ్చు వేస్తారు. గతంలో జరిగిన ఏదైనా సంఘటనను పన్నెండవ తరగతి చరిత్ర పాఠ్యపుస్తకంలో ప్రస్తావనకు వస్తే కేవలం ఏ విషయం పేర్కొన్నారన్న దానికి పరిమితం కాకుండా ఆ సంఘటన ఎప్పుడు జరిగింది, ఏం జరిగింది, ఎలా జరిగింది, ఎందుకు జరిగిందనేది కూడా చర్చించాలి. క్రీ.శ. 600 1800 మధ్య, 600 సంవత్సరాల మధ్యయుగాల చరిత్రలో తగ్గించేసింది కేవలం 300 సంవత్సరాల చరిత్ర కాదు. చరిత్రలో అది ప్రధాన భాగం. దీర్ఘ కాల చరిత్రలో ముఖ్యమైన సంఘటనలను ఎంపిక చేసుకుని, చర్చించి, దానికి తక్కువ ప్రాధాన్యత ఇచ్చి, స్థలాన్ని తగ్గించేశారు. మరొక రకంగా చెప్పాలంటే ఏవైతే ఆలోచింప చేసేవో అలాంటి చెప్పుకోదగ్గ సంఘటనలనే తీసేశారు. పేజీలను, చాప్టర్లను తగ్గించడాన్ని తెలివి తక్కువదిగా అభివర్ణిస్తున్నారు. తొలగించడానికి ఎన్‌సిఇఆర్‌టి వివరించే కారణాలు ఆమోదింప చేసేలా లేవు. పాఠ్యప్రణాళికలో చరిత్ర ప్రమాణాలను పెంచేలా వారి ఉద్దేశం లేదు. పాఠ్యాంశాల్లో భాగాల తొలగింపు ఎలా ఉందంటే వారు ఎంపిక చేసిన చరిత్రలో వారు చెప్పేవే చదవాలనేట్టుగా ఉంది.

మరొక గందరగోళం కూడా అంటిపెట్టుకుని ఉంది. ఎన్‌సిఇఆర్‌టి పాఠ్య పుస్తకాలను తొలుత రొమిల్లా థాపర్, అర్జున్ దేవ్, ఆర్.ఎస్.శర్మ, సతీష్ చందర్, బిపిన్ చంద్ర 196070 మధ్య రాశారు. మొరార్జీ దేశాయ్ ప్రధానిగా ఉన్నప్పుడు ఈ పుస్తకాలను నిషేధించాలని భావించారు కానీ, ఆ పని చేయడానికి ముందే ఆయన ప్రభుత్వం పడి పోయింది. బిజెపి ప్రభుత్వం విధించిన కొన్ని నిబంధనల్లో ఈ చరిత్రకారులను అంగీకరించలేదు. వీరు మార్క్సిస్టులు, వామపక్షవాదులని, చరిత్రను వక్రీకరించారని ఆరోపిస్తూ ఒత్తిడి చేశారు. అందరూ నవ్వుకునేలా ఊహాజనితమైన వాటితో చరిత్రను రచించదలుచుకున్నారు. నూతన చరిత్ర పుస్తకాల రచనకు 1999లో బిజెపి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

సంఘ్ పరివార్ రాజకీయాలకు అనుకూలంగా చరిత్ర రచనకు కొంత మంది చరిత్రకారులు సిద్ధమయ్యారు. బిజెపి ప్రభుత్వం 2004లో అధికారానికి రాకపోవడంతో ఇది అమలు కాలేదు. కాంగ్రెస్ నాయకత్వంలోని యుపిఎ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చాక, అప్పుడున్న పాఠ్య గ్రంథాలు 40 ఏళ్ళ క్రితం నాటివని, వాటిని తిరిగి రాయించాలని నిర్ణయించింది. కొత్త పాఠ్య పుస్తకాల్లో రెండవ సెట్‌ను చరిత్రకారులు రాశారు. వీరు గతంలో ఎన్‌సిఇఆర్‌టికి రాయలేదు. కొత్త దృక్పథంతో రాసిన వీరిని వృత్తిపరమైన చరిత్రకారులు ఎంపిక చేశారు. వారిపైన మార్క్సిస్టులు అని ముద్ర వేయలేదు. వీరు రాసిన చరిత్ర రెండవ సెట్ కూడా ప్రస్తుత ప్రభుత్వం ఆమోదించలేదు సరికదా, ప్రస్తుత ప్రభుత్వం ఆమోదించని ఈ చరిత్రకా రులపైన దాడి మొదలు పెట్టారు. ఈ చరిత్ర కారులు రాసిన పుస్తకాలు రెండు దశాబ్దాలుగా మూలన పడేసి ఉన్నాయి.రెండవ సెట్ రచయితల పేర్లు తెలియకపోయిన ప్పటికీ, తొలి రచయితలు కూడా ఈ వ్యతిరేక ప్రచారానికి గురవ్వాల్సి వచ్చింది. ప్రభుత్వాలు మారడం, పాఠ్య పుస్తకాలు మారడం మధ్య ఉన్న సంబంధంపైన అనేక చలోక్తులు పుట్టుకొచ్చాయి. ప్రభుత్వం మారితే పాఠ్య పుస్తకాలు కూడా మారిపోతాయి. పాఠ్య పుస్తకాల రచనా విభాగం అనేది ప్రభుత్వ ఆధీనంలో ఉండకూడదని, సంబంధిత విభాగంలోని ప్రసిద్ధ నిపుణుల చేతిలో ఉండాలని మాలో కొందరు యుపిఎ ప్రభుత్వానికి 2005లో గట్టిగా లేఖ రాశారు. పాఠ్యపుస్తకాల రచనకు ప్రసిద్ధమైన నిపుణులను ఎంపిక చేయాలని కోరారు. ఈ రోజు ఎంపిక చేసిన నిపుణుల కంటే గతంలో ఎంపిక చేసిన నిపుణులు తమ తమ విభాగాల్లో చాలా ప్రసిద్ధులు. వివిధ విభాగాల్లో ప్రత్యేక అధ్యయనాలు పెరిగాయి కనుక శిక్షణకు నిపుణుల అవసరం ఎంతైనా ఉంది. ఆయా విభాగాల్లో తగిన విధంగా శిక్షణ పొందని, బోధనా పద్ధతులు తెలియని వారి చేతికి పాఠ్య పుస్తకాల రచనను అప్పగించరాదు. మేం రాసిన లేఖలకు, వాటిని గురించి గుర్తు చేసేవాటికి స్పందన లేదు. ప్రతి ఒక్కటీ యువతరానికి బోధించడం కాకుండా మన చుట్టూ ఉన్న ప్రపంచం గురించి ఎలా ఆలోచించాలి, ఎలా ప్రశ్నించాలో నేర్పించడం ద్వారా వారి మనసులను చూరగొంటాం కనుక మా విజ్ఞప్తిని ఏ రాజకీయ పార్టీ ఆమోదించదు. స్వతం త్రంగా పౌరులు ఆలోచించి, ప్రశ్నించడం నేర్చుకుంటే అధికారంలో ఉన్న వారు సమాధానం చెప్పాల్సి వస్తుంది. ఈ ధోరణిని పూర్తిగా తుడిచిపెట్టేశారు. విద్య కేవలం మత సంబంధమైన ప్రశ్నోత్తరాల గ్రంథం (కాటేచిజం)గా తయారైంది. యువతరం సొంతంగా ప్రశ్నించడాన్ని, ఆలోచించడాన్ని ఇది నేర్పదు.

# ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్యలు

## చెల్లి పాస్ ..అక్క ఫెయిల్‌తో అక్క ఆత్మహత్య - మొత్తం ఇప్పటి వరకు పదిమంది బలవన్మరణం

హైదరాబాద్,మే10(ప్రజా మంటలు): ఇంటర్ ఫలితాలు ఎలా ఉన్నా విద్యార్థులు ధైర్యంగా ఉండాలని అధికారులు, మంత్రులు, నిపుణులు చెప్పిన మాటలు విద్యార్థుల చెవికి ఎక్కడం లేదు. ఇప్పుడు ఫెయిల్ అయినా సప్లిమెంట్ రాసుకోవచ్చన్న ఆలోచన లేకుండా ఆత్మహత్యలతో జీవితాన్నే వదిలేస్తున్నారు. తల్లిదండ్రులు ధైర్యం చెబుతున్నప్పటికీ ఫెయిల్ అయ్యామనే కారణాలతో విద్యార్థులు ప్రాణాలు తీసుకుంటున్నారు. తెలంగాణలో ఇప్పటి వరకూ 9 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకోగా.. తాజాగా హైదరాబాద్‌లోని వనస్థలిపురంలో ఇంటర్ విద్యార్థిని గాయత్రి ఇంట్లో ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. తన చెల్లి ఇంటర్‌లో పాసై తాను ఫెయిలై అయ్యానని తీవ్ర మనస్థాపానికి గురైన గాయత్రి బుధవారం మధ్యాహ్నం ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. చెల్లి, అక్క ఇద్దరూ హస్తినపురంలోని నవీనా కాలేజీలో ఇంటర్ చదివారు. ఇకపోతే జగిత్యాల జిల్లా మేడిపల్లిలో ఒకరు, పటాన్‌చెరులో ఇంకొకరు, హైదరాబాద్‌లో చదువుతున్న గద్వాల్ చెందిన మరో స్టూడెంట్ సూసైడ్ చేసుకున్నారు. సికింద్రాబాద్ నేరేడ్‌మెడ్‌లో ఇంటర్ సెకండ్ ఇయర్ స్టూడెంట్ రేవంత్ కుమార్ ఆత్మహత్య చేసుకున్నాడు. అలాగే హైదరాబాద్‌లో చదువుతున్న ప్రకాశంకు చెందిన మరో విద్యార్థిని, ఖైరతాబాద్‌లో గౌతమ్ కుమార్ సూసైడ్ చేసుకున్నాడు. కొత్తకోటకు చెందిన మరో విద్యార్థిని మార్కులు తక్కువ వచ్చాయని ఇంట్లోనే ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. రంగారెడ్డి జిల్లా మణికొండలో విషాదం చోటు చేసుకుంది. ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి శాంతకుమారి ఆత్మహత్య చేసుకుంది. పరీక్షల్లో ఫెయిల్ అయిందని తీవ్ర మనస్తాపానికి గురైన విద్యార్థి ఐదో అంతస్తు నుండి కిందకి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. వెంటనే కుటుంబసభ్యులు ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ శాంతకుమారి మృతిచెందింది. రాయదుర్గం ప్రభుత్వ కళాశాలలో శాంతకుమారి మొదటి సంవత్సరం చదువుతోంది. ఈ ఘటనపై రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. హైదరాబాద్ సంతోష్ నగర్‌లో మరో ఇంటర్ విద్యార్థిని ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. సంగెం లక్ష్మీబాయి జూనియర్ కళాశాలలో ఎంపీసీ పూర్తిచేసిన జాహ్నవి... ఇంటర్ ఫలితాల్లో ఫెయిల్ అయ్యింది. దీంతో మనస్థాపంతో ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు విద్యార్థిని తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నారు. నగరంలోని ఖైరతాబాద్‌లోని తుమ్మల బస్తీలో ఓ ఇంటర్ విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డారు. నిన్న వెలువడిన ఇంటర్ రెండవ సంవత్సర ఫలితాలలో ఫెయిల్ కావడంతో గౌతమ్ కుమార్ అనే విద్యార్థి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంటర్ రెండోవ సంవత్సరం ఒక సబ్జెక్ట్ ఫెయిల్ కావడంతో మనస్తాపానికి గురై ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. కేసు నమోదు



చేసుకున్న సైఫాబాద్ పోలీసులు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు.

పరీక్షల్లో ఫెయిలైతే మళ్లీ సప్లిమెంటరీ అనేది ఒకటి ఉంటుంది కదా.. కానీ ప్రాణం పోతే సప్లిమెంటరీ ఉండదన్న విషయాన్ని విద్యార్థులు గుర్తించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తమను అల్లారు ముద్దుగా పెంచుకున్న తల్లిదండ్రులు ఒక్కసారిగా తమను కోల్పోతే వారు ఏమవుతారోనని ఒక్కసారైనా ఆలోచించాలి.



## నువ్ ఎంతంటే..నువ్వెంత

### రేగా, పోదెంల మధ్య వాగ్వాదం

భద్రాద్రి కొత్త గూడెం,మే10(ప్రజా మంటలు): జిల్లాలో పినపాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే రేగా కాంతారావు, భద్రాచలం కాంగ్రెస్ ఎమ్మెల్యే పోదేం వీరయ్యకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో తునికి ఆకుల పంపిణీ బోనస్ చెక్కుల పంపిణీలో ఇద్దరి మధ్య వివాదం తలెత్తింది. భద్రాచలంలో తదుపరి గెలవబోయేది తామే అంటూ స్టేజ్ పైన ఎమ్మెల్యే రేగా కాంతారావు ప్రసంగిస్తుండగా భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య అడ్డుకు న్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో పార్టీ ప్రచారం ఏమిటంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టేజ్ పైనే మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ముందే ఇద్దరు నువ్వెంతంటే నువ్వెంతా అంటూ ఒకరి నొకరు దూషించుకున్నారు. పోలీసులు జోక్యం చేసుకోవడంతో వివాదం సద్దుమణిగింది.

## మహిళపై ఎస్సై అనిల్ దాడి..

### చర్య తీసుకోవాలంటూ ఆందోళన

జగిత్యాల,మే10(ప్రజా మంటలు): వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ముందు ఉద్రిక్తత నెలకొంది. ఓ సామాజిక వర్గానికి చెందిన మహిళపై ఎస్సై అనిల్ దాడి చేశాడని స్టేషన్ ముందు నిరసనకు దిగారు ఆమె బంధువులు. ఎస్సై అనిల్ ను వెంటనే సస్పెండ్ చేయాలంటూ బాధితురాలి కుటుంబ సభ్యులు రోడ్డుపై బైఠాయించారు. ఎస్సై అనిల్ పై చర్యలు తీసుకోవాలని బాధితురాలి కుటుంబ సభ్యులు ఎమ్మెల్సీ కవితను కలిసేందుకు బయల్దేరగా వారిని పోలీసులు అడ్డుకున్నారు. అయినా కూడా వారు వెనక్కి తగ్గకుండా ఎమ్మెల్సీ కవితను కలిసి ఫిర్యాదు చేశారు. ఎస్సై అనిల్ పై చర్యలు తీసుకోవాలని బాధితురాలు, ఆమె కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మంగళవారం సాయంత్రం ఎస్సై అనిల్ భార్య కరీంనగర్ నుంచి జగిత్యాలకు బస్సులో వస్తుండగా ఆ మహిళతో గొడవ పడినట్లు సమాచారం. ఈ గొడవే ఆందోళనకు దారి తీసినట్లు తెలుస్తోంది.

## బజరంగ్‌దళ నిషేధం రాష్ట్ర పరిధిలో లేదు

### ఏదైనా కేంద్ర పరిధిలోనే ఉంటుందన్న షెట్టర్

బెంగళూరు,మే10(ప్రజా మంటలు): ఏదైనా సంస్థను నిషేధించే అధికారం కేంద్రానిదే తప్ప రాష్ట్రానిది కాదనికాంగ్రెస్ మేనిఫెస్టోలో బజరంగ్ దళ్‌పై నిషేధ ప్రతిపాదనపై ఆ పార్టీ నేత, కర్ణాటక మాజీ సీఎం జగదీష్ షెట్టర్ సూటి సమాధానమిచ్చారు.



కేంద్ర ప్రభుత్వ నిర్ణయాధికారం మేరకే సంస్థలపై నిషేధం ఉంటుందని, రాష్ట్రాలకు ఆ అధికారం ఉండదనే విషయం గతంలో తాను చాలా సార్లు చెప్పినట్టు షెట్టర్ తెలిపారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ బుధవారంనాడు ఓవైపు జరుగు తుండగా మీడియా అడిగిన ఒక ప్రశ్నకు ఆయన స్పందిస్తూ, అది మరీ అంత చర్చనీయాంశమేమీ కాదని అన్నారు. ఏ సంస్థను నిషేధించాలన్నా అది కేంద్ర ప్రభుత్వ నిర్ణయాధికారం ప్రకారం ఉంటుందని, నిషేధించేది రాష్ట్ర ప్రభుత్వం కాదని చెప్పారు. బీజేపీ మాజీ సీఎంగా ఉన్న ఆయనకు ఆ పార్టీ టిక్కెట్ నిరాకరించింది. దీంతో ఆయన బీజేపీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. హుబ్లి-దార్వాడ్-సెంట్రల్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఆయన పోటీ చేస్తున్నారు. బీజేపీ నుంచి 2012 జూలై 12 నుంచి 2013 మే 13 వరకూ 305 రోజుల పాటు ఆయన కర్ణాటక 15వ ముఖ్యమంత్రిగా పనిచేశారు. కాగా, కాంగ్రెస్ పార్టీ ఇటీవల తన ఎన్నికల మేనిఫెస్టోలో శాంతి విఘాతం కలిగిస్తే బజరంగ్ దళ్‌పై నిషేధానికి వెనుకాడమని తెలిపింది. దీంతో ఈ అంశాన్ని బీజేపీ ప్రచారాస్త్రంగా మలుచుకునే ప్రయత్నం చేసింది.

## బళ్లారిలో కాంగ్రెస్, బిజెపిల ఘర్షణ

### మందకొడిగా సాగుతున్న పోలింగ్

బళ్లారి,మే10(ప్రజా మంటలు): కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల వేళ పలు చోట్ల అధికార పక్షం బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్ నేతలు ఘర్షణలకు దిగారు. ఉద్రికత్తలు జరిగే అవకాశం ఉన్న చోట పోలీసులు బందోబస్తు నిర్వహించారు. బళ్లారిలో బుధ వారం ఉదయం బీజేపీ, కాంగ్రెస్ నేతలు గొడవ పడ్డారు. ఈ గొడవలో కాంగ్రెస్ నేత ఉమేష్ గౌడ్ తలకు గాయమైంది. ఉమేష్ గౌడ్ ఇటీవలే బీజేపీని విడిచి కాంగ్రెస్ లో చేరారు. ఆయన ఓటు వేసేందుకు వెళ్తుండగా ప్రత్యర్థులు దాడికి పాల్పడినట్లు ప్రత్యక్ష సాక్ష్యులు తెలిపారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిదానంగా సాగుతోంది. ఉదయం 11 గంటల వరకు 24 శాతం పోలింగ్ జరిగింది. మొత్తం 224 నియోజకవర్గాల్లో అన్ని పార్టీల నుంచి 2,615 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.వీరిలో 2,430 మంది మేల్ క్యాండిడేట్స్, 184 మంది ఫీమేల్ క్యాండిడేట్స్, ఒకరు థర్డ్ జెండర్ క్యాండిడేట్ ఉన్నారు. రాష్ట్రంలో మొత్తం 5,31,33,054 మంది ఓటర్లు ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 58,545 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది.

## పంటమార్పిడికి సిద్ధం కావాలి

### అధికారుల సూచనలతో సాగుకు దిగాలి

నిజామాబాద,మే10((ప్రజా మంటలు): పంటమార్పిడి విధానంతో పురుగుల ఉధృతి తగ్గడమే కాకుండా భూసార సంరక్షణ, పోషక లోపాల నివారణ జరిగి దిగుబడులు పెరిగే అవకాశం ఉంటుందని వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు చెపారు. ఒకే పంట పండించడంతో ఆ పంట వేర్లు నేలలో వ్యాపించి పోషకాలను గ్రహించడంతో కొన్ని రోజులకు ఆ మట్టి పొరలు నిస్సారమవు తాయన్నారు. రైతులు తమ భూములను భూసార పరీక్షలు చేయించుకుని అందుకు అనుగుణంగా ముందుకు సాగాలన్నారు. పంట మార్పిడి చేయడంతో పొలంలో పురుగులు, ప్రాణాంతక తెగుళ్లు వృద్ధి చెందడానికి ప్రతికూల పరిస్థితులు ఏర్పడతాయి. పంట మార్పిడి చేయడంతో మట్టి సారవంతమవు తుంది. మట్టి ఉత్పాదకత స్థిరంగా కాపాడవచ్చన్నారు. ఎప్పుడూ ఒకే పంటను పండించడంతో పురుగులకు నిరంతరం ఆహారం లభ్యమై వాటి జీవితచక్రం పునరావృతమవుతూ వాటి సంతతి పెరుగుతుంది. దీంతో పంటలకు చీడపీడల బెడద ఎక్కువవుతుంది. ఆ నేలలో వేసే పంటల దిగుబడులు తగ్గిపోతాయి. అందువల్ల వివిధ వేరు వ్యవస్థ కలిగిన పత్తి, కంది వంటి పంటలను మామూలు వేరు వ్యవస్థ గల వరి, వేరుశనగ వంటి పంటలతో మార్పిడి చేయాలి. నీటి వసతి సరిగ్గా లేని ప్రాంతాల్లో ఒక పంటను పూర్తి నీటి వసతితో పండించి, రెండో పంటను వర్షాధారంగా వేసుకుంటే నీటి వినియోగం సమర్థవంతంగా జరుగుతుంది. మిరప, టమాట, వేరుశనగ పంటలను ఆశించే ల్లదెపురుగు నివారణకు జొన్న, వరి, సజ్జ, రాగి పంటలతో మార్పిడి చేయాలన్నారు. ధాన్యం పంటలైన వరిని అశించే కాండం తొలుచు పురుగు, ఆకుమచ్చ తెగులు నివారణకు అపరాలతో పంట మార్పిడి చేయాలి. దీంతో పురుగుల ఉధృతి తగ్గడమే కాకుండా నత్రజని స్థిరీకరించబడి తర్వాత వేసే పంటకు పనికొస్తుందన్నారు. మక్కజొన్నలో ఎర్రకుళ్లు, వడలు తెగులు నివారణకు జొన్నతో పంట మార్పిడి చేయాలి. నేలసారాన్ని కాపాడుకొని చీడపీడలను తగ్గించుకోవడానికి రైతులు తప్పనిసరిగా పంట మార్పిడి విధానాన్ని అవలంబించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

## టెన్త్ ఫలితాల్లో నిర్మల్ అగ్రస్థానం

### అభినందనలు తెలిపిన మంత్రి ఇంద్రకరణ్

### జిల్లాకు గర్వకారణమన్న వేణుగోపాలాచారి

నిర్మల్,మే10(ప్రజా మంటలు): పదో తరగతి ఫలితాల్లో నిర్మల్ జిల్లా విద్యార్థులు తిరుగులేని ప్రతిభను కనబరిచారు. 99 శాతం ఉత్తీర్ణతలో రాష్ట్రంలోనే నిర్మల్ జిల్లా మొదటి స్థానం దక్కించుకున్నది. ఈ నేపథ్యంలో జిల్లాకు చెందిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులను మంత్రి అభినందించారు. ఇదే ఉత్సాహంతో పనిచేసి మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించాలని కొరారు. ఫలితాల్లో జిల్లా వాసులు సత్తా చాటడం గర్వంగా ఉందని మాజీకేంద్రమంత్రి, ఇరిగేషన్ డెవలప్‌మెంట్ చైర్మన్ వేణుగోపాలాచారి అన్నారు. ఇది జిల్లా వాసిగా తనకు ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ప్రభుత్వం విద్యారంగం పై ప్రత్యేక ఫోకస్ పెట్టిందన్నారు. జిల్లా అధికారులకు ఆయన అభినందనలు తెలిపారు. పదో తరగతి పరీక్ష ఫలితాను విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విడుదల చేశారు. ఈ ఫలితాల్లో 86.80 శాతం ఉత్తీర్ణత నమోదయింది. బాలికలు బాలురకంటే 3.85 శాతం అధికంగా ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 88.53 శాతం ఉత్తీర్ణత నమోదు సాధించగా, బాలురు 84.68 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా 99 శాతం ఉత్తీర్ణతతో నిర్మల్ జిల్లా మొదటి స్థానంలో నిలవగా, 59.46 శాతంతో వికారాబాద్ జిల్లా చివరి స్థానంలో నిలిచింది. 2,793 పాఠశాలల్లో 100 శాతం, 25 స్కూళ్లలో సున్నా శాతం ఉత్తీర్ణత నమోదైంది

## ఫలితాల్లో గురుకుల విద్యార్థులు టాప్

### అభినందనలు తెలిపిన మంత్రి కొప్పల ఈశ్వర్

హైదరాబాద్,మే10(ప్రజా మంటలు): పదో తరగతి ఫలితాల్లోనూ గురుకుల విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంపట్ల



సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ హర్షం వ్యక్తంచేశారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి.. గురుకుల విద్యా సంస్థల సిబ్బందికి అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో విద్యారంగం అభివృద్ధికి ఫలితాలే నిదర్శనమని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలే విద్యా రంగం అభివృద్ధికి దొహద పడు తున్నాయని వెల్లడించారు. తెలంగాణ గురుకుల విద్యాలయాలు దేశానికే రోల్ మోడలని వెల్లడించారు. ఇంటర్, పదో తరగతి ఫలితాలపై సంతృప్తి వ్యక్తంచేశారు. ప్రతి పరీక్షల్లోను తెలంగాణ విద్యార్థులదే ప్రతిభ ఉంటుందన్నారు. భవిష్యత్‌లో ఇంత కంటే మెరుగ్గా వందకు వంద శాతం ఫలితాలు వస్తాయని నమ్మకం వ్యక్తంచేశారు. పదో తరగతి ఫలితాల్లో టీఎస్ రెసిడెన్షియల్ స్కూళ్లు 98.25 శాతం ఉత్తీర్ణత సాధించి మొదటి స్థానంలో నిలిచాయి.

## గ్యాస్ సిలిండర్ పేలుడు

### భయంతో పరుగులు తీసిన గృహిణి

హైదరాబాద్,మే10(ప్రజా మంటలు): వంట గ్యాస్ వినియోగించడంలో నిర్లక్ష్యం, భద్రతా ప్రమాణాలపై అవగాహన లోపం,గ్యాస్ లీకేజీలపై ఏమరుపాటు కారణంగా భారీ మూల్యాన్నే చెల్లించుకోవాల్సి వస్తోంది. ప్రధాన ఆయిల్ కంపెనీలు భద్రతా ప్రమాణాలను గాలికి వదిలేయడం, గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు అత్యవసర సేవల నిమిత్తం టెక్నికల్ సిబ్బందిని నియమించుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ఏజెన్సీల వద్ద గ్యాస్ లీకేజీ, ఇతరత్రా వినియోగదారుల కాల్స్ కుప్పలు తెప్పలుగా పెండింగ్‌లో పడిపోతున్నాయి. డెలివరీ బాయ్స్ రిపేరు సిబ్బందిగా అవతారమెత్తి ప్రైవేటు టెక్నీషియన్స్ కంటే అదనంగా సర్వీస్ చార్జీలు వసూలు చేయడం పరిపాటిగా తయారైంది. ఒకవైపు ఆయిల్ కంపెనీల నిర్లక్ష్యం, మరోవైపు వినియోగ దారుల తప్పిదాలు వంటింట్లో విస్ఫోటనాలకు దారి తీస్తున్నాయి. రాజేంద్రనగర్ మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టే షన్ పరిధిలోని దుర్గానగర్‌లో గ్యాస్ సిలెండర్ పేలింది. అస్మతికుమారి అనే మహిళ వంట చేస్తున్న సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో ఇంటి యజమానురాలు బయటకు పరుగులు తీయడంతో పెను ప్రమాదం తప్పింది. పేలుడు ధాటికి ఇంటి గోడలు కూలిపోయాయి. భారీ శబ్దం రావడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భూముల కేటాయింపుపై నిరసన

### తుళ్లూరు వెళ్లకుండా కొలికపూడి అడ్డగింత

అమరావతి,మే10(ప్రజా మంటలు): ఇళ్ల స్థలాల పేరుతో అమరావతి మాస్టర్ ప్లాన్‌ను విధ్వంసం చేసేందుకు జగన్ సర్కార్ పూనుకోవడంపై భూములు ఇచ్చిన రైతులు మండిపడుతున్నారు. ఇందు కోసం ఎలక్ట్రానిక్ సిటీ కోసం, పారిశ్రామిక సంస్థల స్థాపన కోసం లక్షలాది ఉద్యోగాల కల్పన కోసం కేటాయించబడ్డ ప్రాంతాన్ని ఎంపిక చేయడం పట్ల ఆంధ్రప్రదేశ్ పరిరక్షణ సమితి అధ్యక్షుడు కొలికపూడి శ్రీనివాసరావు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నిరసన తెలిపేందుకు కొలికపూడి సిద్ధమయ్యారు. రాజకీయ లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ విధానానికి తుళ్ళూరు శిబిరం వేదికగా నిరసన తెలుపనున్నారు. ఉదయం తుళ్లూరు శిబిరానికి బయలుదేరిన కొలికపూడిన మార్గమధ్యంలో మంతెన ఆశ్రమం వద్ద పోలీసులు అడ్డుకున్నారు. వెనక్కి తిరిగి వెళ్లాలని పోలీసులు చెబుతుండగా.. కొలికపూడి శ్రీనివాసరావు అందుకు ససేమిరా అన్నారు. దీంతో కొలికపూడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయనను తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో ఆ ప్రాంతంలో ఉద్రిక్త

## తెలంగాణ వ్యవసాయం ఆచరణయోగ్యం

### దేశానికి ఇదే ఉత్తమ వ్యవసాయ విధానం

### వ్యవసాయంపై మోడీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

### కాంగ్రెస్, బిజెపిలకు దూరదృష్టి లేదన్న కడియం శ్రీహరి

వరంగల్,మే10(ప్రజా మంటలు): తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలను దేశవ్యాప్తంగా అమలుచేసివుంటు ఇవాళ దేశం ఇంత దౌర్భాగ్య స్థితిలో ఉండేది కాదని, ఎమ్మెల్సీ, మాజీ డిప్యూటి సిఎం కడియం శ్రీహరి అన్నారు. వ్యవసాయరంగానికి ఇస్తున్న ఊతం దేశంలో ఎక్కడా లేదన్నారు. వ్యవసాయం బాగుంటేనే దేశం బాగుంటుందని గుర్తించే రైతుబంధు, ఉచిత్ విద్యుత్ పథకం ప్రవేశ పెట్టారని అన్నారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ పూర్తయితే కోటి ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. వ్యవసాయం బాగుండాలంటే భూములు, నీళ్లు, కరంటు ఉండాలని చెప్తూ.. ఇప్పటికే రికార్డుల ప్రక్షాళన పూర్తయిందని, వ్యవసాయానికి 24గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, దీనికితోడు నుంచి పంట పెట్టుబడి కూడా అందిస్తున్నామని చెప్పారు. దేశంలో ఉన్ననీటిని, విద్యుత్‌ను సక్రమంగా వినియోగించుకోవాలన్న ఆలోచన మోడీ ప్రభుత్వాని కి లేదన్నారు. వారికి దూరదృష్టి లేకపోవడం ప్రజలకు శాపంగా మారిందని బుధవారం నాడిక్కడ అన్నారు. రైతుబంధు పథకాన్ని విమర్శిస్తున్న వారు రైతులను అవహేళన చేస్తున్నారని ఇతర రాష్ట్రాలలో పాలిస్తున్న కాంగ్రెస్, బిజెపిలు ఇలాంటి పథకాలను ఎందుకు అక్కడ ప్రవేశపెట్టడం లేదో తెలపాలని శ్రీహరి ప్రశ్నించారు. ఇక్కడ పర్యటనలకు వచ్చి విమర్శలు చేస్తున్న వారు రాష్ట్రంలోని రైతులు వ్యవసాయాన్ని పండుగలా చేసేందుకు ఏ దేశంలో, ఏ రాష్ట్రంలోని లేని విప్లవ త్మాకమైన పథకాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించారని గుర్తించాలని కడియం అన్నారు. ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన రైతుబంధు పథకాన్ని దమ్ముంటే కాంగ్రెస్,బిజెపి పాలిత రాష్ట్రాల్లో ప్రారంభించాలన్నారు. రైతులపై ప్రేమ ఒలకబోస్తున్నవారు చేసి చూపాలన్నారు. గత పాలకుల హయాంలో వ్యవసాయం దండుగ అన్న రైతులు నేడు వ్యవసాయం పండుగ అనేలా చేసిన సీఎం కేసీఆర్‌కు ప్రతిఒక్క రైతు రుణపడి ఉంటారని అన్నారు. కమీషన్లకు కక్కుర్తి పడి, ఒక ఎకరానికి కూడా నీరు ఇవ్వకుండా లక్ష కోట్లు ఖర్చుపెట్టిన చరిత్ర కాంగ్రెస్‌దే అని విమర్శించారు. రాష్ట్రంలో ని అన్ని వర్గాలకు అన్నిరకాల పథకాలు అమలు చేస్తున్న ఏకైక సిఎం కేసీఆర్ అన్నారు. పేదింట్లో ఆడపిల్ల పుట్టిందంటే, ఆ పిల్ల పెళ్లీడుకు



వచ్చిందంటే తల్లిదండ్రులకు భయం. ఆ పిల్ల పెళ్లి చేయడానికి వారు పడే అవస్థలు స్వయంగా చూసిన వ్యక్తిని తానేనని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి తెలిపారు. పేదింటి కష్టాలు తెలిసిన వ్యక్తి సిఎం కేసిఆర్ ఆడపిల్ల పెళ్లికి మేనమామలాగా లక్షా 116 రూపాయలు ఇస్తున్న గొప్ప సిఎం అని కొనియాడారు. అదేవిధంగా పేదింట్లో గర్భిణీ అయిన తర్వాత కూడా ప్రసవం వరకు పనిచేయకపోతే గడవని పరిస్థితిని గమనించిన సిఎం కేసిఆర్ గర్భిణీ స్త్రీలకు గర్భం దాల్చిన మూడు నెలలు, ప్రసవం తర్వాత మరో మూడు నెలల పాటు నెలకు 2వేల రూపాయల చొప్పున 12వేల రూపాయలు, ఆడపిల్ల పుడితే ప్రత్యేకంగా మరో వెయ్యి రూపాయలు కలిపి 13వేల రూపాయలు ఇస్తున్నారని తెలిపారు. అంతే కాకుండా జాన్సన్ అండ్ జాన్సన్ వంటి గొప్ప కంపెనీ తయారు చేసిన 15 రకాల ఉత్పత్తులతో కేసిఆర్ కిట్ ఇస్తున్నారని చెప్పారు.

ప్రసవం ముందు, తర్వాత డబ్బులు ఇస్తూ, పిల్లలకు, తల్లికి వస్త్రాలు, కేసిఆర్ కిట్ ఇచ్చి అమ్మ ఒడి వాహనంలో ఇంటి దగ్గర దించుతున్న ఏకైక ప్రభుత్వం దేశంలో తెలంగాణ ప్రభుత్వం ఒకటేనని తెలిపారు. సంక్షేమ పథకాల్లో తెలంగాణ ప్రభుత్వం దేశంలో నెంబర్ వన్ స్థానంలో ఉందని శ్రీహరి అన్నారు. 42 లక్షల మందికి ఆసరా పెన్షన్లను ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలోని ప్రతి రైతుకు ప్రభుత్వమే పంట పెట్టుబడి సాయం అందించడం దేశ రైతాంగ చరిత్రలోనే సువర్ణ అధ్యాయమని అన్నారు. ఈ విషయంలో యావత్ దేశానికి తెలంగాణ దిక్సూచిగా నిలిచిందని చెప్పారు.

## వేసవి రద్దీకి అనుగుణంగా ప్రత్యేక రైళ్లు

### పలు మార్గాల్లో నడపనున్న దక్షిణమధ్య రైల్వే

హైదరాబాద్,మే10(ప్రజా మంటలు): రైలు సేవలను విస్తృతం చేయాలన్న ఉద్దేశంతో దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్-



దానాపూర్, సికింద్రాబాద్-దిబ్రూగఢ్ మధ్య 12 ప్రత్యేక రైళ్లను నడపనుంది. 'సికింద్రాబాద్ - దానాపూర్ (07419) రైలు మే 13, 20,27 తేదీలలో నడుస్తుంది. దానాపూర్ - సికింద్రాబాద్ (07420) రైలు మే 15, 22, 29 తేదీలలో నడుస్తుందని ఎస్‌సీఆర్ ఒక ప్రెస్ నోట్ ను విడుదల చేసింది. సికింద్రాబాద్-దిబ్రూగఢ్ (07046) రైలు మే 15, 22, 29 తేదీల్లో నడుస్తుండగా, దిబ్రూగఢ్-సికింద్రాబాద్ (07047) రైలు మే 18, 25, జూన్ 1 తేదీల్లో నడుస్తుంది. సికింద్రాబాద్-దానాపూర్-సికింద్రాబాద్.. ఈ ప్రత్యేక రైలు కాజీపేట, పెద్దపల్లి, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్‌నగర్, బల్హర్షా, నాగ్‌పూర్, ఇటార్సీ, పిపారియా, జబల్‌పూర్, కట్నీ, సత్నా, మాణిక్‌పూర్, ప్రయాగ్‌రాజ్ ఛోకీ, పండిట్, దీనదయాళ్ ఉపాధ్యాయ, బక్సర్ మరియు అరా స్టేషన్లు లలో రెండు సైడ్లలలోనూ ఆగుతాయి. సికింద్రాబాద్-దిబ్రూగఢ్-సికింద్రాబాద్ రైలు నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, దువ్వాడ, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, పలాస, బ్రహ్మపూర్, ఖుర్దా రోడ్, భువనేశ్వర్, ఖుర్దా రోడ్, భువనేశ్వర్, చౌత్ భువనేశ్వర్, చట్ట్ భువనేశ్వర్, చౌత్ భువనేశ్వర్, సత్తెనపల్లి, దంకుని, బర్ధమాన్, రాంపూర్ హాట్, మాల్దా టౌన్, కిషన్‌గంజ్, న్యూ జల్పాయిగురి, జపైగురి రోడ్, న్యూ కూచ్ బెహార్, న్యూ అలీపుర్‌దువార్, కోక్రాఝర్, న్యూ బొంగైగావ్, గోల్‌పారా, గౌహతి, జాగి రోడ్, హోజై, లుమ్‌డింగ్ ఏని, ఫ్ఫుర్కటింగ్ ఏఔ, ఎఫ్‌ఫుర్‌కటింగ్ ఏ మరైని, సిమలుగురి, నహర్కటియా, న్యూ టిన్సుకియా స్టేషన్లలో రెండు వైపులా ఆగుతుంది.

## రైల్వే స్టేషన్ ఏర్పాటుపై కేంద్ర మంత్రి సానుకూల స్పందన

రాంగోపాల్ పేట్ డివిజన్ మే 10 (ప్రజా మంటలు) : బుదవారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి టైం తీసుకొని త్వరగా రైల్వే స్టేషన్ ఏర్పాటుకు సహాయం చేసేలా రైల్వే జనరల్ మేనేజర్ ను కలిసి మల్లికార్జున స్వామివారి ప్రసాదం మరి ఆశీర్వచనం తో కూడిన కృతజ్ఞత తెలపిన రాంగోపాల్ పేట్ కార్పొరేటర్ మరియు సభ్యులు.

ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ....

త్వరలోనే రైల్వే స్టేషన్ ఏర్పాటుకు ఫౌండేషన్ స్టోన్ వేయిస్తామని దానికి నేను స్వయంగా హాజరవుతానని కిషన్ రెడ్డి తెలిపారు.





పిలవగానే రైల్వే స్టేషన్ ఏర్పాటు గురించి చొరవ తీసుకున్న కేంద్ర మంత్రి, రైల్వే జనరల్ మేనేజర్ కు కొమరవెల్లి దేవాలయ భక్తులు రాంగోపాల్ పేట్ కార్పొరేటర్ చీర శ్రీకాంత్, మాదాసు శ్రీనివాస్ మూసాపేట కార్పొరేటర్, మహేందర్ రాష్ట్ర ఓబిసి జనరల్ సెక్రెటరీ, ఉడుత మల్లేష్ యాదవ్ బొల్లారం, బత్తుల శ్రీనివాస్ యాదవ్ లు మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.

## ఎస్ఎస్‌సి ఫలితాల్లో మండల టాపర్ గా నిలిచిన మోడల్ స్కూల్ విద్యార్థిని "శ్రీ వైష్ణవి"

**ఇబ్రహీంపట్నం మే 10 (ప్రజామంటలు):** మండల పరిధిలోని అన్ని గ్రామాలలోనీ పదో తరగతి చదువుతున్న విద్యార్థులు, మగవారు బాయ్స్ 135, ఆడవారు గర్ల్స్156, మొత్తం 291 మంది పిల్లలు పదవ తరగతి పరీక్ష వ్రాసినారు. వారిలో




నుండి బాయ్స్ 17 మంది పిల్లలు, గర్ల్స్ 9 మంది ఫెయిల్ అయినారు. మొత్తం పాస్ అయిన వారు 265 మంది పిల్లలు పాసు అయినారు, వారిలో స్థానిక మోడల్ స్కూల్లో చదువుతున్న శ్రీ వైష్ణవి 9.7 జిపిఎ జిపిఏతో మండల టాపర్ గా నిలిచింది. ఈ సందర్భంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ నవీన్ ఎస్ఎంసి చైర్మన్ సురేష్ మరియు ఉపాధ్యాయులు 'శ్రీ వైష్ణవి' ని సన్మానించారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరసనకు మద్దతు పలికిన బిజెపి నాయకులు బెజాడి బీరప్ప

**జనగామ మే 10 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద శాంతియుత నిరసన చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు భారతీయ జనతా పార్టీ బుధవారం జనగామ జిల్లా శాఖ మద్దతు పలికింది. వారి న్యాయపరమైన హక్కుల కోసం ఉద్యోగాల రెగ్యులరైజేషన్ కోసం నిరసన



తెలుపుతుంటే ప్రభుత్వం పట్టించుకోకుండా బెదిరింపు చర్యలకు పాల్పడడం విచారకరమని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప అన్నారు. నియామక పత్రాల ప్రకారం మూడు సంవత్సరాల ప్రొబిషనరీ పీరియడ్ ఇచ్చి, దాన్ని చట్ట విరుద్ధంగా నాలుగు సంవత్సరాలకు పెంచి, నాలుగు సంవత్సరాల కాలపరిమితి పూర్తయిన తర్వాత కూడా ఉద్యోగాలను క్రమబద్ధీకరించకపోవడం చట్టరీత్యా నేరమని అన్నారు. అవార్డులు రావడానికి కారణమైన జెపి ఎస్ ను రోడ్డుమీద నిలబెట్టడం, ఉద్యోగాలు పోతాయని బెదిరించడం ప్రభుత్వం నిరంకుశ ఆలోచన కు నిదర్శమని అన్నారు. తక్షణమే వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరించి స్కేల్ పెంచి వారిని ఉద్యోగాలు లోకి తీసుకోవాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని లేని యెడల భారతీయ జనతా పార్టీ వారికి అండగా ఉండి పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉందని బిజేపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ తెలిపారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్, యువమోర్చా అధ్యక్షులు మహిపాల్, మైనార్టీ మోర్చ జిల్లా అధ్యక్షులు అఫ్జల్, యువ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ నవీన్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప స్వామి కమరాతి బోనాల జాతరలో నిజామాబాద్ ఎం.పీ. అరవింద్ పూజలు

**జగిత్యాల మే 10 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలో ఐదు రోజుల నుండి అంగరంగ వైభవంగా బీరప్ప కమరావతి మహంకాళి బోనాల జాతర సందర్భంగా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పాల్గొని ఆలయంలోని బీరప్ప స్వామిని



దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎంపీ అరవింద్ ను శాలువాతో సత్కరించారు. ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ.... బీరప్ప స్వామిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఇంత పెద్ద బీరప్ప స్వామి జాతర పండగ లో మహిళలు కురుమ బంధువులు పాల్గొని బీరప్ప స్వామి జాతర పండగ జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, బీరయ్య స్వామి వారి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలపై ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ఆయన వెంట జిల్లా బిజెపి అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు రాష్ట్ర బిజెపికార్య వర్గ సభ్యురాలు భోగ శ్రావణి ప్రవీణ్, బిజెపిరాష్ట్ర నాయకురాలు తుల ఉమా, చిలుక మర్రి మదన్మోహన్, పాన్నాల తిరుపతిరెడ్డి, వీరబత్తిని అనిల్, పడాల తిరుపతి, ఆముద రాజు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప స్వామి కమరాతి బోనాల జాతరలో తెలంగాణ హైకోర్టు జడ్జి పూజలు..

**జగిత్యాల మే 10 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలో బీరప్ప కమరావతి మహంకాళి బోనాల జాతర సందర్భంగా బుధవారం హైకోర్టు జడ్జి లు జస్టిస్



కులకర్ణి తోపాటుగా హైకోర్టు న్యాయమూర్తులు పుల్ల కార్తీక్, అనుపమ చక్రవర్తి, కే. లక్ష్మణ్, ఎం. లక్ష్మణ్, మాధవి, శరత్, శ్రీనివాస్, వేణుగోపాల్, నంద, రాజేశ్వరరావు, శ్రవణ్ కుమార్, సంతోష్ రెడ్డి, తుకారం, శ్రీ సుధా లు బీరప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారిని ఆలయ నిర్వహకులు ఘనంగా శాలువాతో సన్మానించారు.

# సెల్ ఫోన్ పోతే కంగారు పడకండి

- **సి.ఈ.ఐ.ఆర్. వెబ్సైట్లో నమోదు చేయండి**
- **వరంగల్ పోలీస్ కమీషనర్ ఏ.వి. రంగనాథ్**

**వరంగల్ మే 10 (ప్రజామంటలు):** ఎవరైనా తమ సెల్ఫోన్లను పోగొట్టుకున్న, చోరీ బాధితులు తక్షణమే సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ వెబ్సైట్లో వివరాలు నమోదు చేస్తే పోయిన సెల్ఫోన్ తిరిగి పోందే అవకాశం వుందని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. నూతనంగా వినియోగంలోకి వచ్చిన సి.ఈ.ఐ.ఆర్. వెబ్సైట్ ద్వారా గుర్తించి స్వాధీనం చేసుకున్న సెల్ఫోన్లను వాటి యజమానులకు వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం అందజేసారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో 24 పోలీస్ స్టేషన్ల పరిధిలో పోగుట్టుకున్న 78 సెల్ఫోన్లను గుర్తించి తిరిగి వాటి యజమానులకు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... టెలికాం మంత్రిత్వ శాఖ అధ్వర్యంలో ప్రవేశపెట్టిన సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సి.ఈ.ఐ.ఆర్) వెబ్సైట్ ఎంతగానో ఉపయోగకరంగా ఉందని, ఎవరైతే మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నారో వారు మొదట అదే నంబర్తో నూతన సిమ్ తీసుకోని, మీ సేవలో మొబైల్ లాస్ట్ అప్లికేషన్ దరఖాస్తు చేసుకోవాలి. తదుపరి www.ceir.gov.in వెబ్ సైట్లో లాగెల్ చేసి అందులో రిక్వెస్ట్ ఫర్ బ్లాకింగ్ లాస్ట్ /స్టొలెన్ మొబైల్ లింక్ను క్లిక్ చేసి, పోయిన సెల్ ఫోన్ ఐయంఈ నంబర్ కంపెనీ పేరు మోడల్, కోనుగోలు చేసిన రశీదు, మరియు మీసేవ దరఖాస్తు రశీదు నంబర్ను అప్లోడ్ చేసి మొబైల్ ఏరోజు ఎక్కడ పోయింది, రాష్ట్రం, జిల్లా, పోలీస్ స్టేషన్ వివరాలు, చివరగా వినియోగదారుడి పేరు, చిరునామా, గుర్తింపుకార్డు, ఈ-మెయిల్ ఐడీని నమోదు చేయాల్సి వుంటుంది. తద్వారా పోయిన మొబైల్ బాక్ అవుతుంది. ఇదంతా పూర్తియిన తర్వాత తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లో సమాచారం




అందించాలి. పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ సందర్భంగా పోగొట్టుకున్న తమ సెల్ ఫోన్ల తిరిగి అందజేయడంలో కృషి చేసిన వరంగల్ పోలీస్ కమిషనర్కు సెల్ ఫోన్ యజమానులు పుష్పాగుచ్చాలను అందజేసి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమములో క్రైమ్స్ డిసిపి మురళీధర్, పరిపాలన విభాగం అదనపు డిసిపి పుష్పా, ఐటీకోర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఏఏఓ సల్మాన్ పాషాతో పాటు ఐటీకోర్ విభాగం, పోలీస్ స్టేషన్లకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

# రాజకీయ జోక్యాలు లేకుండా పారదర్శకంగా దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలి

**జనగామ మే 10 (ప్రజామంటలు):** ప్రజలకు సేవ చేసే ఎమ్మెల్యేలే దళిత బందులో రాబందుల్లా మారి బరిదేగించారని, కూలీ చెసుకొని బ్రతికే అత్యంత నిస్సహాయ స్థితిలో ఉన్న నిరుపేద కుటుంబాలను దోపిడీ చేసి అవినీతి బంధుగా మార్చారని, దళిత బంధును దేశవ్యాప్తంగా అమలు చేస్తామని, కెసిఆర్ మానస పుత్రిక అంటూ గొప్పలు చెప్పి అవినీతి మయంగా మారిన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యమెంటని ఎం.ఎస్.ఎఫ్. జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా కన్వీనర్ పైసా రాజశేఖర్ మాదిగలు విమర్శించారు. దళిత బందులో అవినీతి చేసిన టిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకొని అవినీతి చిట్టాను బయటపెట్టి దళితులందరికీ న్యాయం చేయాలని కోరుతూ గౌరవ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్,అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో జనగామ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంను ముట్టడించి నిరసన ధర్నాను చేపట్టారు. దళిత బందులో అవినీతి జరిగిందని ఎవరెవరు ఎంత మొత్తంలో అవినీతి చేసిర్రో ఆ ఎమ్మెల్యేల చిట్టా నా దగ్గర ఉన్నదని ప్రకటించిన కేసిఆర్ ఆ చిట్టాను ఎందుకు బయట పెట్టడం లేదని, ఆ చిట్టాను బయట పెట్టకపోవడం అంటే అవినీతిని పెంచి ప్రోత్సహించినట్టే అవుతుందని గుర్తు చేశారు. అవినీతి చేసిన ఎమ్మెల్యేల చిట్టాను బయట పెట్టాల్సిందే.. తీసుకున్న డబ్బులను తిరిగి లబ్ధిదారులకు తిరిగి వాపస్ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ అంశమై తక్షణమే స్పందించి అవినీతి చేసిన ఎమ్మెల్యేలను తక్షణమే బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టప్రకారం శిక్షించాలని అవినీతి చేసిన వారిని ఎంతటి వారినైనా వదిలిపెట్టమని చేసిన ప్రకటనకు ముఖ్యమంత్రి కట్టుబడాలని డిమాండ్ చేశారు. ఉద్యమం ఆగదని దళితులకు న్యాయం చేసేంతవరకు మందకృష్ణ మాదిగ



నాయకత్వంలో పోరాటాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జాతీయ రాష్ట్ర జిల్లా నాయకులు గుర్రం సామ్సంగ్ మాదిగ, గువ్వల రవి మాదిగ కొడిదేటి కుమార్ మాదిగ, చెరుపల్లి యాదగిరి స్వామి మాదిగ, అల్వాల నర్సింగరావు మాదిగ, సందేన రవీందర్ మాదిగ, మచ్చ అబ్బయ్య మాదిగ, కొంపెల్లి అంబేద్కర్ మాదిగ, రడపాక ఆధా%శీ% మాదిగ, కంటి చరణ్ మాదిగ పాకాల కుమారస్వామి మాదిగ విహెచ్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఈగ చక్రపాణి, ఎమ్మార్పీఎస్ జనగామ మండల కన్వీనర్ పాలమాకుల శ్రవణ్ కుమార్ మాదిగ, కంతి రాము మాదిగ, అల్వాల రాజు మాదిగ, ఎం.ఎస్.ఎఫ్ జిల్లా నాయకులు రడపాక ప్రదీప్ మాదిగ, వంశి మాదిగ, పవన్ మాదిగ, రామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల రూరల్ ఎస్.ఐ. అనిల్ ను విధుల నుండి తొలగించాలి

- **అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన ముస్లిం కమిటీ**

**కొడిమ్యాల మే 10 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండలం ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో జగిత్యాల రూరల్ ఎస్.ఐ. అనిల్ ను విధుల నుండి తొలగించాలని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత మరియు పోలీస్ స్టేషన్ లొ కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. కొడిమ్యాల మండలం లోని ముస్లిం మైనారిటీ కమిటీ ఆధ్వర్యంలో జగిత్యాల రూరల్ ఎస్.ఐ. అనిల్ మరియు అతని భార్య సహకరించిన కానిస్టేబుల్ పై చట్టరీత్యా చర్యలు మరియు విధుల నుండి తొలగించలని నినాదలు చేసి స్థానిక పోలీస్ స్టేషన్ లొ ఫిర్యాదు చేయడం జరిగింది ఈ సందర్బంగా ముస్లిం మైనార్టీ నాయకులు మాట్లాడుతూ... బస్సులో సీట్ విషయంలో జరిగిన గొడవను, అతని భార్య కు ఐనందున పర్సనల్ గా తీస్కొని పోలీస్ వాహనాన్ని బస్సుకు అడ్డం గా పెట్టి ముస్లిం విద్యార్థిని అని భూతులు తిట్టుతూ, బూటు కాలితో తన్నిన ఎస్. ఐ. ని విధుల నుండి తొలగించాలని అన్నారు. ఒక వైపు ప్రభుత్వం 'భేటీ బచావో, భేటీ పడావో' అని 'ఫ్రెండ్లీ పోలీస్' అని చెబుతుంటే అందుకు విరుద్ధంగా వ్యవహారిస్తూ శాంతి భద్రతలను కాపాడవలసిన వ్యక్తి ఇలా శాంతి భద్రతలను విఘాతం కలిగించడం ఏమిటి? అని ప్రశ్నించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఒక మహిళా విద్యార్థి పై ప్రవర్తించే తీరు ఇదేనా అని తెలిపారు. ఇలాంటి వ్యక్తిని



విధుల నుండి తొలగించాలని లేని పక్షంలోరాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ నత్తార్, ఎండీ అక్బర్, గడ్డం జీవన్ రెడ్డి, ఖాసీం, కొత్తూరి స్వామి, ప్రభుదాస్, అజర్, తాజ్, ఎస్.డి. సాబీర్, అసిఫ్, ఎండీ హమీద్, హుస్సేన్, ఆరె సురేష్, పలువురు నాయకులు ముస్లిం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జనహిత సేవా ట్రస్ట్ ఉచిత ఫ్యాషన్ డిజైన్ డిప్లొమా కోర్సు వుమెన్ ఎంపవర్ మెంట్ సెంటర్ ప్రారంభం

**సికింద్రాబాద్ మే 10 (ప్రజామంటలు):** మల్లాపూర్ లోని శ్రీ రామానుజ మందిర్ లో జనహిత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం తమ 11 వ వుమెన్ ఎంపవర్ మెంట్ సెంటర్ ప్రారంభోత్సవ సెర్మనీ నిర్వహించారు. సెట్విన్ కర్రిక్యూలమ్ ను అనుసరించి శిక్షణ ఉంటుందన్నారు. ఒక ఏడాది కోర్సును విజయవంతంగా చేసిన మహిళా అభ్యర్థులకు డిప్లోమా ఇన్ ఫ్యాషన్ డిజైన్ అవార్డును ఇస్తామన్నారు. సెట్విన్ ను అందించే సర్టిఫికెట్ తో కోర్సు పూర్తి చేసిన మహిళా అభ్యర్థులు బ్యాంకుల నుంచి ముద్ర లోన్లు తీసుకొని, స్వయం ఉపాధి పొందవచ్చని జనహిత సేవాట్రస్ట్ ప్రతినిధులు వివరించారు. సెంటర్ లో 25 స్టిచింగ్ మెషిన్స్ ఏర్పాటు చేశామని, పేద మహిళలకు ఉచితంగా ఒక ఏడాది కాలం పాటు ఫ్యాషన్ డిజైన్ డిప్లోమా కోర్సులను అందిస్తామని జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. ఇంటర్నేషనల్ ఫ్లేవర్స్ అండ్ ఫ్రాగ్నెన్సెస్ (ఐ.ఎఫ్.ఎఫ్) కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి సహాకారంతో నిర్వహిస్తున్న ఈ శిక్షణ ప్రారంభ కార్యక్రమాన్ని ఐ.ఎఫ్.ఎఫ్ అధికారులు




ప్రారంభించారు. ఇప్పటికే 60 మంది ఔత్సాహిక మహిళలు ఫ్రీ కోచింగ్ కోసం తమ పేర్లను రిజిస్టర్ చేసుకున్నారని జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు.

# పది ఫలితాలలో సిద్దార్థ విద్యాసంస్థల విజయ కేతనం

**జగిత్యాల మే 10 (ప్రజామంటలు):** జిల్లా లోని సిద్దార్థ విద్య సంస్థలు అయిన జ్యోతి, మానస, సూర్య స్కూల్స్ పది ఫలితాలలో జగిత్యాల లోనే అత్యధిక జి పిఏ




10/10 ం 24 సాధించి జిల్లా లోనే నంబర్ 1 గా నిలిచి మరొక సారి సత్తా చాటారు. అంతే కాకుండా 9.8 జి పి ఏ19 మంది సాధించారు. ఈ విద్యా సంస్థలో సగంకి పైగా విద్యార్థులు జిపీఏ 9.0 పైన సాధించడం జిల్లాకే గర్వకారణం. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ సింగిల్ పేపర్ విధానంలో కూడా ఉత్తమ ఫలితాలు సాధించటంలో మా విద్యార్థులు సక్సెస్ అయ్యారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బోయినపెల్లి శ్రీధర్ రావు, బియ్యాల హరిచరణ్ రావు, రజిత రావు, మౌనిక రావు, అజిత, సుమన్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జగిత్యాల మైనార్టీ మహిళ పట్ల పోలీస్ అధికారి మరియు వారి భార్య అనుచితంగా ప్రవర్తించి, దాడి చేశారని జగిత్యాల మైనార్టీ నాయకులు ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ లను కలిసి వివరించగా న్యాయం చేస్తామని అన్నారు.

## 10/10 జి.పి.ఎ సాధించిన బెల్లంపల్లి మండల టాపర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థిని సాయి వర్షిత


**బెల్లంపల్లి మే 10 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదోతరగతి పరిక్షలలో బెల్లంపల్లి పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు మరోసారి అద్భుత ఫలితాలలో విజయభేరి మోగించింది. ఈ ఫలితాలలో ముల్కల సాయి వర్షిత అత్యదిక జి.పి.ఎ. 10/10 ను సాధించి బెల్లంపల్లి మండల టాపర్ గా నిలిచారు. అదేవిధంగా 9.0 నుండి 9.8 వరకు 09 మంది విద్యార్థులు, 8.0 నుండి 8.8 వరకు 20 మంది విద్యార్థులు, 7.0 నుండి 8.8 వరకు 20 మంది విద్యార్థులు జి.పి.ఎను సాధించారు. ఈ విజయానికి తోడ్పడిన



ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఉత్తిర్నత సాదించి పాఠశాలకు మంచి పేరు తెచ్చిన విధ్యార్థులను పాఠశాల డైరెక్టర్ ఈ. రవి ప్రసాద్, ప్రిన్సిపాల్ యం. రాజ రమేష్ లు అభినందించారు.

## అమ్మవారిని దర్శించుకున్న బిజెపి నాయకులు

**నర్మెట్ట మే 10 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని అమ్మాపూర్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప 3116 రూపాయలు కానుకగా ఇచ్చారు. అనంతరం



మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో జనగాం నియోజకవర్గ ప్రజలు మరియు అమ్మపురం గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో పిల్లాపాపలతో సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జనగామ అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, బిజెపి నిర్మల, మండల అధ్యక్షుడు ధరావత్ రాజు నాయక్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ నవీన్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అఫ్జల్, మండల ఉపాధ్యక్షుడు మహేష్, కొమురెల్లి, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీధర్, రాములు, భాను, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**జగిత్యాల మే 10 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులు 2022-23 ఇంటర్మీడియట్ ఫలితాలలో అత్యధిక మార్కులతో విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. ఎంపీసీ గ్రూపు లో .....మహమ్మద్ షాహిద్ 463/470 మార్కులు, బైపీసీలో ఎస్ సుగంధర్ 428/440 మార్కుల తో రాష్ట్రస్థాయి మార్కులు సాధించారు.

**ఎంపిసి ఫస్ట్ ఇయర్ లో ....**

కె. శివ సాగర్ - 456/470, కె. సిద్దార్థ - 455/470, కె. శ్రీరామ్ - 454/470, ఎస్ కె షానవాజ్ - 450/470, ఎం.ఏ. వహాజ్ - 438/470, ఎం.ఏ. నదీమ్ - 431/470, అబ్దుల్. రేహాన్ - 428/470, ఏ. మనోహర్ - 425/470, వి. మణికంఠ- 422/470, ఎం.ఏ. ఖలిక్ - 417/470, ఎం.డి. షాద్ అలీ - 405/470, పి. జీవన్ - 400/470.

బై.పి.సి ఫస్ట్ ఇయర్ లో ఎస్. సుగేందర్ - 428/440, ఎం.డి. మతీనుద్దిన్ - 414/440. ఎంపిసి - సెకండ్ ఇయర్‌లో జేమ్స్ పాల్ - 975/100, కె. జయేంద్ర - 970/1000, ఈ. అజయ్ - 965/1000, బి. మల్లికార్జున్ - 960/1000, కె. శశివర్ధన్ - 936/1000, హర్షిత్ - 926/1000.

బై.పి.సి. సెకండ్ ఇయర్‌లో ఎం.డి. రెజియుద్దిన్ - 924/1000. ఎం.ఏ. గఫూర్ సకీబ్ - 917/1000 సాధించారు.

# తాటి ప్రమాదానికి గురై మృతి చెందిన గీత కార్మికుడు

**జనగామ మే 10 (ప్రజామంటలు):** జనగామ జిల్లా జనగామ మండలం షామీర్ పేట గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు మార్క సిద్ధులు రోజువారి వృత్తిలో భాగంగా ఉదయం 7 గంటలకు ఇంటి నుండి బయలుదేరారు. సర్వల నరసింగ రాజు బాయి దగ్గర తాడిచెట్టు ఎక్కికల్లు గీస్తున్న క్రమంలో





ప్రమాదవశాత్తు ఈరోజు ఉదయం 8-00 నిమిషాలకు తాటి చెట్టు ఎక్కిపడి అక్కడికక్కడే మరణించారు. బాధితుని కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షల ఎక్స్ గ్రేష్ నెలరోజుల లోపే ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బుడద గోపి, జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మార్క ఉపేందర్, ఎంపీపీ మేకల కళింగ రాజు, టిసిఎస్ ఉపాధ్యక్షులు మార్క సత్యనారాయణ కార్యదర్శి బైరగోని వెంకటేష్, బండిగారి శివరాజు మార్క శివకుమార్ అంబాల వీరయ్య మార్క రఘు సాదం శ్రీనివాస్, మేకల రామకృష్ణ,గనిపాక మహేందర్ సర్వల నర్సింగారాజు బానక బిక్షపతి మార్క మహేష్ మార్క ఉదయ్, బైరగోని శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ లో అత్యుత్తమ ఫలితాలను సాధించిన విజ్ డమ్, విద్యా భారతి విద్యాసంస్థలు

**కొడిమ్యాల మే 10 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలోని విజ్ డమ్ విద్యా భారతి విద్యాసంస్థలలో ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్షలలో




డి. అభినయ 9.5, కే. రిషిత 9.3, ఏ మధుమిత 9.3, పి. వనజ, 9.3, ఏ. శ్రీవల్లి 9.3, ఎన్. అనుశ్రీ 9.0 జిపిఏ గ్రేడులతో అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఇట్టి ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల యాజమాన్యం దీకొండ అశోక్, ఇక్బాల్ ఖాన్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు వీరిని అభినందించారు.

## 10 జీపీఏ సాధించిన చందన కుమారికి సన్మానం

సికింద్రాబాద్ మే 10 (ప్రజామంటలు): బుధవారం ప్రకటించిన పదవ తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో బేగంపేట కు చెందిన గణేశ్, సులోచన దంపతుల



కూతురు చందన కుమారి 10 జీపీఏ సాధించగా, ఆమెను పలువురు అభినందించారు. ఈసందర్భంగా స్కూల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆలిండియా ముదిరాజ్ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, తెలంగాణ ఉద్యమ కారుడు పొట్లకాయల వెంకటేశ్వర్లు చందన కుమారిని సన్మానించి, ఆశీర్వదించారు. కష్టపడి చదివితేనే జీవితంలో ఉన్నత స్థానంలో స్థిరపడవచ్చన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**ఎల్కతుర్తి మే 10 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం పెంచికలపేట గ్రామంలో ఈరోజు ఉదయం 6:00 గంటలకు ఎస్ఐ మరియు పీసీలు 2752, 77 లు పెంచికలపేట గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పెంచికలపేట



ఎక్స్ రోడ్ వద్దకు వచ్చేసరికి హుజురాబాద్ వైపు నుండి వస్తున్న టిఎస్ 24 టి1320 నెంబర్ గల ట్రాక్టరులో ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకుని విచారించగా డ్రైవర్ పేరు మందా రంజిత్, కల్లుపల్లి గ్రామం అని ఎలాంటి సరైన పత్రాలు లేనందున పిఎస్ కు తీసుక వెళ్ళి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనది.

# భూ బకాసురుల గుప్పిట్లో ఆలయ భూములు

- ఆలయ భూములు అక్రమ అమ్ముకోవడాలు
- దేవుళ్ళ భూములకే శఠగోపం
- వంగరలో 3 ఎకరాల 4 గుంటల భూమి మాయం
- మండల వ్యాప్తంగా ఆలయ భూములు అన్యాక్రాంతం

**భీమదేవరపల్లి మే 10 (ప్రజామంటలు):** అసైన్డ్ భూములు, పోరంబోకు భూములు, బినామీలకు అప్పనంగా కట్టబెడుతున్నవే కాక దేవాలయ భూములను కూడా భోంచేసేస్తున్నారు భూ బకాసూరులు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం పీవీ స్వగ్రామం వంగరలో భగవంతుని కైంకర్యాలకు, పీవీ కుటుంబం రాజరాజేశ్వర ఆలయానికి ఇచ్చిన ఇచ్చిన మాన్యాలను మాయం చేశారు. అన్యాక్రాంతమై పోయిన ఆలయ భూములకు ఒక వంగర గ్రామమే కాదు మండల వ్యాప్తంగా లెక్కే లేదు. మండలంలోని ములుకనూర్ పాత శివాలయం, మల్లారం, కొత్తకొండ గ్రామాలతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో ఆలయానికి సంబంధించిన భూముల అన్యాక్రాంతంపై పట్టించుకునే నాధుడే కరువయ్యాడని అంటున్నారు స్థానికులు. ఆలయ భూములను కొందరు రైతులు కౌలు చేసుకుని, కౌలు సొమ్మును ఆలయానికి జమ కడుతుంటారు. ఆక్రమించిన ఆలయ భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటాం అని అధికారులు చెబుతున్నా, అలా జరిగిన దాఖలాలు ఇంతవరకూ లేవు.





**ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లో మాయమైన ఆలయ భూమి**

వంగర గ్రామంలో గల రాజరాజేశ్వర స్వామి ఆలయం పేరిట గల 3 ఎకరాల 4 గుంటల భూమి కూడా ఫుడ్ ప్రాసెసింగ్ డబ్బులు కొంతమంది పేరున తీసుకున్నట్టు తెలుస్తోంది. మొదటగా రికార్డులు చూపించి అనంతరం రికార్డులను సైతం తారుమారు చేసి మళ్లీ యధాస్థానంలో గవర్నమెంట్ భూమిగా చూపించి ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించి నట్టు గ్రామస్తులు ఆరోపిస్తూన్నారు. ఈ భూముల వ్యవహారంలో రాజకీయ నాయకులు, రెవెన్యూ అధికారుల హస్తమున్నట్టు ఆరోపిస్తూన్నారు. ఒకవేళ ఆలయ భూములను ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లో తీసుకున్నట్లయితే ఆ భూములకు సంబంధించిన డబ్బులను ఆలయ అకౌంట్లో వేసి ఆలయ అభివృద్ధికి వాడాలని, లేనిపక్షంలో ఆలయ భూములకు యధావిధిగా కొత్త పాస్ బుక్ మంజూరు చేసి గుడి మాన్యాన్ని తిరిగి గుడి పేరు మీద చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

**వంగర భూములపై తహసిల్దార్ కు ఫిర్యాదు:**

వంగరలో అన్యాక్రాంతమైన గుడి భూమిపై జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని తహసిల్దార్ హరికృష్ణకు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గజ్జెల సురేష్, శ్రీరామోజు శ్రీనివాస్, రఘునాయకుల ప్రదీప్, కాల్వ ఐలయ్య, కాల్వ కుమారస్వామి, ఒల్లాల తిరుపతి, మండల సంపత్, ఒల్లాల కమలమ్మ, కాల్వ ఎల్లవ్వ, చెప్యాల భారతవ్వ, రామారావు రవీందర్, చొల్లేటి వేణు, పోగుల శ్రీహరి, మండల యాదగిరి, కనకాచారి, లింగాచారి, బల్ల చిరంజీవి, వేల్పుల మొండయ్య, కొండబత్తిని సదానందం, చెప్యాల వంశీ, బొల్లంపల్లి రాజు, తాళ్లపల్లి పవన్, అంబాల రాజకుమార్, కదిర కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కార్యదర్శుల విషయంలో నిబంధనలు ఉల్లంఘించిన ప్రభుత్వం

- పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్
- కారోబార్, సపాయి కార్మికుల సమ్మెకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంఘీభావం

**జగిత్యాల మే 10 (ప్రజామంటలు):** జూనియర్ పంచాయతీ కార్యదర్శులను జిల్లా స్థాయి క్యాడర్ పోస్టని ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొని మళ్ళీ క్యాడర్ నిర్ణయించలేదని రాష్ట్ర ప్రభుత్వం సాకు చెప్పడం విడ్డురంగా ఉందని, పంచాయతీ రాజ్ శాఖ మంత్రికి చదువు వస్తదా.. రాదా తెలువదని కానీ రాష్ట్ర పంచాయతీ రాజ్ కార్యదర్శికి చదువు రావాలే కదా...అని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉత్తర్వులను ఎమ్మెల్సీ చదివి వినిపించారు. రాజ్యాంగ నిబంధనల అనుగుణంగా నియామకం పొందిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులను మూడేళ్లలో రెగ్యులరైజ్ చేయాల్సి ఉన్నానాలుగేళ్లు గడిచిన అలా చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలను ఉల్లాంఘించి బెదిరింపులకు గురిచేస్తుందని జీవన్ రెడ్డి ఆరోపించారు. పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన హక్కుల సాధనలో తోడుగా నిలుస్తామని జీవన్ రెడ్డి భరోసా ఇచ్చారు. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని టౌన్ హాల్లో పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంఘీభావం ప్రకటించారు. సమస్య పరిష్కారం అయ్యేవరకు మీకు అండగా ఉంటానని పంచాయతీ కార్యదర్శులకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి భరోసా ఇచ్చారు. అలాగే జగిత్యాల మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీలో పనిచేసే కారోబార్లు, సపాయి కార్మికులు చేపట్టిన నిరసనకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంఘీభావం తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి



తీసుకువస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పిసిసి నేత బండ శంకర్, ఎంపిటిసి భుమారెడ్డి,జైనా ఎంపీటీసీ కుంట సుధాకర్, కాంగ్రెస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గుండా మధు, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రామ కృష్ణ, చందన, రాజు, శిరీష, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, జనగామ జిల్లా ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

**జనగామ మే 10 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు సిహెచ్. శివలింగయ్య సొసైటీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుటకు గాను ఎన్నికల అధికారిగా జిల్లా సహకార శాఖాధికారి రేపల్లె కిరణ్ కుమార్ ను నియమించారు. ఈ మేరకు ఎన్నికల నిర్వహణకు బుధవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ.... జనగామ రెడ్ క్రాస్ సొసైటీలో 347 మంది సభ్యులున్నారని వారందరూ మేనేజింగ్ కమిటీ సభ్యులను ఎన్నుకోవడానికి అలాగే ఎన్నిక కావడానికి అర్హులని తెలిపారు. తప్పులుంటే సవరించిన ఓటర్ల జాబితా ఈ నెల 12 విడుదల చేస్తారు. రెడ్ క్రాస్ జనగామ జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులుగా 15 మంది సభ్యులను ఎన్నుకొనే ఈ ప్రక్రియలో పోటీ చేయాలనుకునే సభ్యులు ఈ నెల 18 వ తేదీన ఉదయం 11:00 గం. ల నుండి ప. 3:00 గం. ల వరకు నామినేషన్ పత్రాలను రూ. 5000/- రుసుము చెల్లించి దాఖలు చేయాలని తెలిపారు. నామినేషన్ రుసుము తిరిగి ఇవ్వబడదు. 19 వ తేదీన స్క్రూటినీ చేసిన అనంతరం 20 వ తేదీన 3 గం. లోగా ఉపసంహరించుకునే అవకాశము ఉంది. ఉపసంహరణ గడువు తర్వాత 15 మంది కంటే ఎక్కువ సభ్యులు పోటీలో ఉన్న ఎడల 25-5-2023 ఉదయం 10 గం. ల నుండి 2 గం. ల మధ్య పోలింగ్ నిర్వహించి. అదే రోజు కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారని తెలిపారు. మరుసటి రోజు ఉదయం 11 గం. లకు ఎన్నికైన మేనేజింగ్ కమిటీ సభ్యుల మీటింగ్ నిర్వహించి ఛైర్మెన్, వైస్ చైర్మన్, ట్రెజరర్, కార్యదర్శి, స్టేట్ ఎం.సి. మెంబర్ ను ఎన్నుకుంటారని తెలిపారు. ఈ ఎన్నికల ప్రక్రియ మొత్తం వ్యవసాయ మార్కెట్ వద్ద గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్, జనగామ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తారని తెలిపారు.



# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రికి తెలంగాణ రైతు ఐక్య వేదిక వినతి

**హైదరాబాద్ మే 10 (ప్రజామంటలు):** రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కాలంలో ఈదురు గాలులతో పాటు అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి కలిసి వినతి పత్రం అందజేశారు. భారీ ఈదురు గాలులు, అకాల వర్షాల కారణంగా మామిడి, నువ్వు, వరి, మొక్కజొన్న, ఎర్ర జొన్న, కూరగాయలు, తదితర పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయని అన్నారు. జరిగిన పంట నష్టాన్ని అధికార యంత్రాంగం వెంటనే క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే జరిపి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు తగు నష్టపరిహారం అందేలా చూడాలని కోరారు . ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను నష్టపోయిన రైతులకు ఎకరానికి 20 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి విజ్ఞప్తి చేయగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి



రైతులకు నష్టపరిహారం అందేలా చూస్తానని హామీని ఇచ్చినట్లు తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి తెలిపారు.

# బీరయ్య ఉత్సవాల్లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పూజలు

**జగిత్యాల మే 10 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీరయ్య ఉత్సవాల్లో బుధవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ తో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు



చేశారు. బీరయ్య ఉత్సవాల కమిటీ సభ్యులతో పాటు, దయాల శంకర్, కచ్చు హరీష్, తదితరులు స్వాగతం పలికారు. ఆలయంలో జీవన్ రెడ్డి కి గొంగడి కప్పి సంప్రదాయ స్వాగతం పలికారు. కంకణ ధారణ చేశారు. ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాలకు వచ్చిన భక్తులను జీవన్ రెడ్డి ఆత్మీయంగా పలుకరించి, ముచ్చటించారు. యువకులు జీవన్ రెడ్డితో సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వెంట మాజీ కౌన్సిలర్ దయ్యాల శంకర్, తాటిపర్తి రాంచంద్రారెడ్డి, కచ్చు హరీష్, తదితరులు ఉన్నారు.

## 10వ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు హార్ధికాభినందనలు

గీకురు రవీందర్

**చిగురుమామిడి మే 10 (ప్రజామంటలు):** మండలములోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలో చదివి పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులకు హార్ధిక శుభాకాంక్షలు. భవిష్యత్తులో ఇంకను ఉన్నత చదువులు చదివి మీ లక్ష్యాలను సాధించాలని గీకురు రవీందర్ ఆకాంక్షిస్తున్నానన్నారు. మండలములోని 14 పాఠశాలలు కలిపి 96% (259/269) పాస్ కావడం సంతోషించదగినది. అందులో 8 ఉన్నత పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధిచడం అభినందనీయం. టిఎస్ఎంఎస్ ముల్కనూర్ లో 10 జిపిఏ సాధించిన ఏకైక విద్యార్థిని కుమారి జి. తేజస్విని కి ప్రత్యేక అభినందనలు. మండలములో సముచిత ఫలితాలు సాధించేందుకు



కృషి చేసిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయ బృందానికి, మండల విద్యాధికారికి మరియు పిల్లల తల్లిదండ్రులకు హార్ధిక శుభాభినందనలు. ప్రత్యేక చొరవ చూపి మా పిల్లలకు మౌలిక సదుపాయాల కల్పన మరియు పరికరాలు అందించిన విధార హృదయులైన స్వచ్ఛంద వ్యక్తులు/సంస్థలకు, విద్యాభిమానులకు కృతజ్ఞతాభివందనాలు. అనివార్య కారణాల వల్ల పరీక్ష తప్పిన పిల్లలు (10) నిరాశ, నిస్పృహలకు లోనుకాకుండా మనో ధైర్యముతో మళ్ళీ తప్పిన పరీక్షలను తప్పకుండ పాస్ అవుతారని ఆశిస్తున్నా నన్నారు.

## ఎం.పీ. అర్వింద్ సమక్షంలో బీజేపీలో చేరిన టిడిపి నేత ఎల్. శేఖర్


**జగిత్యాల మే 10 (ప్రజామంటలు) :** మోడీ పాలనకు, బిజెపి విధానాలకు ఆకర్షితులై సీనియర్ టిడిపి నాయకులు ఎల్. శేఖర్ ఎంపీ అర్వింద్ సమక్షంలో బీజేపీలో చేరారు. బుధవారం జగిత్యాల లో కురుమ సంఘం



ఆధ్వర్యంలో జరుగుతున్న బీరప్ప ఉత్సవాలలో పాల్గొనేందుకు జగిత్యాల కు వచ్చిన నిజామాబాద్ ఎం.పీ. అర్వింద్ మొదట పార్టీ కార్యాలయంలో మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎల్. శేఖర్ బిజెపి పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు. ఎంపీ అర్వింద్ బిజెపి కండువా కప్పి ఎలగందుల శేఖర్ ను బీజేపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎల్.శేఖర్ మాట్లాడుతూ పార్టీ నియమ నిబంధనలకు లోబడి మనస్ఫూర్తిగా పనిచేస్తానని, పార్టీ బలోపేతానికి నిరంతర కృషి చేస్తానని అన్నారు. తన చేరికకు కృషి చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు, బోగ శ్రావణి ప్రవీణ్, తుల ఉమ, రాగిల్ల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు వీరబత్తిని అనీల్, పవన్ సింగ్ లకు ఎల్. శేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సామాజిక సేవకురాలు మంజుల రెడ్డి

**చిగురుమామిడి మే 10 (ప్రజామంటలు):** కోహెడ మండల్ కూరేళ్ల గ్రామానికి చెందిన కేతిరెడ్డి పద్మ భగవాన్ రెడ్డిల ద్వితీయ పుత్రుడు నరేందర్ రెడ్డి బెజ్జంకి మండల్ లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ముకీస



వెంకటలక్ష్మి తిరుపతిరెడ్డి ల ఏకైక పుత్రిక సింధుజ ల వివాహం సిద్దిపేట రెడ్డి గార్డెన్ లో బుధవారం అంగరంగ వైభవంగ నిర్వహించగా హుస్నాబాద్ నియోజకవర్గ సామాజిక సేవకురాలు కర్ణ కంటి మంజులా రెడ్డి హాజరై నరేందర్ రెడ్డి సింధుజ నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారితో పాటు లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదె రఘునాథ్ రెడ్డి, రెడ్డి యూత్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి కాంతాల రఘు చంద్ర రెడ్డి, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 10/10 సాధించిన ఎస్ఎస్ఎస్ఎం స్కూల్ విద్యార్థిని "ఏలేశ్వరం శ్రీజ"

### అభినందించిన యాజమాన్యం



**జగిత్యాల మే 10 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రానికి చెందిన ఎస్ఎస్ఎస్ఎం డి.జి. స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్ విద్యార్థిని "ఏలేశ్వరం శ్రీజ" ఎస్ఎస్సి బోర్డు విడుదల చేసిన ఫలితాలలో 10/ 10 గ్రేడ్ సాధించింది. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ కాసుగంటి జగదీశ్వర్ రావు, పాఠశాల ప్రిన్సిపల్ అనగల్ల రాజేందర్, ప్రశాసకులు నేరెళ్ల శ్రీనివాస్ చారి విద్యార్థిని అభినందించారు. ఉత్తమ ఫలితాలు సాధించటానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

# హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న దీక్ష స్వాములు, గ్రామస్తులు

**భీమదేవరపల్లి మే 10 (ప్రజామంటలు):** మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామంలో కన్నుల పండుగగా వీర హనుమాన్ శోభాయాత్రను మారుతి భక్తులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. అంగరంగ వైభవంగా శోభాయాత్రను





నిర్వహించారు. శోభాయాత్రలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జైశ్రీరాం.. జైజై శ్రీరాం.. రామలక్ష్మణ జానకీ.. జై బోలో హనుమాన్‌కీ అంటూ భక్తుల నినాదాలతో రామ, హనుమంతుల నామస్మరణ మార్మోగింది.

**హనుమాన్ శోభాయాత్రను ప్రారంభించిన మంజులరెడ్డి....**

గట్లనర్సింగపూర్ గ్రామంలో హనుమాన్ దీక్ష మాలధారణ స్వాముల ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్రలో సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి పాల్గొన్నారు. స్థానిక హనుమాన్ దేవాలయంలో స్వాములతో కలిసి కొబ్బరికాయ కొట్టి శోభాయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమాన్ ఆశీర్వాదంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్ష స్వాములు, గ్రామస్తులు, మంజులక్క యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# నేతాజీ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అభినందనలు

**జగిత్యాల మే 10 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ నేతాజీ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఇటీవల వెలువడిన ఇంటర్ పలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు సన్మానం, అవార్డులు ప్రధాన





కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అభినందించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. అనంతరం కళాశాల యాజమాన్యం ఎమ్మెల్యే ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ....విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా కోర్సు లను ఎంపిక చేసుకోవాలని అన్నారు. గొప్ప గొప్ప వాళ్ళు పేదరికం నుండే వచ్చారని వారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. వృత్తి విద్య కోర్సుల వల్ల నైపుణ్యం గల ఉద్యోగులు సమాజానికి లభిస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జి.ఆర్. దేశాయి, కరస్పాండెంట్ సింగం భాస్కర్, నాయకులు సురేందర్ నాయక్, జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మేలు చేస్తున్న ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్

- తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని సైతం రాష్ట్ర ప్రభుత్వమే కొంటుంది
- రైతులు అధైర్యపడొద్దు: ఎమ్మెల్యే డా.రాజయ్య
- రైతును రాజును చేయడమే కేసీఆర్ ప్రభుత్వ లక్ష్యం

**ధర్మసాగర్ మే 10 (ప్రజామంటలు):** ధర్మసాగర్ రైతులకు మేలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే అని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. బుధవారం మండలంలోని నారాయణగిరి గ్రామంలో స్థానిక సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కర్ర సోమిరెడ్డి ఆధ్వర్యంలో మార్క్ ఫెడ్ ద్వారా నిర్వహిస్తున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే రాజయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న పంటకు రూ.1962 /- మద్దతు ధరతో రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా రైతుల వద్ద నుండి కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాడని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలోనే రైతులకు అనేక సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నాడని కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, రైతును రాజును చేయడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాడని తెలిపారు. ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. రైతులు పండించిన ఆఖరి గింజ వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే రైతుల వద్ద నుండి నేరుగా కొనుగోలు చేస్తోందని తెలిపారు. కావున రైతులు ఎవ్వరూ ఆధైర్యపడవద్దని రైతులకు భరోసా కల్పించారు. అలాగే ముప్పారం గ్రామంలో నూతనంగా ప్రతిష్ఠాపిస్తున్న తటాక అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో



పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మ కవిత రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మునిగేల రాజు, కో- ఆప్షన్ మెంబర్ షూకూర్, సర్పంచ్ గోనెల సమ్మక్క, ఎంపీటీసీ పెద్ది శ్రీనివాస్, ఉప సర్పంచ్ పుట్ట వెంకట్రాజం, గ్రామ శాఖ అధ్యక్షుడు కొలను మధుకర్, నాయకులు రేమిడి రఘుపాల్ రెడ్డి, గంటే లింగం, వక్కల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష ఫలితాలలో విజయకేతనం ఎగురవేసిన విజ్ఞాన్ విద్యార్థులు

**హుజురాబాద్ మే 10 (ప్రజామంటలు):** హుజూరాబాద్ పట్టణంలోని స్థానిక విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ పాఠశాల విద్యార్థులు బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 10 జిపిఏతో విజయకేతనం ఎగరవేశారు. ఇందులో మూగల శ్రీ వర్ధన్, బొక్కల శ్రీజ 10 జిపిఏ సాధించగా, ఉమ్మగోని సన 9.7, అన్విత, సౌమ్య, ప్రణీత, వైష్ణవి, నిఖిల లు 9.5 సాధించగా మొత్తంగా తొమ్మిది ఆపైన సాధించిన విద్యార్థులు 16 మంది కలరు. మెరుగైన ఫలితాలు సాధించడం పట్ల హుజూరాబాద్ మండల విద్యాధికారి నరసింహారెడ్డి, పట్టణ సిఐ బొల్లం రమేష్ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తక్కువ మంది విద్యార్థులతో మంచి ఫలితాలు సాధించడం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందాన్ని సైతం అభినందించారు. ఈ ఫలితాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పాఠశాల యాజమాన్యం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బాణాసంచా పేల్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ యాదవ్, డైరెక్టర్ తిరుపతి యాదవ్, ప్రిన్సిపాల్ కొండబత్తిని శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.





# రజకులను బీసీ-ఏ నుంచి ఎస్సీ జాబితాలో చేర్చాలి

**జనగామ మే 10 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆర్ అండ్ బి వసతి గృహంలో బుధవారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు సాంబరాజు రవి రజక, జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక రాములు రజక అధ్యక్షతన చేసిన ముఖ్యనాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఐలమ్మ మనవడు చిట్యాల రామచంద్ర%శీ% రజక, జాతీయ ఉపాధ్యక్షులు ఉల్లెంగల యాదగిరి, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక హాజరయ్యారు. జిల్లా అధ్యక్షులు సాంబరాజు రవి రజక మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 141 మున్సిపాలిటీల్లో మోడ్రన్ ధోబీ ఘాట్లు నిర్మిస్తామని మార్చి నెలలో కేటీఆర్ ప్రకటించారు కానీ నిర్మాణంలో జాప్యం జరుగుతోందని వారన్నారు. జాతీయ ఉపాధ్యక్షులు ఉల్లెంగల యాదగిరి రజక మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు 5 అసెంబ్లీ సీట్లు కేటాయించాలని కోరారు. లేని పక్షాన స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉంటామని వారన్నారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎదునూరి వీరన్న రజక మాట్లాడుతూ.... భారతదేశంలో ఒక కులానికి రెండు రిజర్వేషన్లు కల్పించడం బాధాకరమని అన్నారు. తక్షణమే తెలంగాణ రాష్ట్రంలోని రజక కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చి ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా అభివృద్ధి చెందేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా ఉపాధ్యక్షుడు ఏదునూరి



నరేష్ మాట్లాడుతూ.... కులవృత్తి చేస్తూ ప్రమాదవశాత్తు చనిపోయిన కులవృత్తిదారుడికి ప్రమాద బీమా కింద 10 లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యనాయకుల సమావేశంలో జిల్లా ముఖ్య సలహాదారులు మంతెన కిష్టయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి కొన్నే ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ లో మెట్ పల్లి మైనార్టీ పాఠశాల ఉత్తీర్ణత ప్రభంజనం

**మెట్ పల్లి మే 10 (ప్రజామంటలు):** మెట్ పల్లి మైనారిటీ గురుకుల పాఠశాలలో 10వ తరగతి పరీక్ష రాసిన 43 మందికి 43 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి మెట్ పల్లి పట్టణంలో ప్రభంజనం సృష్టించారు. నూటికి నూరుశాతం ఉత్తీర్ణత శాతంతో జగిత్యాల జిల్లాలో ఉన్నత స్థానంలో నిలిచారు. అంతేకాక టీ గోపాలకృష్ణ 9.7 మరియు నూనె విష్ణువర్ధన్ 9.5 సిజిపి ఎ సా. వీరిని పాఠశాల ప్రిన్సిపల్ కే. తిరుపతి శాలువాతో సన్మానించారు. జగిత్యాల జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి సాయిబాబా జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్ ఎల్ సిడాక్టర్ సయ్యద్ హమీద్, విజిలెన్స్ అధికారులు ఎండి అక్రమ్ పాషా మరియు మహమ్మద్ షౌకత్ అలీలు విద్యార్థులను అభినందించారు. పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ మెట్ పల్లి పట్టణంలో నూటికి నూరు శాతం రిజల్ట్ రావడం మైనార్టీ పాఠశాల చరిత్రలో ఇదే మొదటిసారి అని దీనికి కారణం ప్రతి ఒక్కరి కృషి అని ఉత్తమ ఫలితాలు సాధించాలంటే, పిల్లలకు పౌష్టికాహారంతో పాటు అన్ని వసతులు కల్పిస్తేనే వారు అనుకూలంగా చదువుకుంటారని ఆయన అన్నారు. మన మైనార్టీ పాఠశాలలో అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ విద్యను



అందిస్తున్నామని, ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరుచుకోవాలని, ముఖ్యంగా మైనార్టీ సోదరులు వారి పిల్లలను మైనార్టీ పాఠశాలలో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయవలసిందిగా ఆయన కోరారు. పాఠశాల కోఆర్డినేటర్ డి. రాకేష్, కళాశాల కోఆర్డినేటర్ మహేందర్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# పెద్ద హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొని, క్షేమంగా ఇళ్లకు చేరండి

### పోలీస్ వారి సలహాలు, సూచనలు పాటించండి

### ప్రమాదల నివారణకు సహకరించండి

### ఎస్పీ భాస్కర్

**జగిత్యాల మే 10 (ప్రజామంటలు):** పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దర్శనం కోసం వేసవి కాలం దృష్ట్యా కాలినడకన సుధీర్ఘ ప్రాంతాల నుంచి భక్తులు రాత్రి సమయాలలో రహదారిపై వస్తున్న క్రమంలో అక్కడక్కడ దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నవి కావున కాలినడకన వచ్చే భక్తులు ఈ క్రింది జాగ్రత్తలు పాటించవలసినదిగా జిల్లా ఎస్పీ సూచించారు. జిల్లా పోలీస్ శాఖ భక్తుల రక్షణకు అనేక చర్యలు తీసుకుంటుందని ఆయనప్పటికీ భక్తులు జాగ్రత్తలు తీసుకొని భక్తి శ్రద్ధలతో జయంతి వేడుకల్లో పాల్గొని క్షేమంగా ఇళ్లకు చేరాలని పేర్కొన్నారు. భక్తులు తమ చేతిలో సాధ్యమైనంత ఎక్కువ కాంతినిచ్చే టార్చ్ లైట్ తో నడక సాగించవలెను. భక్తులు తాము వీపుపై తగిలించుకున్న బ్యాగులకు రేడియం స్టిక్కర్ లు లేదా భక్తులు తాము మోస్తున్న ఆంజనేయస్వామి జెండా కర్రకు కనిపించే విధంగా రేడియం స్టిక్కర్లు అతికించుట వలన ప్రమాదాలు నివారించవచ్చు. భక్తులు సాధ్యమైనంతవరకు రోడ్డుకు పక్కగా నడవటం, వాహనాలు గమనిస్తూ నడవాలి. వాహనాలను అజాగ్రత్తగా, అతివేగంగా నడపకూడదు. ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చు.



# జన హృదయ నేత జువ్వాడి రత్నాకర్ రావుకు ఘన నివాళి

**కోరుట్ల టౌన్ మే 11 (ప్రజామంటలు):** జన హృదయ నేత కోరుట్ల నియోజకవర్గ మాజీ మంత్రి, శాసన సభ్యుడు జువ్వాడి రత్నాకర్ రావు మూడవ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వారి కుమారులు



స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో జువ్వాడి కృష్ణా రావు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ రత్నాకర్ రావు పటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ రత్నాకర్ రావు కోరుట్ల పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేశాడని. ఆయన కాలంలోనే కోరుట్లకు వెటర్నరీ కళాశాల వచ్చిందని గుర్తు చేశారు. ఆ తర్వాత గంగాధర్ మాట్లాడుతూ రత్నాకర్ రావు హయాంలోనే కోరుట్ల నియోజకవర్గం ఎంతో అభివృద్ధి జరిగిందని ఆయన ఇంకా కొంత కాలం బ్రతికి ఉన్నట్లయితే కోరుట్ల నియోజకవర్గం ఇంకా అభివృద్ధి జరిగేదని అన్నారు. తర్వాత మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందికి అన్న దాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖలో పాల్గొన్నారు.

# హెూమ్ మినిస్టర్ మహమూద్ అలీ చేతుల మీదుగా ములుకనూరు కానిస్టేబుల్ వెంకటేశ్వర్లుకు ఉత్కృష్ట సేవా పథకం

### హర్షం వ్యక్తం చేసిన పోలీస్ సిబ్బంది

**భీమదేవరపల్లి మే 10 (ప్రజామంటలు):** ములుకనూరు పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న పరికి వెంకటేశ్వర్లు బుధవారం హెూం మినిస్టర్ మహమూద్ అలీ చేతుల మీదుగా సేవా పథకం అందుకున్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ముల్కనూర్ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు హైదరాబాదులో తెలంగాణ స్టేట్ సర్వీస్ మెడల్స్ డెకోరేషన్ ఆఫ్ సెంట్రల్, స్టేట్ పోలీస్ అత్కృష్ట సేవా పథకం అందుకున్నారు. గతంలో వెంకటేశ్వర్లు మహదేవపూర్ లో పనిచేసినప్పుడు తెలంగాణ రాష్ట్రము తరపున ఉత్తమ విధులు నిర్వహించినందుకు సేవా పథకం తీసుకున్నారు. ఇతను 2000 సంవత్సరంలో పోలీస్ శాఖలో చేరారు. వెంకటేశ్వర్లు కు అవార్డు రావడం పట్ల ఎల్కతుర్తి సిఐ ప్రవీణ్ కుమార్, ముల్కనూర్ ఎస్సై మహేందర్, ఏఎస్ఐ సంపత్, మల్లెల నాగేశ్వరరావు, రాజిరెడ్డి, తిరుపతి, మోహన్ బాబు, శ్రీనివాస్, మల్లేష్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



# రాపల్లి జడ్పీ హైస్కూల్ మొదటి టెన్త్ బ్యాచ్, 100% ఉత్తీర్ణత

### అభినందనలు తెలియజేసిన సర్పంచ్ నల్ల శ్యామ్

**గొల్లపల్లి మే 10 (ప్రజామంటలు):** మొట్టమొదటి ఇంగ్లీష్ మీడియం బ్యాచ్ ఎస్ఎస్సి 2022 – 23 జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల రాపల్లి 14 మంది విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించి విజయకేతనం ఎగరవేశారు. ఈ విజయానికి కారణమైన పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్.పి. శ్రీనివాస్ రావు వారి ఉపాధ్యాయ బృందాన్ని సర్పంచ్ నల్ల శ్యామ్ హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. బుర్ర స్నిగ్ధ 9.0 , మారంపల్లి అమూల్య 8.5 జిపిఏ సాధించి ఈ విజయంలో పాలుపంచుకున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలను విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల కొరకు ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టింది. మధ్యాహ్న భోజనం, ఉచిత పుస్తకాలు, ఉచిత యూని ఫామ్ లు స్కాలర్షిప్ అందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చదవాలని పిలుపునిచ్చారు.



# సీఎం కప్ - క్రీడల్లో యువత పాల్గొనండి

- ఎంపీపీ జొన్నగొని అరిత సుదర్శన్ గౌడ్ పిలుపు

**తరిగొప్పుల మే 10 (ప్రజామంటలు):** మండల కేంద్రము లో ఈ నెల 15 నుండి 17 వరకు ప్రభుత్వం నిర్వహించే సీఎం-కప్ క్రీడ పోటీల్లో మండలంలోని యువతి, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని ఎంపీపీ జొన్నగొని హరిత సుదర్శన్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.... మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఈ క్రీడలు జరుగుతాయి. ఈ క్రీడల్లో కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో, 100, 400 మీటర్ల పరుగు పందెములు ఉంటాయన్నారు. పాల్గొనే అర్హుల వయస్సు 16 నుండి 36 సంవత్సరములు ఉన్న యువతి యువకులు ఈ క్రీడల్లో పాల్గొనవచ్చున్నారు..ఇవి ప్రభుత్వ క్రీడలు కాబట్టి ఎలాంటి ఎంట్రీ ఫీజ్ ఉండదన్నారు..ఆసక్తి గల యువతి, యువకులు వెంటనే గ్రామ పంచాయితీ కార్యదర్శి లేదా సర్పంచ్, ఎంపీటీసీ దృష్టికి తీసుకెళ్ళి ఆయా గ్రామాల్లో జట్ల పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.. ఒకటి రెండు రోజుల్లో జట్ల పేర్లు నమోదు చేసుకున్న వారికి మాత్రమే ఈ అవకాశం.. అలాగే క్రీడల్లో గెలుపొందిన ప్రతి క్రీడాకారులకు ప్రభుత్వం చే క్రీడా నైపుణ్యత సర్టిఫికెట్ అందజేస్తామన్నారు.. మరియు మొదట మండలం, తర్వాత జిల్లా, కానీ రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన జట్లకు మాత్రం మొదటి బహుమతి 1,00,000 లక్ష, ద్వితీయ బహుమతి 75,000, తృతీయ బహుమతి 50,000 వేల నగదు అందజేస్తారన్నారు.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com